Osmania University Library

Call No.

Name of Book

Name of Author

UNIVERSAL LIBRARY

OU_204828

UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 83 Accession No. T 1566

Author N 21 M

Title

This book should be returned on or before the date last marked below.

# మతిమాలిన మరణశాసనము

(ఆంగ్లమున కనువాదము)

పరిశోధకనవల- ఒకటవ భాగము.

శ్రీ గుర్రాల నారాయణరావు.

మొదటి కూర్పు : 1000

శ్రీ కృష్ణా బుక్ డిపో,
రాజమండ్రి.

1932.

వెల 1—0—0

ఇది

సుహృదయులును

స్వార్థత్యాగులును

అగు

దేశభక్తులకు

సమర్పణము.

నారాయణరావు.

# చిన్న మాట

ఇది ప్రస్తుత మాంగ్లమున పేరుగాంచిన సెక్స్టన్ బ్లేక్ (Sexton Blake Series) లోని ఎస్సెంట్రిక్ విల్ (essen-tric will) అను పరిశోధక నవల ననుసరించి వ్రాసినది. ఆంగ్ల జీవితము విడిచి హైందవజీవితములోనికి మార్చి సాధ్యమయినంత వరకు అనగా నాకు చేతనయినంత వరకు హైందవపద్ధతుల కనుగుణ్యముగా చేసినానని నానమ్మ్రకము. బుద్ధిమంతులది యిది యని యాక్షేపించి పేరులుపెట్టుటకన్న తోచినంత వరకు మార్పులేమయిన నాకు తెలియపరచినచో అనుగుణ్యము లయినంతవరకు అవలంబించగలవాడను.

ఆంగ్లనవల ననుసరించినప్పుడు ఆంగ్ల నామములును ఆంగ్లపద్ధతులును మిగిల్చినచో ఆంగ్లజీవితము బాగుగ బోధపడియుండును.

శ్రీ సరస్వతీగ్రంథమండలివారు లోగడ ప్రచురించిన నా హత్యాన్వేషణము ఆలాగే వ్రాసినాను ఆపద్ధతి కొంద రామోదించినను పేరులు క్రొత్తరకముగా నున్నవనియును నోటపట్టుటకు వీలుగలేవనియును కొంద రాక్షేపించుటచేత తరువాత తరుజుమా లీవిధముగా తయారుచేయవలసి వచ్చినది. దేనికయినను కథ అల్లిక వ్యక్తిత్వము ఒక్కరీతిగనే ఉండును గనుక రెంటికిని వ్యత్యాస మంతగా ఉండదు.

నారాయణరావు.

౧

రామసింగు తన చేతిలోని యుత్తరము శ్రద్ధగా చదివి కొంచెము తలయెత్తి కనుబొమలు ముడిచినాడు.

అతడు ,,తుకారాము! రత్నాజీని యెరుగుదువా? వానిసంగతి నా కంతబాగుగా జ్ఞాపకమున్నటుల కనుపించదు. పెద్దబజారులోని పచ్చమేడలో కాఫీహోటలు..................." అనుచున్నాడు.

తుకారాం మధ్యవచ్చి ,,చిత్తము కాదండి. ఇదివరకొకసారి యవసరమైన దస్తావేజులు కొన్ని పోయినవని చెప్పి వెదకుటకు మిమ్ములను తీసికొనివెళ్ళినాయన. చివరకవి వానిగదిలోనే దొరకినవి. కొంచె మిరకతరకల బుద్ధిమంతుడని నా నమ్మకము" అన్నాడు.

,,ఆహా అవును. నాకు జ్ఞాపకమువచ్చిన దిప్పుడు. నీవన్నట్లు కొంచె మిరక తరకల వ్యక్తియే. సరే. అత డెట్టివాడయిననేమి. మనకు ప్రస్తుతము దానితో సంబంధమంతగా లేదు, అతడు చనిపోయినాడు. ఇది వాని వకీలుదగ్గరనుంచి వచ్చిన యుత్తరము. అతడు నన్ను వాని మరణశాసనమునకు కార్యకర్తగా నియమించినాడట" అన్నాడు.

,,అయ్యో! ఇట్టి వానిలో నొకనిని నియోగించునప్పుడు సర్వసాధారణముగా ముందు వాని యనుమతిపొంది మరి నియోగింతురని నా యభిప్రాయము. అట్టి దేదియు లేకుండగ

నే మరణశాసనమునకు కార్యకర్తగా నియోగించుట యన్యా యమే! ఏమనియెదరు " అని తుకారా మడిగినాడు.

" ఈ వ్యవహారములో నన్యాయమనుట కవకాశ మంతగా నున్నటుల కనుపించదు. నేను చేయవలసినపనికి నాకు అయిదువేలరూపాయీలు ముట్టగలవు"అని మందహాస ముచేసి రామసింగు ' అయిదువేల రూపాయీలంత చవ్చు మొత్తము కాదు. ఈ మూత్రిపు సొమ్ము లభించిన దేనికైనను సిద్ధపడు పెద్దమనుష్యులను నేను పెక్కుర నెరుగుదును" అన్నాడు

.అయితే మీ రంగీ రించెద రన్నమాటయే? "అని తుకారా మడిగినాడు.

"ఆ! మరణశాసనములోని షరతులు చాల విరుద్ధముగా నున్నవని వకీలు వ్రాయుచున్నాడు. అది చాల సరదాగా నుండవచ్చును. ఉన్నయెడల మిగత సంగతి యెటులున్నను నే నందుకొనసయినను యంగీకరించెదను. నేనిప్పుడే పోయి యసలుసంగతియేమొ త్వరలో తెలిసికొందును" అన్నాడు

చెప్పినప్రకారము పత్తేదారు రామసింగు కాఫీవగయి రాలు త్వరలో పూర్తిచేసికొని ఉత్తరమువ్రాసిన వకీలు పర శురామమటేలు యాపీసునకు ప్రయాణమై పోయినాడు. తుకారాము మాత్రి మింటిదగ్గర మిగిలి యదివరకు పనితగిలి న పిస్తోళ్ళు వగయిరా యాయుధములు చమురుపెట్టి తుడిచి బాగుచేయుటలో మునిగిపోయినాడు.

రామసింగు కొన్ని గంటలలో తిరిగి యింటికి వచ్చినాడు వాని ముఖము చింతభావములను సూచించుచున్నది.

అత డీరీతిగా ప్రారంభించినాడు. "సరిగా నేననుకొనినట్లుగనే యయినది. ఆ ముసలివాడొక వీలువ్రాసినాడు అది కేవలము బుద్ధిమాంద్యత యనుటకు వీలులేదు. నేను దాని కార్యకర్తృత్వము వహించ నంగీకరించినాను. ఏమన నట్టి పనికి యితరు లీయకొనరు దాని సంగతట్టిది అదికాక నా వీలుమూలమున లబ్ధిపొందువారిలో నొకనిని నిగాలోనుంచుటకు తగినన్ని సావకాశములు కూడ నుండును." అన్నాడు.

"కాని అయ్యా ఇదంతయు యెందులకు"

అని తుకారాము ప్రశ్నించినాడు.

"సేట్ రత్నాజీ చాల ధనవంతునిలాగున కనుపించును. వానికి పిల్లలు లేరు. ఇరువురు వారసులు మాత్రమున్నారు. వారిరువురు నేటి యుదయము మరణశాసనము చదివినప్పుడక్కడనే యున్నారు. వారిలో పెద్దవాడు హర్నాజీ. రత్నాజీ సోదరునికుమారుడు. మంచియువకుడు ఒక కంపెనీతరపున నేజంటుగా నున్నాడు చూచుటకు మంచి స్థితిగతులలో నున్నటుల కనుపించును. సత్ప్రవర్తనకలవాడని వాడుక.

"రెండవవాడు రత్నాజీయొక్క మరియొక సోదరుని కుమారుడు. మహతాఫిరోజు సోమరికుర్రవాడు వేరేమియు లేనుకాని చెడు సహవాసముచేత తండ్రిమూలమున దఖలు పడిన యాస్తియంతయు విలాసార్థము తగులవేసినాడు. తెలిసి

నదా? ఇతడనిన ముసలిరత్నాజీకి మంచి యభిమానము. కాని వాని నెంతమాత్రమును నమ్మినటుల కనుపించదు. అందుచే తనే యీ యపసవ్యమయిన మరణశాసనము.

„దానిలోని షరతులను బట్టి పెద్దవాడయిన హర్రాజీకి మూడుమాసములలో నిరువదియయిదువేల రూపాయీలు రాగలవు. ఈలోపున ఫిరోజు శోధనకు అనగా మూడురకముల పరిశోధనలకు గురియగును. అందొకదానికన్న నొకటి విరుద్ధముగా నున్నది. మొదటిది అతడిచ్చటినుండి యాభరణము లున్న చిన్న బంగీయొకటి తీసికొనిపోయి మాహీంలోనున్న ముసలివాని స్నేహితునకొకని కందచేయవలయును. ఆ బంగీ రత్నాజీ చాలకాలము నుండి అతి శ్రద్ధగా గాపాడుచున్నటుల కనుపించును. కాని యీసంగతి వానివకీలు బారిష్టరు పరశురామునకైనను తెలియదు. ఏది యెటులున్నను యీ యాభరణము లంతదూరము తీసికొనిపోవుటలో చాల యనర్థములును, యాపత్తులును, ఉండుననియు నూ అందుచేత కుర్రవాడు వానికన్నిటికి గురియై కొంత లోకానుభవము సంపాదించి ముందుముందు బాగుపడు నవకాశముండుననియును మరణించిన యీ ముసలివా డభిప్రాయపడినటుల కనుపించును.”

“ఫిరోజీ వ్యాపారము జయప్రదముగా కొనసాగించుకొని వచ్చిన తరువాత పదిటన్నులకు మించని యొక చిన్న లాంచిలో బొంబాయి హార్బరులో బయలుదేరి “డయ్యూ”

వరకును పోవలయును. అప్పుడు వానివెంట సిరువురు నావి కులకన్న నెక్కు వుండకూడదు"

"అందులో నంత విశేషమేమున్నది? నన్ను వెళ్ళి రమ్మనిన, మీ రెప్పుడు పొమ్మనిన నప్పు డంతదూర మా చిన్ననావలో నొంటిరిగా పోయిరాగలను" అని తుకారా మన్నాడు హెచ్చరికగాను.

రామసింగు మందహాసముచేయుచు "ఆహా! పోవు దువా? పోవగలవేమొ! కాని యీ వ్యాపారములో వెళ్ళ వలసిన తోవకూడ కొంచెము గమనించవలసి యుండును ఇక్కడనుండి "కేంబే" వగయిరా రేవుపట్టణముల దగ్గర నుండి, అన్ని యాఘాతములు చూచుచు మరి పోవలయును. డయ్యూ చూచి 'సేల్ సెట్టీ' చేరవలయును. అనగా యిక్కడ నుండి సరాసరిగా పోకుండ డొంకతిరిగి రావలయునన్న మాట. అదంత సులువైనమార్గముకాదు అంతేనా?"అన్నాడు

"ఉహూ ఊఁ. కాదు ఆలాగయిన కొంచెము చిక్కు వ్యాపారమే" అని తుకారా మంగీకరించి "సరే తరువాతి శోధనయేమి" అని యడిగినాడు.

'అది మరియు విరుద్ధము. ఇక్కడ కుత్తరముగా చాలాదూరమున దట్టమయిన యడవికి చేరి "బగసానా" యను చిన్న గ్రామమొకటి యున్నది రత్నాజీకి. ఆయడవిలో నరసంచారము లేని యొక మారుమూల చాల సంవత్సర ములనుండి మానవు డెవడును కాలుపెట్టి యెరుగని యొక

చిన్న యిల్లున్నది. మొదటి యొకటి రెండు శోధనలలో కృత కృత్యు డయిన మొకల ఫిరోజు సరిగా ప్రవర్తించు నటుల చూచుటకై పీలులోని కార్యకర్తను వెంటపెట్టుకొని యా యడవిదగ్గరకు పోవలయును. అతడక్కడ జేబులు పూర్తిగా కాళీచేసి వెంటనేమియు లేకుండ నిరాధారముగా యడవిలో ప్రవేశించి, యక్కడ మూడువారములు కాలక్షేపణ చేయవలయును ఆ రోజులలో నత డెవరియింటికిని పోకూడదు ఎవరి సహాయమును పొందకూడదు. చివర కాహార మైన నంగీకరించ కూడదు

„అత డాహారము కొరకు దొరకిన పండో, కాయో, ఆకో, అలమో సంపాదించుకొనవలయును. స్వయముగా నిర్మించుకొనగలిగిన యే చాటుననో తల దాచుకొని నిదుర పోవలయును. రాయి రుప్ప కొట్టి నిప్పు చేసికొనవలయును. ఆత్మసంరక్షణ కొరకు యవసరమైన యాయుధములు స్వయముగా తయారు చేసికొనవలయును అనగా నా మూడు వారము లతడు పూర్వము కొన్నివందల సంవత్సరముల క్రితపు కట్టగుడ్డయు, తిన తిండియు లేని యనాగరికపు రోజులలోనికి పోవలయు నన్నమాట. తెలిసినదా! ఆలాగున ప్రవర్తించుట నీ కెటులుగా నుండును?"

సమాధానము చెప్పుటకు పూర్వము తుకారాము కొన్ని నిమిషములు తటపటాయించవలసి వచ్చినది

"నే నట్టిదానికి చచ్చినా యంగీకరించను. మూడు వారముల కాలము, గడ్డిగాదరతో కాలక్షేపణ చేయుట చాల యసహ్యకరమైన పని. అదికాక చలిలో పరుండు నపుడు శాలువ లేకపోయిన పోనిండు కంబళీయయిన నక్కఱలేదందురా?" అని తుకారాము సమాధానము చెప్పినాడు

"నీవు మంచి కోయజాతిలోనివాడవు. కత్తిగాని, నిప్పుచేయుటకు యుక్కుముక్క వగయిరాలు కాని లేకుండగనే విల్లమ్ములు తయారుచేసికొను రకములలోనివాడవు. కాని ఫిరోజు వాని జీవితకాలములో నెన్నడును కడుపునం మేతవేయకుండ, నోరు తడపకుండ యొకటి రెండు గంటల కాలమయిన నుండియుండ లేదు. అందుచేత నీ శోధన వానికి పూర్తిగా మతిపోగొట్టుచున్నది వానికి సరదాగనే యున్నది. కాని కడుపు మాడిపోవును అయినప్పటికిని, యతడీ షరతుం కంగీకరించినాడు అంతవరకు వచ్చిన తరువాత మనము వానిని కొంచెము తయారుచేసి హెచ్చరిక చేయుపలసియుండును. అంతియే" అన్నాడు రామసింగు

"సరే. మాటదక్కించుకొని వచ్చిన తరువాత ఫిరోజునకు దక్కునదేమి?'' అని తుకారాం మడిగినాడు

"ముసలిసేటు యాస్తిలోని యెక్కువభాగము. ఒకవేళ కృతఘ్నుడు కానిమొదల వానికి సాలునకు వేయిరూపాయీలు భరణము మాత్రము ముట్టగలదు మిగతదంతయు పెద్దవాడయిన హర్తాజీకి చెందిపోవును. వైద్యాలయములు

మొదలుగాగల ధర్మకార్యములకు కూడ కొంచెము చెప్పెను కాని, యదంత లెక్కకు వచ్చునది కాదు."

"కేవల మన్యాయము. ఆస్తి సంపాదించుటకు హర్జాజీ చేయవలసిన దేదియులేదు. కేవలము చేతులు ముడిచి పెట్టుకొని యుండుటయో, లేక ......... ......"

అనుచు తుకారాము హఠాత్తుగా నాగిపోయినాడు.

"ఊఁ. ఆగెదవేమి? కానిమ్ము" అని రామసింగు హెచ్చరించినాడు.

"లేక పీష్వాని షరతులు సంపూర్తి కావించుటకు ఫిరోజు చేయు ప్రయత్నముల కాటంకము కలిగించుటయో. అది చేయుట చాల సుకరము కదా! కాని హర్జాజీ చాల మంచి ప్రవర్తనకలవాడయి, యట్టి నీచమైన పని చేయు రకములోనివాడు కాకపోవచ్చును" అని తుకారాము పూర్తిచేసినాడు

"నా కంతవరకు నమ్మకము చాలదు. హర్జాజీ వాని పెద్దతండ్రి మొసలివర్తకు డనుకొనినంత మంచివాడు కాడని నా యనుమానము. నే నిదివరకు వాని నెక్కడనో యొకటి రెండుసారులు కలిసికొనినటుల స్వల్పముగా జ్ఞాపకము. అదియైనను అంతగౌరవమైన సహవాసులతో మాత్రము కాదు. ఏది యెటులున్నను వానిమీద నొక కన్ను వేసియుంచెదను. మన పని యెంతసేపును మెహతాను జాగ్రత్తపరచుటయే. కార్యకర్తనైన నే నటుల చేయుట కాటంకము కలిగించు షర

లేదియు నా పీలులో లేదు. ముసలిరత్నాజీ వాని యవసాన చర్యనుబట్టి చూచిన వట్టి గాడిదలాగున ప్రవర్తించినాడని చెప్పకతీరదు" అని పత్తేదారు రామసింగన్నాడు.

"చిత్తము. అది యేలాగున సంభవించినది?"

"అతడీమధ్య బంధువుల యింటికి పెండ్లికి పోయినాడట. పెండ్లయినతరువాత క్షేమకరమైన పనిగాదని యెందరు వారించినను వినక చేరువనున్న నదికి స్నానమునకు పోయినాడట. తరువాత నెంతకును తిరిగి రాలేదు. కంగారుపడి వెతకి నప్పుడు వానిబట్టలు నదివారనొక శ్రోతుప్రదేశమున గట్టున కనుపించినవట. వలలువగయిరా సాధనములతో నదియంతయు వెదకి ప్రయత్నముచేసిరి. కాని యంతకు కొలది ముందుగనే గట్టి వర్షమువచ్చి యుండినందున నాయేటిప్రవాహము మంచి తీవ్రముగానున్నది. అందుచేత యెంతవెతకినను లాభ మిసుమంతయుయిన కనుపించినదికాదు. ఆ దిక్కుమాలిన ముసలివాడు మహావడిగా పోవుచున్న ప్రవాహమున నిలువలేక దిగువునకు కొట్టుకొనిపోయి సముద్రమును చేరియుండు నని యక్కడివారు స్థిరపరచిరట."

"చిట్టచివరవరకును యిరకతరకతే" అని తుకారా మభిప్రాయ మొసగి "సరేకాని అయ్యా! తమరు చేయదలచు కొనినదేమి? కుర్రవానికి సంరక్షకులుగ నుందురా?" అని అడిగినాడు.

,,ఆహా! తప్పక. ప్రారంభమున నిచ్చటనుండి మూహీ వరకు-హార్తాజీ ప్రవర్తన సవ్యముగానున్న—నా యాభరణము లు గమ్యస్థానమును చేర్చుటలో నంత కష్టముండదు. లేనియెడల నీ ప్రయాణము మంచి మండు వేసవిలో, సహారా” యెడారి కడ్డుపడిపోవుటవంటిది. మనకది యచిరకాలముననే తెలియు కలదు. మనమిపుడు సినీమాహాలువైపు పోయి కులాసాగా తిరిగి వచ్చెదము. ఆ ప్రాంతముననే యొక మేడమీాదగదిలో ఫిరోజు మకాము. అతడక్కడ మనలను కలసికొనిన నన్ను గురుతించకుండుటకై నా వేషములో కొంత మార్పు చేసికొని వచ్చెదను. నీ వట్టిదేదియును చేసికొన నక్కరలేదు. అతడు నిన్నసలొకసారియయినను చూడలేదుకదా?'' అన్నాడు

తుకారామునకు కూడ నట్టి సరదా లేకపోలేదు. అది తరచు కొనసాగుచుండెడిది కాదు. రామసింగు వేషము మార్చుకొని కరప్రసామానులుచేయు నొక చిల్లర కంట్రాక్టరు లాగున లోపలనుండి చీడీలమీాదకు వచ్చునప్పటికి తుకారాము కూడ నొక మోటారుడ్రయివరులాగున బుగ్గమీాద నల్లని మసితో రామసింగును కలిసికొన్నాడు. వారిరువు రొకరితో నొకరికి సంబంధము లేనివారివలె కులాసాగా వీధివెంట బయలుదేరినారు.

౨

పత్తేదారు రామసింగు, బారిష్టరు పరశురాము పటేలు కచేరి విడచిపోయిన వెంటనే అపసవ్యమయిన యీ వీలు చదివినంతసేపును పెదవి కదపి యెరుగని సీతారాము హర్తాజీ చంగున లేచి ముందు సంభవింపనున్న సాధక బాధకములను గూర్చి యస్థిమితముగానున్న మెహతాఫిరోజు దగ్గరకు పోయి యాప్యాయతను వెల్లడిపరచుచు చేయి చాపినాడు. హర్తాజీ ఫిరోజునకన్న వయసున నాలు యేడు సంవత్సరములు మాత్రమే పెద్దవాడయినను ప్రపంచానుభవమున యిరువది సంవత్సరములకన్న నెక్కువ పెద్దవాడని చెప్పక తీరదు. వాని ముఖము విశాలమై పాలవర్ణమున కొంచెము ముందునకు వంగియున్నది. దీర్ఘమై సన్నముగానున్న వాని పెదవుల మీద నొక కృత్రిమపు చిరునవ్వు కనుపించినది. వాని నేత్ర దృష్టి మాత్రమెప్పటిలాగున నిశ్చలముగా మిగిలి వాని జ్ఞాతిదృష్టి నెదుర్కొనినది.

అతడు ఖులాసాగా ,,మెహతా! నేను నిన్నభినందింపవలయునో లేదో నాకు బోధపడుట లేదు. పెద్దనాయన గారి యభిప్రాయప్రకారమంతయు నీవు చేయదలచుకొన్నయెడల నీకు వ్యవధి సరిపోవునటుల కనుపించదు. ఇంత విపరీతమైన మరణశాసనము నా జన్మలో నే నెన్నడును కని విని యెరుంగను. ఏమండీ! పరశురాముగారూ! నేను చెప్పినది సరియని యామోదింతురా మీరు?" అన్నాడు.

ఆ వకీలు సమాధానము చెప్పుటకు పూర్వము చేతులు రాసికొని స్వల్పముగా మందహాసము చేసినాడు.

“హార్తాజీగారు! వకీళ్లము. మాదగ్గర కప్పుడప్పుడు మంచి విపరీతమైన దస్తావేజులు వచ్చుచుండుట వాస్తవమే. కాని కీర్తిశేషులైన యీ మీ పెదనాయనగారి వీలంత విపరీతమైనది నా యనుభవములో నేనెన్నడును చూచియుండ లేదని చెప్పకతీరదు” అన్నాడు.

ఫిరోజు చాపియున్న జ్ఞాతిచేయి యందుకొనుచు చాల యుత్సాహముగా ‘విరుద్ధముగా నున్నమాట వాస్తవమే కాని మంచి వినోదకరముగాకూడ నున్నది.’’ అని కచ్చితముగా బదులు చెప్పి “ముసలాయన తత్వమే యట్టిది. ఆయన మరణించినందులకు నిజముగా నాకు చాల విచారముగా నున్నది’’ అన్నాడు.

‘నాకు దుఃఖముగా నున్నదనిమాత్రము నేను నటించ జాలను కానీ.........’’ అని హార్తాజీ కొన్ని క్షణముల కాలమాగి ‘ఇదిగో! ఇటు చూడు మెహతా! అది కేవలము బుద్ధిమాంద్యత. వీలు వ్రాసినప్పుడు పెదనాయనగారు మతి స్థిమితములేని యవస్థలో నుండియుందురు. అందుచేత నా మతిమాలిన గొడవచెంతకు పోకుండగనే యున్నదేదియో మనమిరువురమును చెరిసగము పంచుకొనుట మంచిది. తగువు తంటాలుండవు. ఆటంకపరచువారును లేరు. ఏమనియెదవు? పరశురాముగారూ! మీయభిప్రాయమేమి?’’ అని యడిగినాడు.

"మతిస్థిమితము లేదని ఋజువుపరచుట చాల కష్టము ఆపీలులో సాక్షి సంతకములు చేసిన నేనును నా రెండవ వకీలు గణేశదాసుగారును ఆ వీలు వ్రాసిన ముసలాయన యదివరలో నప్పుడప్పుడు కొంచె మిరకతరకలగా ప్రవర్తించినను, వీలు వ్రాసినప్పుడు మాత్రము కావలసినంత నిర్మలమైన మన స్థిమితముగానుండెనని చెప్పవలసి వచ్చును" అని పటేలు చెప్పినాడు.

ఫిరో జుదేశ్రికముగా "హర్జాజీ! నేను వచ్చినాసరే నీతో మాత్రము సంబంధము పెట్టుకొనను. ఇది మంచి సరదా వ్యాపారము. నేను తప్పక దీనికి సిద్ధముగనుననియె పెదనాయనగారి యభిప్రాయము. నేను వారిమాటకు వ్యతిరేకించను నాకు సంబంధ మున్నంతవరకును వీలు కచ్చితముగా చెల్లవలసినదే. చెల్లును కూడను. సాహసము లేనివాని కదృష్టము పట్టదు సరే దానికేమి కాని అయ్యా! నేనొక యతిసాహసకార్యమునకు సిద్ధపడుచున్నాను జయాపజయములు కొంతవరకు మనుష్యప్రయత్న మాధారముకలిగి దైవాధీనములై యుండును అపజయము పొందివచ్చి సహాయము చేయు మనినన్ను బిచ్చముడుగను యావదాస్తియు నీకు నిరాటంకముగా చెల్లగలదు. తెలిసినదా."

పాలిపోయిన హర్జాజీ చెక్కిళ్లమీద క్రోధము క్షణకాలము చిందులాడినది కాని వాని కృత్రిమపున వ్యతిశముంచిన .

"మహాత్మా! నీది మర్యాదకనుపించని ధారాళత. సరే. మన మిరువుర మిదివర కెన్నడింతకన్న నెక్కువ స్నేహభావమున లేముకదా! నాకంతకన్న నెక్కువ యర్హతలేదు కూడను. ఈ మరణశాసనము ప్రకారము నాకేమియు చెందక పోయినను నేను కావలసినంత సౌఖ్యముగా కాలక్షేపణ చేయుగల మంచిస్థితిలోనే యున్నాను. భగవంతుని దయవలన నీవు జయప్రదముగా రావలయునని నా యభిలాష నీవొకవేళ కృతకృత్యుడవు కాకపోయినమాత్రము నేను కలుగచేసికొని........."

అనునంతలో ఫిరోజ్ షా నచ్చి వేళాకోళముగా "నన్నోడార్చి సత్కరింతువు కాబోలును ఏమి? అ. హ హ. సరే. అప్పుడు నేనది తిరస్కరింతును. నాకు చెందిన నంతయు చెందవలయును. లేదా అసలే లేదు. అక్కరలేదు ఒకరి దయదాక్షిణ్యముల కాశించువాడను గాను" అన్నాడు.

హర్నాజీ "సరే! అంతవరకువచ్చినప్పుడు వేరు పలుకు పలుకుదువులే. దానికేమి. ఇక పోయివచ్చెదను. పరశురాముగారూ సెలవు." అని యతడు వారికి చెరియొక తలవిసరుతో గదివిడచి వెడలిపోయినాడు.

ప్లీడరు మహాత్మావైపు చూచి తలయడ్డుగానూపి మెల్లగా "అబ్బాయి! నీ మాట లెంతమాత్రము బాగుండలేదని చెప్పకతీరదు. నీజ్ఞాతినిగూర్చి నాకంత యెక్కువ తెలి

యుదు. కాని, యయినను వానితోటగవ్రుపడి యంత విరక్తుని చేసిన నీకు వచ్చు లాభమేమి?'' అని మందలింపుగా గొణిగినాడు.

ఫిరోజు చురుకుగా ‹‹ నష్టముమాత్రమేమి? అదియును లేదు. ఇదియునులేదు అతడు వట్టి విషపుపుచ్చి. నాకు వీలుగానున్నంతవరకు వానిని చచ్చినను నమ్మను. మేమిరువురమొకపాఠశాలలో తయారయినవారమే. అతడు నాకన్న నొకటి రెండు తరగతులు మాత్రము పైగానుండెను అంతే. అప్పుడతనికి ‹‹నేతిబీరకాయ'' యను పేరూరక వచ్చినదా! సరే. ఆ సంగతి మరచిపోయి ప్రస్తుతము మనసంగతి. నేను పోవలసిన మొదటి ప్రయాణము గూర్చి మాటలాడుకొందము. నేను శుక్రవారము బయలుదేరుచున్నాను?" అని చెప్పినాడు.

‹‹రామసింగుగారి సలహాకూడ నాలాగుననే యున్నది. ఆయన ప్రయాణవిషయము. త్రోవలో ప్రవర్తించవలసిన పద్ధతి, అవసరమైన సంగతులు వ్రాసియిచ్చెదనన్నాడు. నీవు సరిగా నతడు చెప్పినప్రకారము చేయుట చాల క్షేమకరమని నా యభిప్రాయము."

ఫిరోజు మూలుగుచు ‹‹ఆలాగయినప్రయాణములోని యందమంతయు గంగ కలసిపోయినదన్న మాటయే. అతడు చాల సుప్రసిద్ధ పత్తేదారనియు, మంచి మెలకువకలవాడనియు నాకు బాగుగా తెలియును. అయినను మాహింప్రయాణ

మున కనుభవము చాలని నా స్వల్పమేధాశక్తి చాలునని నా గట్టి విశ్వాసము. నేను తగు ప్రయత్నములతో నవసరమునకు పనికివచ్చుటకు పోలీసువారి యుత్తరమొకటి సంపాదించి బయలుదేరిన చాలుననుకొనియెదను నా కీవ్యాపారమున నెంతమాత్రమును ప్రమాదమున్నటుల కనుపించదు దాని కేమికాని, అందున్న యాభరణము లేమొ'' అనియడిగినాడు.

,,ఆ విషయమై నేనేమియు వ్యక్తపరచజాలను. ఆభరణములున్నవని నేననుకొనుచున్న యీ బాగీ కీర్తిశేషులైన మీ పెదనాయనగారు కొన్నివారములక్రిందట తీసికొనివచ్చి, జాగ్రత్తపరచుమని మాకు వప్పగించిరని మాత్రము చెప్పగలము. అదంత విలువయైనదికావచ్చును, కాకపోవచ్చును. కాని మంచివిలువగలదని మాత్రము నా నమ్మకము. ఇదిగో! దాని సంగతి నాకును మా రెండవ వకీలునకును, నీకును, నీ జ్ఞాతికిని తప్ప యితరు లెవరికిని యెంతమాత్రమును తెలియదు. అందుచే నీ విషయమై ప్రపంచకమంతయు నంధకారమున నున్నదని మనము స్థిరపరచుకొనవచ్చును. కావున నిందులో ప్రమాదముండకూడదు. నీ వీ యమూల్యాభరణములు తీసికొని పోవుచున్నటుల నోరు జారబెట్టికొనిన నది కేవలము వేరుసంగతి. ఇట్టి యమూల్యమయిన యవకాశము కొరకు నిరీక్షించియుండు, యెక్కువ చాకచక్యముగల దొంగలు లెక్కకు మీరియుందురు'' అని నెమ్మదిగా గూఢముగా సలహాయిచ్చినాడు.

ఫిరోజు చాల నిర్లక్ష్యముగా "నాసంగతి నేను చూచు కొనజాలనంతటి సన్యాసిగాను నేను. ఈబంగి నే నిప్పుడే తీసికొనిపోవుదునా?" అన్నాడు.

"ఉహు. ఊ. ఎంతమాత్రమువలదు. నీయేర్పాటులు పూర్తియగువరకు నాబంగీ యిక్కడనే యుండితీరవలయు నని రామసింగుగారు నిశ్చితముగా చెప్పి పోయిరికదా. ఆయన దాని విషయ మంతయు నీకు కాగితముమీద సవిస్తరముగా వ్రాసి యీయగలడు" అన్నాడు.

కుర్రవాడు యుద్రేకముగా "ఆహా! నా కెక్కడ దొరకె నీ రామసింగు మహాశయుడు? వచ్చి నాయనమ్మ. సరే నేను త్వరగాపోయి ప్రయాణమునకు కావలసిన యవసర యేర్పాటు లన్నియు చేసికొనవలయునుగదా. ప్రస్తుతము సెలవు' అన్నాడు

అతడు, కులాసాగా మందహాసము చేయుచు, తలయూడించుచున్న పరశురాముపటేలును విడచి వెడలిపోయినాడు పరశురాముడు ఫిరోజు స్వభావములో యాడంబరముగా కనుపించుచున్న దుడుకుతనమును నిర్లక్ష్యమును చూచి యభినందించుచు నవ్వసాగినాడు. కాని యట్టి ప్రవర్తనయే కన్నకుమారునిలో నెంతమాత్రము కనుపించినను హోరున నేడ్చు జనకులలో నతడు ప్రప్రథముడై యుండును. ఆ కుర్రవాడు జయప్రదముగా తిరిగిరావలయునని యతడు హృదయపూర్వకముగా కోరుచున్నాడు. కాని మాహీంయంత దూరప్రయాణము స్ఫురణకువచ్చినప్పుడు మాత్రము వాని ముఖము వివర్ణతచెందక మానినదికాదు.

అతడు నెమ్మదిగా "హర్జాజీ యేదయిన తుంటరిపని చేయదలచుకొనినట్లైన నతడా సంగతి యపలుప్రదేశమున జారవిడచిన జాలును. దానంతటది నీటిమీఁది చమురుచుక్కలా గున చురుకుగా నలుప్రక్కల వ్యాపించును. ఈ కుర్రవానిని కావలసినన్ని యాపదలు కనిపెట్టుకొని యుండును. కాని యిప్పుడు ప్రశ్నయేమన, వాని కనబడు ప్రదేశము, (తుంటరు లున్న ప్రదేశము) తెలిసియుండునా? అని. వాని ముఖమునుబట్టి వాని స్వభావము నిర్ధారణచేయుట మంచిదికాదు." అని వితర్కించసాగినాడు.

అతడు నెమ్మదిగా లేచి, యుపహారమునకై చేరువనున్న కాఫీహోటలునకు పోవుచు నప్పుడే బయలుదేరిన సాయంకాలపు వార్తాపత్రికయొకటి త్రోవలో సంపాదించినాడు. తిను బండారములు వచ్చులోపల నది తీరుబడిగా పరిశీలించినాడు. అందు "స్థానికవార్తలు" అను వరుసలో నొకటి వాని నాకర్షించినది. అతడది చదివి ముఖము చిట్లించినాడు.

"నూతనముగా నీటముడుటవలన మరణించిన సేట్‌సీతారాము రత్నాజీగారి వీలులోని షరతుల కనుగుణ్యముగా వాని వారసులలో నొకడయిన మెహతాఫిరోజు మాహీంలో నున్న, మరణించిన ముసలివాని స్నేహితునికొకనికి చెందవలసిన యమూల్యాభరణముల పేటిక యొకటి తీసికొని బయలుదేరనున్నాడు. మరణించిన ముసలివాని వీలు ప్రచురణకాకుండ రహస్యముగా నుంచిరి. అయినను దానిలోని షరతుల

ప్రకారము కొన్ని వైద్యశాలలు వగయిరాలు లబ్ధిపొందగలవని మా నమ్మకము.

పరశురాము మాత్రము ప్రక్క నున్నవారు త్రుళ్ళిపడు లాగున నేమియు వచింపలేదు. వారి యాపీసులోని వారెవర యినను సాహసించి — సమాచారము......... ఉహు ఊ. ముసలిరత్నాజీ కోరికప్రకారమా ప్లీలు తాను స్వయముగా వ్రాసినటుల వానికి జ్ఞాపకము. తానును గణేశదాసును దాని పైన సాక్షివ్రాళ్ళు చేసిరి. తరువాత నది ప్రత్యేకముగా నొక యినుపపెట్టెలో జాగ్రత్తచేసి యుంచిరి ఆపీసునకు సంబంధిం చినంతవరకును వీలుసంగతి మూడవమానవుని కంటగాని, చెవినిగాని పడియుండదు. అంతవరకు సిద్ధాంతము.

వీలు చదివినప్పు డతడును, వాని భాగస్వామి గణేశ దాసును కాక మరిముగ్గురున్నారు. — హార్త్నాజీ, ఫిరోజు, పత్తే దారు రామసింగును. ఫిరోజుగాని, రామసింగుగాని యాసం గతి వెల్లడిపరచు మాటలనాడి యుండరు. అయిన హార్త్నాజీ సంగతి యేమి? ఒకవేళ హార్త్నాజీ యాప్రయాణముసంగతి వెల్లడిపరచదలచినను వానికి తగినంత సావకాశముకూడ లే దని వకీలున కిప్పుడు జ్ఞాపకమునచ్చినది. ఏలనన వీలుచదువు చుండిన సమయమునకే సరిగానక్కడ నా పత్రిక యచ్చుపడి పోవుచుండును.

ఏదియును పాలుపోక బారిష్టరు పరశురాము తలగోకి కొన్నాడు. అత డక్కడనుండి క్లబ్బుదగ్గరకుపోయి టెలిఫోను

తో రామసింగును పిలచినాడు. కాని యక్కడి నవుకరు రామసింగంతకు కొన్ని నిమిషములకు పూర్వ మెక్కడికో వెళ్లెనని చెప్పెను. అందుచేత నతడాఫీసునకు వెళ్లి తత్క్షణమే నాటిసాయంకాలపు వార్తాపత్రికలోని ముసలివానిపీలు, ప్రియాణమునకు సంబంధించిన వ్యాసము చూడవలసిన దని యునుతననొకసారి కలసికొనవలసినదనియును రామసింగునకొక చీటివ్రాసి పంపినాడు.

వాని కంతశ్రమ యవసరము లేకపోయియుండును. రామసింగంతకు చాల పూర్వమే యాపత్రికయొకటి కొని యది తిరుగవేయుటలో సేట్‌రత్నాజీగారి సంగతి ముందుగా వాని కంటబడినది. పరిచయముగల పేర్లతో వ్యాపార మంతటిదేకదా! అతడాగి క్షణకాలము తటపటాయించి తుకారామును పలుకరించినాడు.

"నీవు తక్షణము పోయి మెహతాఫిరోజు మకాము కనిపెట్టియుండుము. అతడు నా యెత్తునదేయుండును కాని చూపువాసి సన్నముగా నుండును. నల్లని వెంట్రుకలు నూగు మీసము. గడ్డమున కొంచము పక్కను యర్ధచంద్రాకారమున నొకమచ్చ. గరుడపురుష్కు ఆఖరుసారిచూచినప్పుడు, ఊదాకోటు, తెల్లనిషరాయి, మేజోడు, జోడుతోనున్నాడు. ఇదిగో పైవిలాసము. తెలిసినదా! తరువాత నీ వివేచనాశక్తి యుపయోగించుము, అవసరమునుబట్టి. నే నొకటి రెండురోజులు పని మీదపోవలసివచ్చును. ఎంతకాలమో చెప్పజాలను" అన్నాడు.

అంతటితో నతడు గిద్రున వెనకకు తిరిగి ప్రక్కనున్న చేరువలో నాగియున్న వాని మోటారుదగ్గరకు పోయినాడు. తుకారాము వానివెనుక గంటకలువేయుచు చూచినాడు. వానితో పోవలయునని యభిలాషపడినాడు కాని పోలీసు శిక్ష వాని కందులకు స్వేచ్ఛనొసంగినదికాదు. వానికి కొంత తగినపని నిర్దేశింపబడినది. అతడాక దీర్ఘమైన నిట్టూర్పుతో ఫిరోజు మకాముపైపు బయలుదేరినాడు.

3

ఫిరోజు మకాముచేసిన ప్రదేశ మొకప్పుడు చాలగౌరవప్రదమైన వసస్తులు కాలక్షేపణ చేసినదే కాని యిప్పుడు క్రమముగా చౌకరకపు సరుకులతో నిండిపోయినది. అక్కడికట్టడము లా వీధులతో పాటు పూర్వకాలమున బయలుదేరినవగుటచే నిప్పుడు జమాఖర్చులేకుండ పోవుటయేగాక తుంటరి సముదాయముతో నిండియున్నవి కాని నవనాగరికత వెలిపుచ్చు యలంకారములుగల కొన్ని చిన్నచిన్నభవనము లక్కడక్కడ లేకపోలేదు అందొక రెండంతస్తులమేడమీద నే మన ఫిరోజు వాసస్థలమేర్పరచుకొనినది.

తుకారాము క్రిందనుండియె క్షణకాలము కనిపెట్టి, గదిగుమ్మములు తాళము వేసియుండుటచేతను, యక్కడ నెవరును కనుపించకపోవుటచేతను నెమ్మదిగా పైకిపోయినాడు

అక్కడ నామేడమీదకు పోవుటకు "ఎలక్ట్రిక్ లిఫ్ట్" (Elcctri Lift) యేయు లేనందున నక్కడకు పనిమీద పోవువారు వారివారి పిక్కలబలము సహాయమున నే చీడీల మీదనుండి యంతమీదకు పోవలయును.

అంతట నతడు „ఇది నాకు మరిమంచిది అవును. నన్న నవసరముగా బాధపెట్టువారెవరు నుండరు ఇక్కడ కాపురముండు ఫిరోజునకు శ్రమకలిగించువా రంతకన్న నుండరు మాయయ్యగారీ విషయముగో కొంచెమునవసర గందరగోళము పెంచుచున్నారనుకొందును. ఏమయినను నాకన్న వారికి చాల యెక్కువ తెలియును గదా! అందుచేత సరిగా యాయన యేదిచెప్పిన నదిచేసి యాయన యనుమాన మెచ్చట నున్నదో తెలిసికొందును గాక" అనుకొన్నాడు.

చీడీలపైన వాని కొక నవుకరు కురిసినాడు కనుపించినాడు. వానిని దాటిపోయినతరువాత గుమ్మముదగ్గర తగిలించియున్న బల్లనుపట్టి ఫిరోజుగది సులువుగా బోధపడినది తరువాత నాతడు రహస్యముగా దాగియుండి యాచిన్నవాని గది గుమ్మము కనిపెట్టి చూడవీలుగనుండు స్థలముకోసము నలుప్రక్కల చాలదీక్షగా చూచినాడు. వాని యదృష్టము చాల బాగుగనున్నది. ఆ గుమ్మమునకు కొంచెము చేరువనే గోడలో పలనున్న కిటికీగంత యొకటి వానికి దొరకినది. ఆత డక్కడనుండి యితరులకు కనుపించకుండగనే నిలువుగను, అడ్డముగను యున్న రెండువసారాలను మొదటినుండి చివరవరకును

పూర్తిగా కనిపెట్టి చూడగలడు. అందుచే నక్కడనే తీరుబడిగా కూర్చుని కనిపెట్టుటకు స్థిరపరచుకున్నాడు.

పదినిమిషములు గడిచినది తుకారాము తుళ్లిపాటుతో లేచి కూరుచున్నాడు. వారు విడిపోవునప్పుడు, రత్నాజీ పీలునుగూర్చి వ్రాసియున్న వార్తాపత్రిక రామసింగు తుకారాము చేతికిచ్చినాడు. దానిసంగతి తుకారామునకిప్పుడు జ్ఞప్తికివచ్చినది. అతడు చాల మందముగా నీలవేయసాగినాడు.

"ఇందుచేతనే కాబోలు గూండయ్యగారంత హాఠాత్తుగా బయలుదేరి వెళ్లినారు ఇది యగ్నిహోత్రుని రాజ్యమువంటిది. శ్రీమపడిన కలసివచ్చునదుకొను ప్రతితుంటరికీసరికీ యుప్పంది యుండును. కాని యసలుసంగతి పత్రికవరకేలాగునవచ్చినదో చాల విరుద్ధముగానున్నది. అది కావలసినవాడెవడును చేసియుండడు. అంతవరకు సిద్ధాంతము సమాచారము వెలిపుచ్చినవాడిందులోని సంగతంతయు పూర్తిగా తెలిసియే చేసియుండును. అది యూపత్రు తెచ్చి పెట్టుకొనుటకు బజానాయిచ్చుట వంటిది" అని తలపోసినాడు.

అంతవరకనవసరవ్యాపారములాగున కేవల మసహ్యాకరముగను, విసుపుగను కనుపించిన దిప్పుడు చాల ప్రాముఖ్యతవహించినటుల కనుపించినది. ఏలనన మోహతాఫిరోజిప్పుడు తుపానునకు నాభిలాగున కనుపించినాడు. పత్రికాముఖమున సంతయూందోళన కలిగించిన యా యాభరణముల బంగీ యెవరును సంగ్రహించ ప్రయత్నించకపోయిన నది చాల విరుద్ధముగా నుండును.

అతడు కులాసగా "కాని నేరప్రపంచములోని పెద్ద తలకాయ లభమ మొకటి రెండు రోజులవరకు నిశ్చలముగనే యుండును. వారతని సంగతంతయు తెలిసికొని యతడెప్పుడు బయలుదేరునదియును, ఎటుపోవునదియును మొదలయిన యితరసమాచారము తెలిసికొన నభిలషింతురు. వారంత తొందరగా గంతులు వేయరు. వారేమయినను ప్రయత్నించిన యెడల నది యిక్కడకాని లేక యవతలకాని రయిలుమీద జేయయియుండును ఏమయినను నేను చేయవలసిన దేదియు నుండదు. కాని మామయ్యగారు నేనిచ్చట నిరీక్షించియుండ వలయునని చెప్పకపోయిన.........కాని యాయన యవసరమునుబట్టి నా వివేచన నుపయోగించవచ్చునన్నారు కదా! కావున నేను పోమొదను. ఇప్పుడే వెచిపోవెదను" అని స్థిరపరచుకున్నాడు.

అతడు సరుదుకొని లేవబోవునంతలో వసారాలో కదులుచున్న క్రీనీడయొకటి వాని నాకర్షించినది. అతడు క్షణములో నిశ్చేష్టుడయినాడు. అలాగున ముందువరకు క్రీనీడ బరపుచున్న నా వ్యక్తి మరియొక క్షణములో పూర్తిగా వాని కంటబడినది. అతడు ఒక గుమ్మముదగ్గరనుండి మరియొక గుమ్మము దగ్గరకు మెలకువగా మెల్లగా పాకుచున్నాడు. చాలకురచగానున్నాడు. కాని వానివక్షము చాల విశాలముగా నున్నది. భుజములు మంచి బలిష్ఠములుగానున్నవి. చేతులు చాలదీర్ఘములుగానున్నవి. వాని నడకయును వాలకమును అత

దొక కొండజాతి కోతి "గోరిల్లా" యనుకొనుటకు చాలవరకు సహాయపడుచున్నది.

అతడు మెహతా గదిగుమ్మము దగ్గర నొక క్షణమాగి శ్రద్ధగా విన్నాడు. తరువాత నక్కడి పిలుపుడుగంట వాయించినాడు. లోపలనుండి యస్పష్టముగా మ్రోగిన గంటచప్పుడు వినిపించినది. కాని పదముల యలుకుడెంతమాత్రమును వినరాలేదు. అందువలన లోపల నెవరును లేరని తృప్తిపడి కొండకోతి కబ్బా జేబులలోనికి చేయి పోనిచ్చి మంచి బలమైన తీగయొకటి వెలుపలకుతీసి, దానికొన తాళముకన్నము లోనికి దూర్చినాడు. ఆ తాళముకూడ నాభవనమును యందులోనికాపురస్తులు వలెనే చాల చవుకరకముది. చచ్చురకముది. ఒక్క యరనిముసములో నా తాళము వ నిప్రయత్నమునకు స్వాధీనమయినది. తలుపు చచ్చుమొగము వేసికొని యెంతమాత్రమును ప్రతిఘటించక తెరచుకొనినది. కొండకోతి మెలకువగా లోపలకుజారి తలుపుమూసివేసినాడు. వెంటనే యొకచురుకైన "క్లిక్" మను చప్పుడు వినిపించినది. ఆరితేరినయాబుద్ధిమంతుడు లోపలినుండి యాతీగముక్కతోడనే గది తాళము వేసినాడు.

అంతవరకును తుకారాము వానినిచూచి యతడొక సామాన్యపు తుంటరి యని భ్రమపడినాడు. కాని లోపలినుండియే తాళము వేయు వానిచాతుర్యము చాలవిపరీతముగ కనుపించినది. అతడు దొంగతనమునకే వచ్చిన తిరిగిపోవు

నప్పు డనవసరాలశ్యము లేకుండుటకై తలుపు తెరచి యుంచు కొనునుకదా! అదికాక దొంగలనిన తుకారామున కొక విధమైన మంచి పసికలదు, ఈ వచ్చినవాడు కొట్టు బిద్దలు కొట్టి సామాన్యపురకములాగున కనుపించలేదు. అతడు పద్ధతి ప్రకారము శుభ్రమైన దుస్తులు ధరించియున్నాడు కాని, వాని వాలకము భాషాజ్ఞానము కలిగి నాగరికులలో కలసి మెత్తని మాటలతో గొంతులకు తడికోతకోయు వానిలాగున మాత్రము లేదు.

ఊహు. ఊ. ఎంతమాత్రము కాదు. అతడు రాత్రి పండ్రెండుగంటలవేళ రహస్యముగ నింటిలోపలనుండి సామాను తెచ్చునప్పుడు వీధిలో బండిదగ్గర యొంటరిగ నిలచి, వచ్చువారినాటంకపరచి యెదిరించి నిలచి, యిద్దర ముగ్గురను కత్తి కర్ర సహాయ మపేక్షింపకనే సులువుగా నోరుమూయించుట కేర్పడు మంచి కండపుష్టిగల మొండిరకములోనివాడు. ఈ కొట్టులు బిద్దలుకొట్టు వ్యాపారములలో పూర్తిగా నారితేరి, యగ్రస్థాన మలంకరించిన వాడేను.

"నే నిక్కడ క్షణకాల మాగి వాడు వెలుపలకు వచ్చునేమో చూచెదను. వాడు వచ్చిన నిక్కడనే పిలకపట్టుకొని జాగ్రత్తపరచుదును" అని స్థిరపరచుకొని తుకారాము విశ్వాసముగలవాని పిస్తోలు యవసరమునుబట్టి జేబునుండి సులువుగా వెలుపలకు వచ్చులాగున సిద్ధము చేసికొన్నాడు.

అయిదు నిమిషములు గడచిపోయినవి. పది. పది హేను

ఇరువది. తుకారాము నెమ్మదిగా నిశ్శబ్దముగా లేచినాడు. దీర్ఘమైన యీ యాలశ్యము వానికి సందేహనివారణ కావించినది. ఆ వచ్చినవాడు కేవలము దొంగతనమునకు రాలేదు. లేనియెడల తీసికొనిపోవలసినవన్నియు వీలుగనున్నంతవర కిప్పటికిప్పుడే క్రిందకు చేరవేసి మేడఖాళీచేసి యీసరికి చాల దూరమున నుండియుండును. లేక, లోపలినుండి తీసికొనిపోవలసిన వేమియు లేవేమో నని తుకారాము చాలవరకు సందేహించినాడు. మహాత్మా స్థితిగతులను గూర్చి రామసింగు వాని కెంతమాత్రమును వెల్లడిపరచి యుండలేదు. అదికాక నా కురివాడు మంచిస్థితిలో నున్నా డనుకొనుటకు తగిన యాధారములు వాని కంతగా కనుపించలేదు. వానికే బాపతు యీ వాయమయిన నున్నప్పటికిని, యతడది నిమిషములో నూదివేయుటయే గాని తరువాతి సంగతిని గూర్చి యాలోచించు రకములాగున కనుపించదు.

తెరువాత నేమి చేయుటకును వానికి పాలుపోయినది కాదు. పోలీసువారిని తీసికొనివచ్చుటకై యతడు తన నిర్ణయస్థానమును విడచిపోవుటకు వీలులేదు. ఏలనన నీలోపున నతడు లేనప్పుడు ఫిరో జక్కడకు వచ్చి సంగతి తెలియక కండ్లుమూసికొని లోపలకుపోయి తిన్నగా లోపలనున్న హంతకుని వడిలో పడవచ్చును. అక్కడనొక టెలిఫోనుగొట్టమయినను లేదు. దాని కొర ంత డక్కడ నలుపక్కలు వెదుకులాడినాడు. ఆ మేడ యట్టి యవసరమైన పనిముట

కాలవాలమైన ప్రదేశముకాదు.

అందుచే నతడు ఫిరోజు వచ్చువరకును కనిపెట్టుకొని యుండి చీడీల మీదనే వానిని కలసికొని సంగతంతయు పూర్తిగా బోధపరచుటకన్న మార్గాంతరము తోచినదికాదు. తరువాత తిన్నగా పోలీసువారికి వ్యక్తపరచుటకు కావలసినంత సావకాశముండును. వారలే యా పెద్దమనుష్యుని తగినరీతిగా సత్కరించకలరు.

ఈ రీతిగా స్థిరపరచుకొని తుకారాము మెల్లగా లేచి నిశ్శబ్దముగా గుమ్మముదాటి కొన్ని చీడెలు దిగినాడు. కాని ఫిరోజు తనకు తెలియకుండగనే మరియొకత్రోవను మేడమీదికి వచ్చినచో చిక్కులలో పడునని సందేహించి వెనుకకు తిరిగి వచ్చినత్రోవను తిన్నగాపోయి అక్కడ కటకురాతి చీడీమీద "కాపలామీద నున్న కుక్కలాగున" చాల దీక్షగా యోపికబట్టి కూరుచున్నాడు.

పగలు పూర్తిగా నడచిపోయినది. చిడీలమీద కొంత వరకుచీకటి యావరించినది. కుర్రివాడు వచ్చుచున్నాడని యనవసరముగా చాలసారులు కంగారు పడినతరువాత, చిట్టచివరకు ఫిరోజు పదధ్వని చీడీలమీద వినిపించినది. అది మొదటి దానివలె మధ్యచీడీలమీద నాగక తిన్నగా నన్నియు దాటి మీందకు వచ్చినది. కాని తుకారాము బాట కడ్డముగానిలచి యుండుటచే నక్కడ నకస్మాత్తుగా నాగిపోయినది.

అస్పష్టముగానున్న, మందమైన యా చీకటిలో సహ

త మూ చిన్నవాడు సరిగా రామసింగు వర్ణనకు సరిపోయి నాడు. అందుచేత తుకారా మా సంగతి నిర్ధారణ చేసికొనుట కంత ప్రియత్న మక్కర లేకపోయినది.

అతడు మెల్లగా "మెహతా ఫిరోజుగా రనుకొందును.? ఎంతమాత్రము చప్పుడు చేయకుడు దయయుంచి" అన్నాడు.

"ఆ! అవును. నాపేరదే. కాని సంగతేమి? ఎవనికైనను జబ్బుగానున్నదా యేమి లోపల?" అని యడిగినాడు.

"ఆ! ఇంతవరకు లేదు. కాని త్వరలోనే యెవరోయొకరు జబ్బుస్థితిలో పడవచ్చును. నేను పత్తేదారు రామసింగు గారి సహకారిని. చాలసేపటినుండి మీ కొట్టు కనిపెట్టుకొని యున్నాను. ఒక మానవుడు కేవలము వికృతాకారుడు క్షణ కాలము క్రిందట మీ గదిలోనికి పోయినాడు. అత డింతవ రకు వెలుపలకు రాలేదు. నియమితకాలములో వీలులోని షరతులు పూర్తికాకుండ చేయుటకై, నిన్ను మర్దించుట కాతడు నీ కొరకు లోపల కనిపెట్టుకొనియున్నాడని నా యనుమానము."

"ఏమి? నీవు నిజముగా నంతవర కనుమానింతువా?" అని ఫిరోజు నోరుతెరచుకొని కంగారుపడి, "అయిన నాతడు ఆ వచ్చినవాడు పని పూర్తిచేయుటలో చాలచురుకుగా నున్నా డన్నమాట! వాడు చాల బలముగనున్నాడా?" అని యడిగినాడు.

"ఆహా! గోరిల్లా జాతిలోని వాడు. ఇప్పుడు నీవు మె

ల్లగా వెలుపలకు పోయి యిద్దరు, ముగ్గురు పోలీసువారిని వెంటబెట్టుకొని వచ్చితివా వ్యవహారము చాలసులువుగా పరిష్కారము కాగలదు.'' అని తుకారాము సలహాయిచ్చినాడు.

,,క్షణ మాగుము. నీ వింతకు పూర్వమే కాలపరిమితిని గూర్చి మాటలాడితివి. వీడు పట్టుపడిన తరువాత, వీనికి వ్యతిరేకముగా సాక్ష్యమొసగుటకై నేను కోర్టులో హాజరుకావలసివచ్చిన వ్యవహారము చాల యాలశ్యము కాదా మరి? ఈ గొడవలు నా కంతగా తెలియవు కాని,,కేసు" పరిష్కారమగువరకును నేనిక్కడనే యుండ వలయునని పోలీసువారు నిర్బంధింతురని నా నమ్మకము. అ దెంతవరకు పట్టునో భగవంతునకే యెరుక. అందుచేత వానిని మనంతట మనము సరుదుపాటు చేయలేమా? నీవు మంచియుపయోగకరమైన వానిలాగున కనుపించుచున్నావు. నేను నంత పనికిమాలిన సన్యాసిని కాను. మనములోపల ప్రవేశించి, గట్టిగా చావగొట్టి వాని కేల బుద్ధి చెప్పి పంపకూడదు? ఏమి? ఏ మందువు?'' అన్నాడు.

తుకారాము తొలుత తటపటాయించినాడు కాని, వెంటనే కుర్రవాని యాలోచనకు లొంగిపోయినాడు. చేతిలోని పిస్తోలు సహాయమున నా తుంటరి యిక మూం దెన్నడును ఫిరోజు తోవ కడ్డురాకుండ గట్టిగా బుద్ధిచెప్పుటకు మంచిసావకాశమున్నదని యతడు స్థిరపరచుకొన్నాడు.

ఫిరోజు ,,అవును అట్లుచేయుటకు చాల సరదాగానే

యుండును. లోపల నొకమూల మంచిబలమైన పెద్దకర్ర యొకటియున్నది. నేను పూర్తిగా లోపల ప్రవేశించునంతవరకు వాడు నామీద పడుటకు ప్రయత్నించ డనుకొందును. అంతలో నేను వాని కోసము సిద్ధపడియే యుందును. ఓహో! నీదగ్గర పిస్తో లున్నది కాదూ! మరచిపోయినాను ఇక నేమి? సెహబాస్? రా! రమ్ము లోపలకు'' అని తొందర చేసినాడు.

తుకారాము ప్రక్కదలగా ,, నేను ముందు వెళ్లి వాడు రెండుచేతులు మీద కెత్తునటుల చేసెదను. తరువాత వానికి జాగ్రత్తపరచి సంగతి తెలిసికొనుట సులువు. అవసరమును బట్టి కర్ర యుపయోగములోనికి వచ్చును" అన్నాడు.

## ౪

వారు నెమ్మదిగా తలుపుదగ్గర చేరినారు. ఫిరోజు జేబులోని తాళము వెలుపలకుతీసి నిశ్శబ్దముగా తలుపు తెరచుటకు ప్రయత్నించినాడు. కాని యదివర కపసవ్యముగా తీగతో తెరచియుండుటచేత కాబోలును కప్పతాళము కష్టప్రయత్నము మీద కొంచెము బిగ్గరగా ,,క్లిక్కు" మని చప్పుడుచేసి, లోపలనున్నవానికి హెచ్చరికకలుగు సావకాశ మొసగి పరివిడిచినది. తలుపు బారల తెరచి చేతిలోని పిస్తోలు సిద్ధముగా ముందునకు పెట్టుకుని గదిలో మూలమూలల, చీకటిలో నలుప్రక్కల దృష్టిపరచుచు తుకారాము చాలమెల్లగా లోపల ప్రవేశించినాడు.

వాని కెవరును కనుపించలేదు నిజమునకు, లోపల నున్నవాడు వానికక్కడంత సులువుగా కనిపించునని యుతడు భ్రమపడనూ లేదు. వాడేదియో యొక మూల చాల రహస్యముగా నక్కియుండును. ఫిరోజు మూలనున్న కర్ర కొరకు తడుములాడుచు చేయిచాపినాడు. పైని యెక్కడనో యేదియో కదలిన చప్పుడయినది. అంతట......... ......

“ప్రక్కకు! తప్పుకో! గెంతు” అని యొక వెర్రికేక వేసి, ఫిరోజు కర్రకోసము తడుముచు ముందుకు తూలి పడినాడు.

చక్! బలమయిన జోళ్ళజత ఒకటి పైనుండి క్రిందకు వ్రేళ్ళాడి, తుకారాము కుడిభుజము గట్టిగా బిగపట్టినది. దానితో నతడు గిరగిర తిరుగుచు కొంచెము దూరముగా నొకమూలకు పోర్లినాడు. వాని చేతిలోని పిస్తోలు దూరముగ త్రుళ్ళిపడినది, పైన యుద్ధస్తంభము మీద నంతవరకు దాగియున్న యాతుంటరి క్రిందకు దుమికినాడు.

ఫిరోజా యుద్ధస్తంభము సంగతియు, మానవు డొక డక్కడ దాగియుండుటకు వీలుగనున్న సంగతియు పూర్తిగా మరచిపోయినాడు. ఆ తుంటరి గదిలో ప్రవేశించిన వెంటనే యా స్తంభము మీదకు పాకి, చిన్నవాడు లోపలకు వచ్చియు నచ్చుటలో వాని నెత్తిమీదకు దుముకవచ్చునని యంతవరకక్కడనే నక్కలాగున కనిపెట్టుకొని కూరుచున్నాడు. వాని దుర్మార్గమున కాహారము కావలసిన చిన్న

వానిలో పాటు మరియొకడు—తుకారాము కూడ వచ్చుట వానికి కొంత కంగారు కలిగించినది కాని యిప్పటికి కొంత వరకు త్రోవలోనికి తీసికొనివచ్చి వాని నా మొంకి పద్ధతికి సిద్ధపరచినది.

వాడు క్షణకాలము ఫిరోజు సంగతి నిర్లక్ష్యము చేసి, తుకారాము, చేయిజారి పడిన పిస్తోలు తిరిగి సంగ్రహించునేమో యను భయమున వానిని నిరర్థక పరచుటకై పులిలాగున చురుకుగా వాని మీదకు దుమికినాడు. బోర్లగనున్న యాతడు ముందునకు తూలిపడి, యదివరకే దెబ్బతగిలిన భుజమునకు మరియొక దెబ్బతగిలించు కొనినను, తన పీక కోసము తడుముచున్న యా తుంటరి యొక్క బలమైన పొడుగు చేతుల నుండి మాత్రము సులువుగా తప్పించుకొన గలిగినాడు.

కాని యా నరహంతకుడైన నంత చేతకాని సన్న్యాసి కాడు. తుకారాము తప్పించుకొను నంతలో గిర్రున వెనుకకు తిరిగి వాని సీలమండ గట్టిగా పట్టుకున్నాడు. శస్త్రసంపాదించి ఫిరోజు సరిగా యా సమయమునకు వాని సహాయార్థము రాకపోయినచో తుకారాముని కాలు యెక్కడకో యొక యతుకులోనికి వసిలిపోయి యొక దానినుండి యొకటి వేరయి యుండెడిది.

అట్టిసమయములో యెటుల ప్రవర్తించవలయునో తెలిసికొనుటకు ఫిరోజునకు పూర్వానుభవము చాలతక్కువయయినను యాలోచనాశక్తి చాల ప్రశస్తముగానున్నది.

అత డాతుంటరి నెత్తిమీద కర్రతో సత్తువకొలది లాగి కొట్టినాడు. కాని వాడును సామాన్యుడు కాక యిట్టివి కొన్ని వందలు, అదివరకే చూచియున్నవా డగుటచే నాదెబ్బ కదివరకే సిద్ధపడి యుండి కర్ర క్రిందకు వచ్చియు వచ్చుటలో తల ప్రక్కకు విసరి తప్పించుకొన్నాడు. అయినను యది భుజముపైపడి యతడు బోర్ల పరుండునట్లు చేసినది. వాడు క్షణకాలము స్వాధీనముతప్పినను యాఖరుకాలేదు. బలిష్టములైన వాని బాహువులు తుకారాము కాలువిడిచి రెండవ దెబ్బకై కర్ర విసర ప్రయత్నించుచున్న ఫిరోజు కాలుబట్టి వానిని క్రిందకు పడగొట్టి వాని ప్రయత్నమునకు భంగము కలిగించినవి.

తుకారాము పట్టు వీడుటచే కొంతవరకు స్వేచ్ఛగా లేచినాడు. అతడు పడిపోయినప్పుడు వాని పిస్తోలు జారి, ప్రక్కనున్న మంచము క్రిందకు పోయినది. ఇప్పుడు దాని కొరకు వెదకుటకు సావకాశము చాలదు. కాని ప్రక్కనున్న గ్రాతబల్లకు చేరువగానున్న యొక నాలుగుకాళ్ళ గుండ్రని చిన్న బల్ల వానికి కనుపించినది. అత డది యంది పుచ్చుకొని చేతులు రెండు పూర్తిగా చాపి యా తుంటరి గుండెలమీద సత్తువకొలది లాగి కొట్టినాడు.

దానితో నా దొమ్మి యుద్ధము హఠాత్తుగా ముగిసి పోయినది. ఆ హంతకు డొక్క యర చరచి చిత్తమువచ్చినట్టుల నలుప్రక్కలు కాళ్ళు విసరి తన్ని తుకారాముని క్రిందప

డగ్గొట్టి యతడు తిరిగి సరుదుకొని లేచినంతలో దెబ్బతగిలిన చోట కలిగినబాధ నణచిపెట్టుటకై యక్కడ చేయి యదిమి పట్టుకొని గది విడచి పారిపోయినాడు. తలుపుపెద్ద చప్పుడుతో మూసికొనినది. చీడీలమీద తొందరగా పోయిన పదధ్వని వినుపించినది. తరువాత నంతయు నిశ్శబ్దము.

తుకారాము కాళ్ళపైనను చేతులపైనను సరుదుకొని లేచుచు ఊపి రందక మొగరోజుచు "ఉన్నంతసేపు చాల సరదాగానున్నది. ఏమందువు? వాడు మంచి యారితేరిన పింజము. లేనిమొడల నీవు విసరిన విసురు వానికి పాతాళలోకము చూపించవలసినదే. నీకేమియు ప్రమాదకరమైన దెబ్బలు తగులలేదు కదా?" అని తుకారాము చాల నాత్రముగా నడిగినాడు.

ఫిరోజు మాటలాడక లేచికూర్చుని కన్నులు తుడుచుచున్నాడు. తలక్రిందుగా పడిన యీ దెబ్బవలన వాని యూపిరాగిపోయినది. ఆ గది యింకను వాని కన్నులయెదుట గిరిగిర తిరిగి నాట్యము చేయుచున్నది.

"ఆ...ఏమి? దెబ్బలా! ఆ! ఊ. ఉ. అంత ప్రమాదమేదియు లేదు ఏదో యెత్తయిన ప్రదేశమునుండి క్రిందపడినటులున్నది నాకు. అంతే. నీకుగట్టిగా తగిలినటులున్నది. ఏమి?" అని యడిగినాడు.

తుకారాము కుడిచేయి కష్టముగా మీదకెత్తి బాధ కనుబరచి "ఆ మొద్దుముండకొడుకు జోళ్ళక్రింద నున్న

యినుపముక్కలు నా భుజములోని కండరములను వెలుపలకు లాగివేసినవి. కాని యేదియు విరుగలేదనుకొందును.” అని సమాధానము చెప్పి “నే నింతకు పూర్వ మింతకన్న నధమాధమమైన యవస్థల పొందినాను. సరే దానికేమి. తలుపు గడియవేసి దీపము వెలిగించు ముందు” అన్నాడు.

అతడు మంచము క్రిందకు పోయిన పిస్తోలు తిరిగితీసి అందేమియు పాడుకాలేదని తృప్తిపడి యొకచోట స్థిమితముగా కూరుచున్నాడు. ఫిరోజు తలుపు సురక్షితముగా గడియ వేసి మర నొక్క దీపము వెలిగించి తుకారాము ప్రక్క కూరుచున్నాడు.

అతడు స్థిమితముగా “ఎంతపని. ఇందులకై నే నెవనికి వందనము లర్పించవలయునో నాకు తెలియును. పాపిష్టి సన్యాసి నా జ్ఞాతి హర్తాజీ పనిప్రారంభించుటలో మెంతమాత్రమును యశ్రద్ధవహించలేదు. సిగ్గుమాలిన వంచకత్వము” అని గొణిగినాడు.

“ఉష్. దాని సంగ తంతటితో సరియని నీ యభిప్రాయము. కాని నీ వింకను ప్రమాదమునుండి తగినంత దూరముగా దాటిపోలేదు. నీ విది చూచితివా?” అని అడుగుచు నాతడు వీలునుగూర్చి పత్రికలోని వ్యాసము ఫిరోజుకు చూపించినాడు. ఫిరోజు చదివి పైకిచూచి ముఖము చిట్లించి తల యూడించినాడు.

"హర్త్రాజీ యీ సంగతి వారికి తప్పక తెలియపరచి యుండు నన్న మాట!" అన్నాడు.

"అట్టిదేదియు కాదన్నమాట. ఈ పత్రిక మధ్యాహ్నము 12 గంటల తరువాత కొన్ని నిమిషములకు ముద్రిణమయి ప్రచురణమయినది. అప్పటికి హర్త్రాజీ యింకను నీకును నీవకీలునకును దగ్గరగనే యుండెను. ఏమి? కాదందువా?" అన్నాడు.

"ఆ...అ...వును. ఈ హేతువుచే యతడు తప్పించుకున్నాడు. అయిన నెవరు............"

"ఆ! నీవు నెరవేర్చవలసిన యీ షరతుల సంగతి యెరిగినవారెవరు? నీ వెవరైన యొక్కరి పేరు చెప్పగలవా?" అని యడిగినాడు.

ఫిరోజు తల యడ్డముగా నాడించినాడు.

"పరశురాము పటేలు. అనగా వకీలు. ఇట్టిరహస్యమయిన సంగతు లెంతమాత్రము పైకి రానిచ్చు రకములోని వాడు కాడు. దీనియభిప్రాయమేమా?" అని అన్నాడు ఫిరోజు.

"నీకు "ఆపద" అని. ఈ యాభరణముల వెంటబడుతుంటరులు వందలు వేలు నుందురు. నే నయితే మాత్రము నెమ్మదిగా రహస్యముగా, సముద్రముమీద ప్రయాణము పెట్టుకొని వారికంట కారము కొట్టుదును. లేనియెడల నీ వ్యవహారములో నెవరోయొకరు నీ కొంప తీయుట మాత్రము స్థిరము. ఎంతమాత్రము సందేహము లేదు."

"ప్రయాణ మేలాగున సాగగలదో నాకు తెలియదు. ఇందులో కాలనిర్ణయము కలదా, మూడు మాసములు మాత్రమని నీకు కూడ తెలియును కదా! సముద్రము మీద ప్రయాణమునకు చాలకాలము పట్టును. దాని తరువాత నే నా సముద్రప్రయాణము ముగించవలసియున్నది. దాని తరువాత మహాఋషిలాగున, కోయవానిమాదిరి కొన్నివారములు నట్టడవిలో కాలక్షేపణ చేయవలసియున్నది. ఊహు! ఊ! ఏమివచ్చినను సరే. నేను రయిలుమీదనే పోయి అన్నిటికిని సిద్ధపడియుండెదను. నీ యజమాని రామసింగు మహాశయుడు ఆత్మసంరక్షణ విషయమై యేమి చేయవలయునో, యెట్లు మెలగవలయునో, అంతయు బోధపరచెద నన్నాడు."
అన్నాడు ఫిరోజు.

తుకారాము నవ్వు ఆపుకున్నాడు. రామసిం గంత కన్న చాల యెక్కువ చేయగల డనియు, చేయు ననియు వానికి బాగుగా తెలియును. కాని యా సమయమున నతడది యేదియు చెప్పలేదు. అతడు లేచి వెనుకవసారాలోనికిని, ప్రక్కనున్న పడకగదిలోనికిని పోయి చూచినాడు.

ఫిరోజు "ఏమయిన నాధారము దొరకునని చూచు చుంటివా?" అని అడిగినాడు.

"నేను నీ పడకగది కిటికీనుండి వెలుపలకు చూచు చున్నాను. నీ వది తెరచియుంచియే నిదురపోవుదు వను కొందును" అని అడిగినాడు.

„బాగుగా కనిపెట్టితివి. కాని రెండు రెక్కలు పూర్తిగా తెరువకుండుటకై రెంటికిని లోపల చిన్న చిన్న యినుపకమ్ము లున్నవి. అవి యరంగుళము కన్న నెక్కువ తెరచుటకు వీలులేదు” అని చిన్నవాడు సమాధానము చెప్పినాడు.

„నే నా మాత్రి మదివరకే చూచితిని. అందుచేతనే నీ వీరాత్రి యిచ్చట పరుండకుండ నాతో వచ్చివేయుమని చెప్పుచున్నాను. నీవు చాల ప్రమాద వస్థలో నున్నావు. కాని నీ కా సంగతి యింకను యెంతమాత్రము బోధపడినటుల కనుపించదు.” అని తుకారాము స్థిమితముగా సలహా యిచ్చినాడు.

„ఆహా! మా హర్నాజీ హత్యచేయునంత దూరము పోడనినా నమ్మకము. అతడనిన నాకంత మంచి యభిప్రాయము లేదు కాని, అయినను అత డంతటి వాడని నేననుకొనను. అదికాక వానికి రామసింగుగారనిన చాలభయము. ఈ వచ్చినవాడు మరియొకసారి యిచ్చటకు రా సాహసించడుకదా ” అన్నాడు.

„ఆ! అక్కడనే నీవు పొరబడుచున్నది ఈ జాతిసరులు నేను పూర్తిగా యెరుగుదును. ఆ తలపెట్టినవ్యాపారము తుదముట్టువరకును విడచిపెట్టరు. నిదురపోరు. ఈవ్యాపారములో హత్యవరకు రావలసిన యగత్యము లేదు. వీలులోని షరతులు నెరవేరకుండుటకు నీ శ్మశానప్రయాణ మెంతవరకు పనిచేయునో నీ కాలు విరుగగొట్టుటయు నంతవరకు

సానుభూతి చూపగలదు. నీవు రాత్రి నిదురపోవుచున్నపుడు ఆ కిటికీ తలుపునందునుండి వచ్చిన యొక చిన్న గాలితుపాకి దెబ్బ చాలును కావలసిన పని చేయుటకు. అదిగో మూల నున్న యా లక్క మానవతలకాయ నీ కంత యవసర మున్నదా!'' అని అడిగినాడు

సంభాషణ యంత హఠాత్తుగా మారుత్రోవ బట్టినం దున చాల యాశ్చర్యపడి ఫిరోజు „ఏమి? ” అని తుకారాము చూపినవైపు దృష్టిపరపి చూచి ,,ఆహా! అదా? అంత లెక్కలోనిది కాదు. అది మా చిన్ననాటి స్నేహితుడొకడు యీమధ్య నన్నిచటచూడవచ్చి జ్ఞాపకార్థ మది బహూక రించిపోయినాడు. అది యిచ్చుచు అది శ్రీరామచంద్రుని యాకార మని చెప్పి, అది చూచినప్పుడెల్ల నే నెంతపనికి మాలిన గాడిద నగుచుంటినో తెలిసికొని బుద్ధి తెచ్చుకొనుమని కూడ నుపన్యసించినాడు. అందుచేతనే నాకు దాని యందలి సరదాకూడ పోయినది. దానితో నీ వేమిచేయదలచుకొం టివి?” అని అడిగినాడు.

,,ఇదిగో! ఇప్పుడే చూపించెదను. ఆగు” అని పలు కుచు నత డొక కుర్చీ గోడవారకు లాగి దానిమీదనుండి యాతలకాయ యందుకొని ,,ఇదిగో ఈలాగునరా నీ పడక గదిలోనికి'' అని పలికి పడకగది ప్రవేశించి, నెమ్మదిగా నది ఫిరోజు పరుండు మంచముమీద తలగడపైన నుంచి కోటు లోపలి జేబునుండి యొక తలవెంట్రుకల కట్ట (నటకు లుప

యోగించువంటిది) వెలుపలకుతీసి పలుచగా మీకి నెమ్మదిగా తల కంటించి, అది యొక మానవతలలాగు కనుపించునటుల చేసి, ఇదిగో ఇది నీ తల. ఇక నీ శరీరమును కాళ్లును త యారు చేయవలసియున్నది'' అన్నాడు.

ఫిరోజు చురుకుగా నందుకొని, అందులకు కావలసిన సామగ్రియు కొన్ని దుప్పటులువగయిరా తెచ్చి యందించి నాడు. మరికొన్నినిమిషములలో కావలసిన కృత్రిమపు విగ్రహము తయారయినది. తుకారాము కిటికీదగ్గరకుపోయి యక్కడనుండి యా బొమ్మ యేలాగున కనుపించుచున్నదని చూచినాడు.

"ఆ చెవియును, గడ్డమును కొంపతీయగలవు. అవి ''ప్లాస్టర్ ఆఫ్ పారిస్'' (Plaster of paris) తో తయారయి యుండుటచే చాల తెల్లగానుండి స్వభావసిద్ధముగా కనుపించుటలేదు.'' అని కొంచెము మూలిగి జేబులోనుండి చిన్న సంచితీసి అందులోని చిన్నడబ్బాలు వెలుపలపెట్టి కావలసిన రంగులు క్రమముగా నా బొమ్మకలకాయను ముఖమునకు పూసి ''నే నివి నిరంతరము నా వెంట తీసికొని పోవుచుందును. వీనితో నా కెంతయో పనియుండును. చూడుము'' అని ఆకృత్రిమపుముఖము చూపినాడు.

అవును. ఆపనియు నందులోని చమత్కృతియు చాల ప్రశంసార్హముగా నున్నవి. స్వల్పకాలములో, నతిస్వల్పప్రయత్నములో బొమ్మముఖము చాలమార్పుపొంది స్వభావ

సిద్ధమైన మానవ వర్ణమును పొందినది. మోసము పూర్తి యయినది.

తుకారాము ,,అది యిక వినియోగపడవలసియున్నది. సరే మన మిక పోవుదము" అన్నాడు.

,,కాని యీలాగున మాయవేషమువేసి పారిపోవుట చాల చేతకానిపని. పిరికితనము. అది కేవలము క్రిసీడచూచి జడిసి పారిపోవుట వంటిది'' అని చిన్నవాడు చాలకష్టముగా మూలిగినాడు.

,,ఆ క్రీనీడ చచ్చునటులుగా తన్నినప్పుడు మాత్రము నాకు చాల లెక్కలోనిదిగా కనుపించినది" అని సమాధానము చెప్పి తుకారాము ,,చాలులే. బొత్తిగా కుర్రతనపు మాటలు మాటలాడకు. లౌక్యము చాలకయిది. సరే. దానికేమి కాని మన మిచ్చటనుండి వెలుపలకు పోవుటకు దొడ్డితోవ యేదయిన నున్నదా!'' అని అడిగినాడు.

,,ఆ. ఉన్నది. కాని కొంచెము కష్టము. గోడలమీద నుండి దాటిపోయిన వెనుక సందులోనికి పోవుదుము'' అన్నాడు.

''సరే యిక నేమి? అయిన నీకీ రాత్రికిని, రేపుఉదయమునకును ముఖ్యముగా కావలసిన వేవియొ తీసికొనుము. మన మిప్పుడే పోవలయును. శాలువకూడ తీసికొనుట మంచిది" అన్నాడు తుకారాము.

మరి పదినిమిషములలో నాయిరువురును మూరుమార్గమున పడి నిరాడంబరముగా పోవుచున్నారు. ఒకటి రెండు సందులుదాటి, ఒక పెద్దవీధిలోనికి పోయి యక్కడ నొక కాఫీహోటలు దాటిపోవునంతలో ఫిరోజు హఠాత్తుగానాగి. ,,ఆ! ఆ! క్షణమాగుము. నా కీనాటి కాదరబందీలో మధ్యాహ్నమునుండి యిప్పటివరకును కడుపున కింత యాహారమైనను పడలేదు. శరీరమ్ము లోపలకుపోయి యేదయిన పడవేసినగాని నేను పనికిరాను.'' అన్నాడు.

''నా నాలక మంత బాగున్నది కాదు. ఇక్కడకు చాలమంది యుద్యోగస్తులును ధనికులును వచ్చి పోవుచుందురు. నా వేష మంతగౌరవప్రదముగా లేదు, వారు రానీయ నిరాకరింతురు కూడను'' అని తుకారా మాటంకము చూపినాడు.

ఫిరోజు చాలనిర్లక్ష్యముగా ,,ఏడ్చినారు సన్న్యాసులు. ఇ దంత లెక్కలోనిది కాదు. నే నిదివరలో నిక్కడకు చాల సారులు వచ్చిపోయినవాడనే. అట్టియాటంకమున కెంతమాత్ర మవకాశ ముండదు'' అని సమాధానము చెప్పినాడు.

౫

వారిద్దరు కాఫీహోటలు ప్రవేశించి గుమ్మమునకు చేరువగానున్న యొక బల్లదగ్గర కూరుచున్నారు. అక్కడ

సరుకందించు నుర్రవాడు సందేహించుచు తుకారామును చాల నిరసనగా చూడసాగినాడు. తుకారా మిప్పుడు నవుకరీపోయిన యొక చవుకరకపు మోటారుడ్రయివరును తోపించు చప్పువేషమున నున్నాడని పాఠకుల కిదివరకే తెలియును. కాని వాని ప్రక్కనున్న ఫిరోజును బట్టి హోటలునవుకరు మారుమాట చెప్పక వారికి కావలసినది త్వరలో తెచ్చియిచ్చెను. వా రిరువురు ఫలహారము సాగించిరి.

వారు కాఫీపిల్చుచు, సిగరెట్లానందించుచుండిరి. విడుపుగానున్న యా హాలులో దూరమున నొక బల్లదగ్గర నున్న మానవు డొకడక్కడి బల్లలమధ్య వయ్యారముగా నడచుచు ముందునకు వచ్చినాడు. అతడు ఫిరోజువైపు నిర్లక్ష్యముగా చూచినాడు. తరువాత వానిదృష్టి తుకారామువైపు పోయినది. వెంటనే వాని గమనమునకు చురుకుదనము కలిగినది. అతడు మరుక్షణముననే యక్కడనుండి యదృశ్యమయినాడు.

తుకారాము చంగున లేచినిలచి, ఒక్కగంతున గుమ్మము దగ్గరకు పోయినాడు. కాని యాముందు పోయిన మానవుని చూచుట జరిగినదికాదు. చాల యాలస్యమయినది. ఏమన సాయంకాలపు రహదారీ యెక్కువగానున్నది. వీధి యంతయు జనసమూహముతో నిండిపోయినది. అతడు తిరిగి ఫిరోజుచెంతకు వచ్చినాడు. అంతలో నక్కడ నున్న నవుకరు ఫలహారముల తాలూకు బిల్లు పోవునని కంగారు పడినాడు.

"సంగతేమి? అసలు నీవు వాని నెరుగుదువా యేమి?" అని ఫిరో జడిగినాడు.

,,ఆ! నాకంతవరకు నమ్మకము చాలదు. కాని తప్పక యత డతడే యైయుండును. అతడు డాక్టరు కర్ణాబర్వే యే యని నాకు గట్టినమ్మకము. నేను వానిముఖము సరిగా గురుతించ లేదు కాని ఆపీపుమూతమ్రియ వానిదేనని నేను ప్రమాణముచేసి చెప్పగలను."

,,ఆహా! చాలతమాషగనున్నదే ఆబుద్ధిమంతుడా డాక్టరెవరు? వాని ముఖముకన్న పీపు నీ కెక్కువగ యేల తెలియవలయును?" అని అడిగినాడు.

అక్కడనున్న సవుకరవతలకు పోవువరకు క్షణకాల మాంగి యతడీవిధమున మెల్లగా సమాధానము చెప్పినాడు.

,,ఎవరయినను ముఖము మరుగుపరచుకొనుటకు ప్రియత్నింతురు గనుక నది గురుతించుట కష్టము. పీపున కట్టి ప్రియత్నమేదియు చేయరు గనుక నక్కడ సులువుగా దొరకి పోవుదురు. నా యజమానియును నేనును యింతవరకు తం టాలుపడిన తుంటరులందరిలోను యీడాక్టరెక్కువ యసాధ్యుడు. ఇట్టి తప్పుడుతోవను పోవకపోయినయెడల నంతటి ప్రఖ్యాతిగల శాస్త్రజ్ఞుడెందును నుండకపోవును ఈవ్యాపారములోనికి దిగకపూర్వమును వానికి వైద్యమున నెక్కువపేరుండెడిది. ఎన్ని నేరములు చేసినను యతడనిన నాకు చాలయిష్టము. ఇతడు నిర్మలమైనమనస్సు ధారాళమైనప్రివర్తన కల

వాడు. పూయజమానిని చాలసారులు చంపియుండవలసి నదే కాని వదలివేసినాడు. ఇది వర కొక సంస్థానములో మే మిరువురము కలిసిపనిచేసితిమి. అతడు మంచియు చెడ్డ యు కలిసినయొక వింతరకపుసరుకు" అన్నాడు.

"చాల సరదామనుష్యునిలాగున కనుపించినాడు. వానికి ప్రాతపరిచయముమాట కటుపుట కిష్టములేనటుల కనుపించినది."

"ఆహా! ప్రస్తుతము వాసిపైన నమలులోనున్న వా రంట్లకు పరిమితిలేదు. పోలీసుశాఖవారు వానిని పట్టుకొను టకపరిమితానందమును పొందుదురు. అందుచే నతడు కొం చెము కంగారుగానుండుటలో యాశ్చర్యమేమున్నది. వాని నల్లరిపెట్టుట నాకంత యిష్టములేదు. కాని......... ఆహా అదిసంభవమే." అన్నాడుతుకారాము.

"ఏది సంభవము? నీవొక వింతరకపుమానవుడవు. అసలు సంభాషణదగ్గర హఠాత్తుగా నాగిపోవుదువు. ఏమది"

"ఈ డాక్టరొకప్పు డిక్కడ పెద్దవ్యాపారము పెట్టి నాడు. నేరములుచేయుచదలచుకొనినవా రందరును-మను ష్యులనుమాయముచేయుట, కాగితములుదొంగిలించుట, పిల్లల నెత్తుకొనిపోవుట మొదలయినవాటికిక్కడకు వచ్చుచుండెడి వారు. అదంతయు చెదరిపోయినది. అతడా వ్యాపారము తిరి గి ప్రారంభించియుండును. బుద్ధిమంతుడు నీజ్ఞాతి యిచ్చుటకు దరఖాస్తుపెట్టియుండును. మధ్యాహ్నము నీగదిలో ప్రవేశించి

మన నంత యల్లరిపెట్టినయాతుంటరి వీనితాలూకయిన నం యుండవచ్చును."

"అలాగయిన నీత డిప్పుడు నన్నిక్కడ చూచియుండు టచే వానిమనుష్యుడు కృతకృత్యుడు కాలేదని తెలిసికొని యుండును."

"అయి యుండవచ్చు. కాని నే నంతవర కనుకొనను. ఈడాక్టరు నేరప్రపంచమునకు శిరోభూషణమువంటివాడు. అట్టివాడిట్టి సామాన్యపువ్యాపారమునకు సిద్ధపడడు. కాని యేకారణముచేనయినను సిద్ధపడెనా మనము చాల మెలకువగా నుండవలసినదే. అతడు చాల చమత్కారియు జిత్తుల మారియుకూడను. మనమిక బయలుదేరిపోవుదము."

ఫిరోజు డబ్బులు యిచ్చినతరువాత వారు వీధిలోనికి వచ్చి, బండియొకటి చూచుకొని తిన్నగ యింటికిపోవుటకు బదులు రయిలుస్టేషనుదగ్గరకు పోయిరి. బండియక్కడ యాగియాగుటలో తుకారాము తొందరగా దిగి, కంగారు పడుచున్న ఫిరోజుచేయిపట్టుకొని బాటసారులను తొలగించు కొనుచు అప్పటికిబయలుదేరసిద్ధముగానున్న రయిలుయందు కొనువానిలాగున వ బని ప్లేట్‌ఫారముమీదకు యీడ్చుకొని పోయివాడు.

కాని వారు టిక్కట్టుగదిదగ్గరకు పోలేదు. "ప్లేట్ ఫారము" పొడుగునను నడచి జనులలో కలసిపోయి రెండవ గుమ్మమునుండి వీధిలోపడి క్రొసిడలోనుండి నడచిపోసాగిరి.

చిట్టచివర కక్కడాగి కంగారుపడుచున్న ఫిరోజునకు తుకారా మీ విధముగా సంగతి తెలియపలికినాడు.

"ఇది కొంచెము కాపుదల ఇదివరకు వచ్చినతుంటరి కాని, వాని స్నేహితులు కాని మనవెంట కాఫీహోటలువరకు వచ్చియుందురు. అంతవరకు జరిగియుండదు కాని అయినను డాక్టరందుండియుండవచ్చును. అందుచేత తగినంత మెలకు వగానుంచుటమంచిది. సరే. మనమింటికి నడచిపోవుదము. ఇక్కడకంత దూరముండదు" అన్నాడు.

రామసింగు యింకొకసుపు తెరచుచు నవుకరు మీద హాసము చేసినాడు.

అతడు "ఆహా! వచ్చితిరామీరు? మీరు త్వరలోనే రాగలరని చెప్పితిని నే నా పెద్దమనుష్యునకు. ఆయన మరల వచ్చెదనన్నారు. ఆహా! ఇదిగో ఇక్కడనేయున్నారు." అన్నాడు.

తుకారాము వెనుకకుతిరిగి కాఫీహోటలులో నంత యాకస్మికముగా యదృశ్యమయిన మానవుని చూచినాడు. అతడును యెంతమాత్రమును జంకులేక చేయిచాపి ముందునకు వచ్చినాడు.

అతడుబిగ్గరగా "ప్రియమైనతుకారాము! మనము మరియొకసారి కలిసికున్నాము. కాఫీహోటలులో చూచి తప్పక నీవేయనుకున్నాను. తరువాత గుమ్మములోని వెలుతురా సంగతి ధృవపరచినది. కులాసగనున్నావా? రామసింగు

కులాసగనున్నాడా? లోపలనున్నాడా యిప్పుడు? సరే, లేక పోయిన మరొకసారయినిలే. నీకిప్పు డంత తొందరపని యే దియు లేకున్న క్షణకాలము కులాసాగాకూర్చుని పూర్వపుసంగ తులు మాటలాడుకొందము. మీామకాము జ్ఞాపకమున్నది. అందుచేత తిన్నగావచ్చితి నిక్కడకు. నీవాలాగున నలుకు క్కలు పరకాయించు టెంకులలో నే నెరుగుదునులే" అన్నాడు.

కంగారు కప్పిపుచ్చుకొనుటకై తుకారాము నవ్వవలసి వచ్చినది. నిజము చెప్పవలసివచ్చిన బర్వేయొక్క యీ యుక్తు లన్నియు ఫిరోజును గాబరా చేయుటకుగాని మరొకందుకు కాదు.

"సరే. లోపలకురా! ప్రస్తుతము రామసింగుగారింట లేరు. ఆయన యీ వేళకు రాకుకూడను. ఫిరోజు! ఈయనయే డాక్టరు కర్ణాబర్వేగారు" అన్నాడు.

"ప్రస్తుతము విరాటసింగు" అన్నాడు డాక్టరెంత మాత్రమును సందేహించక. తరువాత సరుదుకొని కూర్చుని నవుకరు వెలుపలకుపోయినతరువాత "పోలీసువారికి నాయంత యవసరమున్న నేరగాడు, యవసరముకుబట్టి యెన్నినామాం తరములయినను ధరించుచుండవలయును. అవును ఫిరోజు! ఇది నీకు చాల విరుద్ధముగాకనుపించదా?"

"ఆ! తుకారాముని స్నేహితుని కెవనికైనను......
............" అని ఫిరోజనుచున్నాడు.

"సరిగానదే. అందుచేతనే నేనిక్కడకు వచ్చితిని. వార్తాపత్రికలో నీఫోటోగ్రాపుచూచితిని. ఆభరణములసంగతి విని అవి సంగ్రహింపతగినవాయని నిన్నడిగి తెలిసికొనుటకే నేనిక్కడకువచ్చితినని చెప్పిన నీకు యాశ్చర్యముగానుండునను కొందును. నే నిప్పుడీప్రాంతములకు వచ్చిన దందునిమిత్తమే. దయయుంచి యాయాభరణములు సం గ్రహించవలసినంత యర్హతకలవేమొ చెప్పుమని కోరుచున్నాను" అని డాక్టరడిగినాడు.

ఈ యతిసాహాసికమైన మొండిప్రశ్నకు ఫిరోజు ప్రారంభమున నిర్వేరపడినాడు కాని వెంటనే పెద్దపెట్టుననవ్వినాడు. తుకారామును డాక్టరును వాని ననుసరించినారు.

అతడు యూపిరిసరుదుకొని "మొండితనమున నీకు సాటియగువానిని దైవసాక్షిగా నే నెక్కడను చూడలేదు. దురదృష్టము. ఆబంగీలో నేమున్నదియొ నే చెప్పజాలను. అందు లక్ష లుండవచ్చును. ఏమియులేకపోవచ్చును. మా ముసలాయన వట్టి యుపసవ్యపుమనుష్యుడు. నాకు తెలిసినదే మన నినది మాహీంలోనున్న వాని స్నేహితునిదగ్గరకు తీసికొనిపోవలయును అంతే" అన్నాడు.

"ఛా. ఎంతబుద్ధిహీనత సరే. అందులోని సరుకును గురించి సందేహముగానున్నందున నే నీ వ్యాపారములో కలుగచేసికొనను. అయినను ఫిరోజు! నీపేరదివరకే నే నా పత్రికలోని యుద్ధములేని వ్యాసములో చూడకపూర్వమే వాదగ్గ

రకు వచ్చినది. నా యేజంట్లలో నొకరువచ్చి నిన్నాసుపత్రికి పంపి కథ కాటంకము కలిగించవలయునని చెప్పిరి. అది నాకెంతమాత్రము తగనిదని నిరాకరించితిని. కాని మరియొక రందు కంగీకరించిరని తెలియవచ్చినది. ఇంతవరకేమయిన సంభవించినవా?'' అనియడిగినాడు.

"సంభవించినవా అనెదవా! మేమంతవరకు సంతోషించవచ్చును.'' అని తుకారాము నాటికథంతయు చెప్పినాడు.

డాక్టరుకర్ణాబర్వే యాకథంతయు స్థిమితముగావిని యనుతాపపురస్సరముగా తలయూపినాడు.

‘వాని నేర్పాటుచేసినదెవరో నేను గ్రహించకలను. కాని సంఘనియమముల నతిక్రమించుమని మీరయిన ననరను కొందును" అన్నాడు.

ఫిరోజుతీవ్రముగా ‘‘ఏర్పాటుచేసినబుద్ధిమంతుడెవరో మాకును తెలియును. ఆవ్యాపారమునకు మాజ్ఞాతిహార్తాజీగారి పేరిటి ముద్రయున్నది'' అన్నాడు.

‘నా పెదవులంటికొనిపోయినవి. నేనావిషయమేమియు తెలుపకూడదు. నీ యనుమానము సిద్ధాంతమయినను, అది ఋజువుపరచుట కష్టము. ఆ వచ్చినతుంటరి దొరకిపోయినను మీకు పనికివచ్చునదేదియు వాడు మీకు చెప్పసాహసించియుండడు" అని కర్ణాబర్వే గొణిగినాడు.

# అయిదవ ప్రకరణము

"కన్నులున్నవానికి కత్తియున్నట్లే ఎందుకైననుమం చిది. నేనింతటినుండి కన్నులు తెరచుకొని మెలకువగానుండె దను. మాహీం వెళ్లుటకన్న సముద్రప్రయాణ మెక్కువకష్ట తరముగా నుండును." అన్నాడు ఫిరోజు.

"ఆహా! అదియేమి క్రొత్తసంగతి? అని కర్ణాబర్వే యడిగినాడు.

"అదా? వీలులోని మరియొకయవకతవకపరతు" అని తుకారాము ఖులాసగా సమాధానముచెప్పి. "ఒకపడవలో నొంటరిగా కేంబేనుండి యాగాధముచుట్టి సేల్‌శట్టీచేరి మన యీ స్నేహితుడు వాని ధైర్యసామర్థ్యములు ఋజువు పరచుకొనవలసియున్నది." అని పూర్తిచేసినాడు.

డాక్టరు క్షణకాలము ఆలోచనగాచూచినాడు. తుకారాము వానికన్నులలో నొకమెఱుపు చూచినటుల భ్రమపడినాడు. అతడనవసరముగా చాలసమాచారము చెప్పివేసితినని చింతిల్లినాడు. కాని హర్తాజీ యిందులో సం బంధము కలుగజేసికొనియున్నందున సంగతంతయు డాక్టరున కదివరకే తెలిసియుండును. అందుచేత దాచియుంచుటచే సం తగవచ్చు లాభమేదియు లేదు. మరియొకక్షణములో వాని యభిప్రాయము స్థిరపడినది. డాక్టరు హఠాత్తుగా లేచినాడు.

అతడు "నిన్ను మరియొకసారి గలిసికొనుటకు నాకు చాల యానందముగానుండును. అయ్యా మెహతాఫిరోజు! నీపరిచయము నాకు చాల ఖులాసాగానుండును. అదికాక

మన మిత్రమందు వింతవిపరీతపుసందర్భములలో తరుచు కలియగలము కనుక నంతవరకు తప్పదు. నీతో నేలమాటలాడ నభిలాషపడితినో నీకుచెప్పవలయు ...............”
అనుచు వానిమాటలకు మంచి ఊతయిచ్చుటకై మధ్యనాగి “ఎందు చేతనన యీ నీ విపరీతపు వీలుళ్లోని షరతులు కొనసాగకుండచేయుటకై నేను బేరమునవప్పుకొంటిని. నేను నా పని రేపు ప్రారంభించెదను. మీరు నాయెడల మాత్రముద్వేషము వహింపకుడు. ఆ! తుకారాము! నీవు పిస్తోలుమీదకు మాత్రము చేయి పోనీయకుము దయయుంచి. నే నిదివరకే నిన్ను పట్టియుంచితిని. నా చేయి యింతసేపును జేబులో యూరక నే లేదు జేబులోని పిస్తోలుమీద సర్వసిద్ధముగా నున్నది. నీకు బాధ తెచ్చిపెట్టుట నా కిష్టములేదు. తెలిసినదా? మీరు నన్నొక కేసులో రెండవప్రతికక్షి తరఫున పని చేయు వకీలును చూచినటుల చూచుడు ఫిరోజు! నేను నీ విషయములో చాల మర్యాదగనే ప్రవర్తించెదను. ప్రస్తుతము సెలవు. తుకారాము నమస్కారము. మన రామసింగుగారి నడిగితి ననిచెప్పు” అన్నాడు

మరుక్షణమున నతడు చంగున గుమ్మముదాటి వీధిలో పడినాడు. తుకారాము తొందరగా కిటికీదగ్గరకుపోయినాడు. డాక్టరు దూరమున వీధిలో లాంతరుదగ్గర నిలచి వెనుకకు తిరిగి జేబురుమాలు విసరి వికటముగా సెలవుపొంది చీకటిలో నదృశ్యమయినాడు.

ఫిరోజ చాలయుద్రేకముగా ఎంతయాశ్చర్యము! ఎంత మొండిపీనుగ! తుకారాము! నీవు మొదటినుండియు పిస్తోలునాళముతో వాని నేల పట్టియుంచితివికావు?' అని యడిగినాడు.

"అయ్యా! నీవు కొంచెము మెలకువగా కనిపెట్టిచూచినవా డంతకుపూర్వమే కోటుజేబులోని పిస్తోలుతో నన్ను పట్టియుంచినసంగతి తెలిసికొని యుందువు. వానిని పట్టియుంచుటకు నేను ప్రిధమప్రియత్నముగా చేయికదిపియు కదుపుటలో నాభుజములో గుండుదూరియుండును. డాక్టరుసంగతి నీకు పూర్తిగా తెలియదు. అతడు సరదాకొలది నేరముచేయురకము. నీదగ్గరియాభరణములు సంగ్రహించుట కెట్టిప్రియత్నము లయిన చేయును. ఒకవేళ మొదటి సారిలో దాటినను నీవు వానిని రెండవప్రియత్నములో తప్పించుకొనజాలవు. వాడసాధ్యుడు. అతిచురుకు, అతితెలివి. నేనిప్పుడు పోలీసు స్టేషనువారిని పిలచి వారి కత డిక్కడకు వచ్చినసంగతి తెలియపరచెదను"

తుకారాము టెలిఫోనులో పోలీసుస్టేషనును పిలచినాడు. వెంటనే ఇనస్పెక్టరు హాకారుసింగు మాటవినుపించినది.

"ఆహా! తుకారాము! నీ కీసారి యేమికష్టమైనది?" అని ధ్వాలకుల్లాసాగా నడిగినాడు.

"డాక్టరుకర్ణాబర్వే. నే నింతకు పూర్వమే వానిని చూచినాను. వాడతి మొండిగా నాతో మాటలాడ వచ్చినాడు. ఇప్పుడే వెళ్లిపోయినాడు.'' అని తుకారాము టెలిఫోనులో సమాధానము చెప్పినాడు

,,అయితే మనకు తిరిగిపూర్తిగా పనితగిలినదన్నమాటయే. ఎవనికొంప మునిగినదో? కాని నీవు వాని పిస్తోలుతో కట్టియుంచకపోయితివా? వాడు దాటిపోవుట యేలాగున సంభవించినది?'' అని ఇన్స్పెక్టరడిగినాడు.

,,అందులోని యంశము నీ కీసరికి కొంత తెలిసియుండవలసినదే. వాడు మేము మాటలాడి నంతసేపును నన్ను యురికట్టియుంచినాడు. వాడు హఠాత్తుగా యదృశ్య మయినాడు."

,,మారువేషమున నున్నాడనుకొందును" అని హార్కారుసింగడిగినాడు.

,ఆ. తాటాబూటముగానే. కానిమన లాగున బాగుగ పరిచయ మున్నవారు కాని గురుతించుట కష్టము. వాని ప్రస్తుతపు వేషము........" అని తుకారాము డాక్టరప్పటివేషము పూర్తిగా వ్యక్తపరచి "నీ కదంతే యుపయోగించు ననుకొనను ఏలనన యీసారి కతడు పూర్తిగా మార్చివేసియుండును. సరే. నీవు రేపటెల్లుండువచ్చిన నిన్నొకసారి చూడవలయుననియున్నది" అని గొట్టమువిడచి ఫిరోజుదగ్గరకు వచ్చినాడు.

"ప్రధానశాఖవారు వానిని తప్పక పట్టుకొనగలరు. వాని కాపీను కదలికలు పూర్తిగా తెలియుచుండును. వానియనుచరులు. నిరంతరము కనుమెలగి యుందురు. అతడనిన వారికి హడలు. సరే. నీవికపొమ్ము. ప్రయాణములో నీకు పూర్తిగా నిద్ర కవకాశము దొరకదు. వీలుగ నున్నప్పుడే కరవుతీర నిద్ర పొమ్ము" అని తుకారాము సలహాయిచ్చినాడు.

ఫిరోజున కేమియు తోచుటలేదు. సరదాగా రాత్రిసినీమాకు పోయినబాగుండు నని యున్నది. కాని తుకారా మందుల కంగీకరించడు.

"నీకు సంభవించనున్న దొకసారి రుచిచూచితివి కొంచెము. ఈమధ్యాహ్నమంతయు నేను నీగది దగ్గర కాపుండకపోయిన నీవిప్పుడు నీగదిలోనో, లేక కాలో చేయోవిరిగి ధర్మవైద్యశాలలలోనో పరుండియుందువు. ఇది వరకువచ్చిన తుంటరి డాక్టరు బర్వే చెప్పినటుల వారితో సంబంధములేనివా డయిన నికముందు డాక్టరు చేయు యేర్పాటులు చాలకట్టుదిట్టముగా నుండును. ఏమనుకొను చున్నావో?"

ఫిరోజు చాలతీవ్రముగా "నేను రేపుప్రొద్దుటనే నా జ్ఞాతిదగ్గర కొకసారి పోయి సంగతి గట్టిగా మాటలాడవలయునని యున్నది. వాని దొంగమొగ మొకసారి మూడ్చిన బాగుగా నుండును" అన్నాడు.

"ఆహా! అట్టి దెంతమాత్రము పనికిరాదు. నీయంతట

నీవుపోయి వాని గొంతుకలో చిక్కుకొనెదవు. అతడు కుట్రచేయుచున్నాడని మనమెంత యనుమానించుచున్నను వానిని బంధించుటకు తగిన యాధారము దొరకనీయడు. ఇంతకన్న బాహాటముగా వర్తించి సాక్ష్యము లభించక న్యాయస్థానమున తప్పించుకొనిన తుంటరులను నేను వందలకొలది యెరుగుదును. సరే. ఇక పండుకొనుదము.”

ఫిరోజు పగలంత గందరగోళమునకు గురియై యాయాసపడుటచే రాత్రి హాయిగా నిదురపోయినాడు. ఉదయమున తుకారాముని మేలుకొలుపుతో లేచినాడు.

“తెల్లవారిపోయె తొలికోడికూసినది.” అనుచు “లే లెమ్మా. ఫిరోజు! చాలపొద్దెక్కినది. రామసింగుగారుకూడ వచ్చినారు. నీకు మంచిసమాచారము చెప్పుదును. లే”అని తుకారాము మేలుకొలుపు సాగించినాడు.

ఫిరోజులేచి, తొందరగా కాలకృత్యములు తీర్చుకొని హాలులోనికి వచ్చునప్పటికి రామసింగును, తుకారామును, ఆత్రముగా ఉపహారములు మాయము చేయుచున్నారు.

రామసింగు హెచ్చరికగా “రా! రమ్మా. ఫిరోజు! నీవు రాకుండగనే మేము ఫలహారము ప్రారంభించినందుల కేమియు ననుకొనకుము. నేను రాత్రివచ్చితిని. నిన్న యిక్కడ జరిగిన కథంతయుతుకారాము చెప్పినాడు. మేమిరువురముచీకటితోలేచి నీ గదిదగ్గరకు వెళ్ళినాము. తుకారాముని యూహాసరియైనది.

నిన్న యపజయము పొందిన బుద్ధిమంతుడు రాత్రి మరియొక సారి నీగది సందర్శించినాడు. ఆతడు సరిగా తుకారా మనుమా నించినటుల చేసినాడు. నీ మంచముమీద, కిటికీ కెదురుగా నీ కాళ్ళలాగున నున్న జోళ్ళలో రెండు తుపాకిగుండ్లు కన్నము లున్నవి. నీవక్కడ పరుండుటయే తటస్థించిన నీపాదము లీసరికి తూట్లుపడి మరమ్మతుకొరకు కాసుపత్రిలో పడియుండును" అన్నాడు.

ఫిరోజు యెగరోజుచు "ఏమి? చాల దారుణము కాని దీనినిబట్టి, అది డాక్టరు పర్వేపని కాదని తేలుచున్నది. గడచిన రాత్రి నే నిక్కడనున్నటుల డాక్టరునకు తెలియదుగదా! ఏమం దురు?" అన్నాడు.

రామసింగు "ఆహా! నిశ్చితముగా. కాని డాక్టరు నీకు వ్యతిరేకముగా నేటినుండి పనిప్రారంభించెదనని చెప్పెను. కావున మనము చాలమెలకువగా ప్రవర్తించవలయును. అతడు తెరచి యుంచిన కిటికీలోనుండి తుపాకి పేల్చునంతటి చంపు ప్రయత్నము చేయడు. నీవు రెండురోజులలో మాసీకి బయలుదేరవ లయును. అంతవరకు నీ విక్కడనే, యీ గోడలనే యుండవల యును వీధిగడపయైన దాటకూడదు. ఏమందువు? ఆలాగున చేయుదువా? నీగదినుండి నీకు కావలసిన వస్తువులు తుకారాము తెచ్చి యీయగలడు." అన్నాడు.

ఫిరోజు కొంచెము ముఖము చిట్లించి "ఆ! అది

చాలకష్టముగా నుండును. గుమ్మముకదలకుండ రెండురోజులూ యింటిలో పడియుండుట. అంతవర కవసరముండ దనుకొందును ఏమి?" అన్నాడు.

రామసింగు కచ్చితముగా "అవసర ముండునని నే నను కొందును. అందుచేతనే అబ్బాయి చెప్పినటుల చేయుము. మారు మాటచెప్పక నీకు కావలసిన దేదియో తుకారామునకు చెప్పుము. అతడు తప్పక తీసికొనివచ్చును. అత్యవసర మయినవి నలువుగా చేతిపెట్టిలో తీసికొని పోవీలుగనుండునవి మాత్రమే తీసికొనిపొమ్ము. స్వల్పముగాబట్టలు, ఒక మంచి కోటు, ఒక మంచి దళసరికంబళీ అంతటితో సరి. తరువాత నీకు పిస్తో లున్నదా? నీ వసలు పిస్తోలు ఉపయోగించగలవా?" అని అడి గినాడు.

"ఉహూ. ఊ" అని సమాధానపూర్వకముగా తలఅడ్డుగా ఊపినాడు.

"సరే అట్లయిన నీ వవసరమునకు మరియొకవిధమైన యాయుధము జాగ్రత్తపరచుకొనుట మంచిది. నీవు మంచికత్తి యొకటి వెంట నుంచుకొనుము. అది యుపయోగించుపద్ధతి నీకు తుకారాము నేర్పకలడు"

"ఓహో! అంతకన్ననా! కాఫీ పూర్తియయిన వెంటనే". అని తుకారాము కులాసాగా అంగీకారము తెలిపినాడు'

అతడు తరువాత "అయ్యా! తమ రేమిచేసికొనివచ్చితిరి? నిన్న" అని రామసింగు నడిగినాడు.

రామసింగు సాభిప్రాయముగా కనుబొమలు మీదకు లేవనెత్తినాడు.

అతడు సంగతి వెలిపుచ్చనిష్టములేక దాటవెట్టదలచుకొని "తప్పుత్రోవను పడి నా పనంతయు గంగకలిసిపోయినది. అయినను ప్రయత్న మింకను ముగించదలచుకొనలేదు. నే నిప్పుడే వెళ్లిపోవలయును. నే నీలోపున కాకపోయినను సాయంకాలపు భోజనమునకైనను తప్పకవచ్చితీరెదను. ఫిరోజు! నేనుచెప్పిన దంతయు మనసున నుంచుకొనుము. నీ కిదే కావలసినంత సురక్షితమైన ప్రదేశము. వెలుపలకు పోయిన యతివార్యమైన యాపద. ఆ! అందు పొరపాటెంతమాత్రము లేదు. ఈ పట్టణములోని పోలీసుశాఖయంతయు వచ్చికూడ నిన్ను కాపాడజాలదు. డాక్టరుబర్ట్వే యతిచురుకైనవాడు. అతి తెలివైనవాడు. నీ విప్పుడు ధరించిన దుస్తులే రేపుప్రయాణములో కూడ ధరించవలయును. నీ వేకోటు వేసికొందువు?" అని యడిగినాడు.

"ఆహా! రాత్రి నేను వచ్చినప్పుడు వేసికొనివచ్చినదే. అది చావడిలో నున్నది. మామూలురకపుసరుకే. అంత పెద్దరకపుది కాదు." అని ఫిరోజు సమాధానము చెప్పినాడు."

"అయితే మరియు మంచిది." అనుచు లేచినిలచి రా

మసింగు "నేను నిన్ను తుకారాము చేతులలో విడచిపోవుచున్నానసుమా" అన్నాడు.

అతడు గదివిడచి వెలుపలకు పోయి హాలులో క్షణకాల మాగి ఫిరోజక్కడవిడచిన కోటు చాలదీక్షగా పరిశీలించినాడు. తరువాత తలుపుమూసి వెడలిపోయినాడు.

ఫిరోజు దుస్తులవైపు తీక్షణగా చూచుకొనుచు "నేను యీబట్టలే ధరించవలయునా? ఏల ధరించవలయును? నే నీ దుస్తులుమార్చి, యెవరికిని తెలియకుండునటుల కొంచెము కృత్రిమపువేషము వేసికొనిన చాలబాగుండునని నాయభిప్రాయము" అన్నాడు.

"డాక్టరుబర్వే యిందు ప్రవేశించకపోయిన బాగుగనే-చాలబాగుగనే యుండును. కాని వాడు చాలయసాధ్యుడు. ని న్నొకసెకనులో పట్టివేయగలడు. అదికాక, యెవ రయినను పూర్తిగ మారిపోవుటకు చాలయనుభవము కావలయును. మనరామసింగుగా రందు మంచిసమర్థులు. నే నయినను అంత తీసిపోవువాడనుకాను. డాక్టరు కర్నాబర్వే మాత్రి మావిషయములో అద్భుతములు చూపగలడు. చాలమంది కొంచెము మెలకువగా కనిపట్టిచూచువారికి సులువుగా దొరకిపోవుదురు. మారువేషమునకు బట్టలుమార్చు, ముఖముమార్చిన చాలదు. ప్రవర్తనయంతయు మారవలయును. అతడు క్రొత్తరకముగ మాటలాడవలయును. క్రొత్తరకముగ నడువవలయును. క్రొత్త

రకముగ తినవలయును. ఆలోచించవలయును. మారువేషమున నుండి ప్రాతపద్ధతిప్రకారము ముక్కునలుపుకొనుచు దొరకిపోయిన నామిత్రు నొకనిని నే నెరుగుదును.”

“అయితే మనకు గట్టిబేరము తగులు నన్నమాటయే. కత్తి యేలాగున నుపయోగించవలయునో అది నాకు పూర్తిగ నేర్పుము. దాని యవసరము నాకు తప్పనటుల కనుపించుచున్నది.” అని ఫిరోజు గొణిగినాడు.

తరువాత మరి రెండు గంటలకాలము తుకారాము ఫిరోజునకు కత్తి త్రిప్పుసాధనములు ఎటులపట్టుటయు, ఎటులకొట్టుటయు, ఎటులకాసికొనుటయు చూపించి, ఒకకగ్రకత్తితో బాగుగ సాధకముచేయించినాడు.

“సెహబాస్! ప్రస్తుత మీ పూట కంతవరకు చాలును. తాళములిచ్చి నీకేమికావలయునో చెప్పితివా నేను నీబసదగ్గరకుపోయి యవన్నియు తీసికొనివత్తును. నేను వచ్చునంతవరకును నీవు కత్తి త్రిప్పుట బాగుగా సాధనముచేయవచ్చును.”

మరికొన్ని నిమిషములలో నతడు ఫిరోజునకు మరియు మరియు హెచ్చరిక చెప్పి, వీధిలోనికి పోవుచు నవుకరునుపిలచి “ఓయీ! వచ్చినాసరే నీవెవరిని లోనికి రానీయకూడదు. ఆ చిన్నవానిని జాగ్రత్తగా కనిపెట్టి యుండవలయును. అతడేమిచేసినను సరేకాని వీధిలోనికిమాత్రము పోనీయకూడదు. ఎవనిని

లోపలకురానీయకూడదు. ఎవనినికూడను తెలిసినదా? నీవు బాగుగ యెరిగినవానినైననుసరే" అన్నాడు తుకారాము.

"అయ్యా! తుకారాముగారు. ఇదంతాయెందుకోసమని" అని నవుకరు చాలకంగారుగా ప్రశ్నించినాడు.

"ఎందుకనియెదవా? ఆచిన్నవానిని పట్టుకొనుటకు చాలమంది కాసితిరుగుచున్నారు. డబ్బు సంపాదించునిమిత్తమతడు చేయనున్న పని పాడుచేయుటకు వానికాలో, చేయో, విరుగగొట్ట చూచుచున్నారు. బోధపడినదా యిప్పుడు? అందుచేత నీవు యజమాని వచ్చినను సరే బాగుగ స్థిరపరచుకొని మరియు లోనికిరానిమ్ము. తలుపు గడియవేసికొనియుంచు. ఇది చాల ప్రమాదకరమైన సంగతిసుమా ఏమనుకొన్నావో?"

"అయ్యా! నా గుండెలు దడదడలాడునటుల చేసితిరి. అయితేనేమి? ఆ చిన్నవానిదగ్గరకు చీమనయినను పోనీయను." అన్నాడు నవుకరు.

దానితో తుకారామునకు చాల ధైర్యము కలిగినది. నవుకరు తిక్కవానికి బాగుగా తెలియును. అతడు యిల్లువిడచి వెడలిపోయినాడు.

అతడా చుట్టుప్రక్కల కనుపించిన ప్రతివానిని చాల శ్రద్ధగా పరిశీలించిచూచినాడు. అనుమానమున కవకాశమైనగువాడొక్కడును కనుపించలేదు. కాని యామాత్రమున ప్రయోజనములేదు. డాక్టరుబర్వేయక్కడ వానివాని నొకనిని

కాపుంచిన యెడల వాడు సామాన్యులకంత సులువుగా నను మానముకలిగించు పద్ధతిలోనుండడు. వాడొక టపాబంట్రోతు లాగుననో, లేక పురపారిశుద్ధసంఘమువారి చెత్తబండితోలుచు నో, లేక అట్టిది మరియొకమారువేషముననో యుండును.

తుకారామొకబండిలో గమ్యస్థానముచేరి, తన్నెవరు వెన్నంటియుంచలేదని నలుప్రక్కల జాగ్రత్తగాచూచి, తృప్తి పడి చీడీలమీదనుండి పైకిపోయినాడు. ఆతడు నాటియుదయ మున రామసింగుతో కలసిపోయినపు డేలాగునన్నదో, ఆమేడ యిప్పుడుకూడ సరిగా నాలాగుననే యున్నది. కాని ఒకక్రొత్త రకపు సిగరెట్టు వాసనమాత్రము కనుపించినది. అదియంతయు స్వల్పకాలము క్రిందటనే విడివడిన పొగలాగున వాసనకొట్టు చున్నది.

నాటియుదయమున తానచ్చటకు పోయినప్పుడు అతడు కాని రామసింగుకాని సిగరెట్టు కాల్చియుండలేదని వానికి పూర్తిగా జ్ఞాపకమున్నది. అందుచేత సంగతి స్పష్టముగా కను పించుచున్నది. చాల స్వల్పకాలము క్రిందట నెవరో యొకరక్క డకు వచ్చి పోయియుండుట స్పష్టము.

క్రిందటి దినములాగుననే నాడుకూడ యన్యాయముగ కండ్లుమూసికొని యితరులచేతులలో పడకుండ మెలకువగలిగి యుండ నిశ్చయించుకొని, పిస్తోలు వెలుపలకు తీసి సర్వసిద్ధము గా నుంచుకొని, లోపలకుపోయి నలుప్రక్కలు శ్రద్ధగా పరిశీల

నచేసినాడు. అక్కడెవరును దాగొనియున్నటుల కనుపించలేదు. చివరకు కాల్చిపారవేసిన సిగరెట్టుకొసయయినను వానికక్కడ కనుపించలేదు.

"వాసనుపట్టి సిగరెట్టు మంచిరకము లోనిదిలాగున కనుపించును. వచ్చినవాడుకూడ అదేరకములోనివాడయి యుండును. ఎంతమాత్రమును, నిన్నవచ్చినవాడయి యుండడు. ఎవరయినను యెందుకొరకువచ్చెనో? నా కంటికి కనుపించునంతవరకును యిక్కడేదియు కదిపినటుల కనుపించదు. చివరకు మంచముమీంద సామానుకూడ యెక్కడిది దక్కడనే యున్నది. నేనిక్కడ యనవసరముగా కాలము వృధపుచ్చిన లాభములేదు. ఆ సంగతి మామయ్యగారికే విడచివేయువలయును. అది వారి పనికానినాదికాదు. నా కిది చచ్చినను బోధపడదు. ప్రయత్నించి యనవసరశ్రమ యేల తెచ్చిపెట్టుకొనవలయును." అని స్థిరపరచుకొన్నాడు.

అతడు తరువాత ఫిరోజుబట్టలుంచు సొరుగులబీరువా దగ్గరకుపోయి కొన్నికమీజులు, షరాయిలు, అరడజనుకాలర్లు, టైలు తీసి యొకచేతిపెట్టె (సూటుకేసు)లో కుక్కినాడు. తరువాత యొక కంబళీ, యొకటోపీ, కొన్నిజేబురుమాళ్ళు వగయిరా తీసినాడు.

అతడు తనలో "సర్వసాధారణముగా. మనుష్యమాత్రు

నకు కావలసినవివియేయనుకొందును. సరే నేనిక తిరుగుముఖ
ము పెట్టవచ్చును." అని అనుకున్నాడు.

అతడు తరువాత తలుపు వెలుపల గట్టిగాతాళమువేసి,
రామసింగు యింటివైపు బయలుదేరినాడు. అతడు యిల్లువిడ
చి సుమారొక గంటకన్న కొంచెమెక్కువ మాత్రమయినది.
అతడు యింటివైపుతిరుగునంతలో వీధిచివరనుండి యెవరో వా
నిని పిలిచినటుల వినుపించినది. అతడు వెనుకకుతిరిగి, వానిప్రా
తస్నేహితుడు యినస్పెక్టరు హార్కారిసింగును చూచినాడు.

ఇనస్పెక్టరు వానిని సమీపించి, కులాసగా తుకారాము
భుజముతట్టి "నే నిప్పుడు నిన్ను చూచుటకే వచ్చుచున్నాను.
ఆచిన్నవాడు యేలాగుననున్నాడు? రామసిం గెక్కడ? లోపల
నున్నాడా?" అని ప్రశ్నించినాడు.

"ఆ వేషము మాని నావెంట లోపలకురా యేదోవిధము
గా డాక్టరు కర్ణాబర్వేసంగతి, చిన్నవానిసంగతికూడ తీరుబ
డిగా విందువుగాని" అని తుకారాము వానినాహ్వానించినాడు.

వారు యింటికిపోవుసరికి వీధితలుపు గట్టిగామూసి లో
పల గడియవేసియున్నది. వారు తలుపుగొట్టిరి. నవుకరువచ్చి
తలుపుజాగ్రత్తగా కొంచెము తెరచి, వచ్చినవారు తనవారని
యు ప్రవేశపెట్టిన ప్రమాదములేదనియు పూర్తిగా ధృవపరచు
కొని కాని వారిని లోపలకు రానీయలేదు.

ఇనస్పెక్టరు లోపలప్రవేశించునంతలో నవుకరు "ఆహా!

నేను చెప్పితినికానా యిప్పుడే వచ్చెదరని? మీ రనవసరముగా నన్ననరానిమాటలన్నారు. మీ మాటలకు మీ రేపరితాపడ గలరు" అన్నాడు.

"ఏమి? నీవనునది నీకేమయిన బోధపడుచున్నదా? ని న్ను నేను మాట లెందుకన్నాను?" అని యినస్పెక్టరాశ్చర్య పడుచు నడిగినాడు.

నవుకరు చాలవికటముగా "అయ్యా! అధికారులు మీ రెన్నన్నను అనవచ్చును. తలుపుతీయనందులకుకదా యు దంతయును? సరే. కాసి యుడుదానికేమి?! మీ రెప్పుడదేరకము కదా అనవసరముగా తిట్టి......"అనుచున్నాడు.

ఇనస్పెక్టరునకు చాల కోపమువచ్చి "అనవసరముగా ఆర్చకు? ముందీసంగతి తేల్చు. నే నీవేళ యింతకు పూర్వమొక సారి యిచ్చటకు వచ్చితినసెదవా?"అని తీవ్రముగా నడిగినాడు.

నవుకరు కచ్చితముగా"అన్నిమాటలుచెప్పుటకు మీకు నోరేలాగున వచ్చినదో? అనరానిమాటలన్నియు నని, తిరిగి నాయెదుట లేదనుటకు మీకే సరిపోయినది. ఒకగంటకిందట తుకారాముగారు వెళ్ళినవెంటనే మీరువచ్చితిరికాదా? లోప లకు పోవుటకు వలను పడదని నేను చెప్పినపుడు, మీరు చిత్త మువచ్చినటుల తిట్టి వెళ్ళిపోయితిరికాదా! చాలుచాలు సిగ్గు" అన్నాడు.

నవుకరు చెప్పినంతవరకు వాస్తవమని నమ్మకముకలిగి,

యుక వాదనతో ప్రయోజనము లేదని యినస్పెక్టరు "నేను ఉదయమునుండి యొకపావుగంట క్రితమువరకు ఆఫీసులోనే యున్నాను. ఒక్కయడుగైన కదలలేదు. నే నిక్కడకువచ్చి యొక నెలరోజులుదగ్గరగానయినది. అబ్బాయి! ఆవచ్చినది నావేషమువేసికొనిన మఱియొకరై యుండురు. వానిని లోపలకు రానిచ్చితికావు నయమే. అంతవరకు అదృష్టవంతులమే. వాడు మంచియుద్దేశముతో వచ్చియుండడు. కాని నేను నిన్ను తిట్టితినని నొచ్చుకొనకు నిన్నంతయందముగా తిట్టినది నేను కాను"అని బోధపరచినాడు.

నవుకరు క్షమాపణపూర్వకముగా "తమరుపెద్దలు. అలాగున సెలవిచ్చుచున్నారు. ఇక నే నావిషయమై నోరెత్తను. క్షమించుడు. తుంటరులెవరో కొంపతీయుటకు ప్రయత్నించి యుదురు"అని పలుకుచు లోపలకు పోయినాడు.

"ఇదంతయు కర్ణాబర్వే పనై యుండును. అవునా? అతడెందుకొరకు వచ్చెనో లేక యెవనికోసము వచ్చెనో? వానికి కావలసినంత విలువకలదేదైన నిక్కడ నున్నదాయేమి?" అని యినస్పెక్టరడిగినాడు.

"ఆ! చిన్నవాడు మెహతాఫిరోజు. నీ కాసంగతి పూర్తిగా చెప్పుదును." అని తుకారాము క్రమముగా సంగతంతయు చెప్పి, వానిని లోపలకు తీసికొనిపోయి ఫిరోజును చూపించినాడు.

"మీానవుకరు కచ్చితముగా నీవు చెప్పిన ప్రకారము చేయుట చాల మంచిదయినది. లేకపోయిన నీసరికి కొంపమునిగియుండును. చిన్న "యింజెక్షను". ఒకటి రెండుచుక్కల విష ద్రావకముతో డాక్టరుమెల్లగావచ్చినతోవనే వెళ్ళియుండును. చిన్నవాడు స్మృతిలేక పడియుండును. తరువాత నీవువచ్చి తల తోక తెలియక తలకాయ బ్రద్దలుకొట్టుకొనుచుండుదువు. వాడు వైద్యములో యసాధ్యుడన్నసంగతి ప్రపంచమంతకును తెలియును" అన్నాడు ఇనస్పెక్టరు.

"వాని పేరు గర్భనిర్భేధకము గానన్నదే! నాకును కంగారు ప్రారంభించినది" అని ఫిరోజంగీకరించినాడు

"అదియే కావలసినది. అందుచేతనే నీవు కన్నులు తెరచుకొని, అతడు నీవెంటనుండు ప్రతినిమిషమును చాలజాగ్రత్తగా ప్రవర్తించవలయును. వానిని బంధించుటకు నేను చాలకాలమునుండి ప్రయత్నించుచున్నాను. చాల కష్టతరకార్యమని నా యనుభవమునకు బోధపడినది. సరే. శుక్రవారమురాత్రి యెన్నిగంటలకు బయలుదేరుదువు? ఆ! రాత్రి మెయిలుమీాదనా? సెహబాస్! ఆ సమయమునకు సరిగా నేను కూడనక్కడనుండెదను. నేను నీతో మాటలాడను కాని, ఆలాగున చేయుట మంచిదని నానమ్మకము. సరే నే నిక నిచ్చట నిలుపరాదు. చాల పనియున్నది." అనుచు యినస్పెక్టరు వెనుకకు తిరిగినాడు.

అతడు వెళ్ళిపోయినాడు. ఫిరోజునకు కంగారుపుట్టుట

కదియే మొదటిసారి. అది వరకొకసారి వానిగదిలో జరిగిన తుంటరి ప్రయత్నమువంటి ప్రయత్నముల నతడు లక్ష్యము చేయడు కాని, ఇనస్పెక్టరుచెప్పిన విషదావికము, ఇంజెక్షను" లమాట వాని నాపాదమస్తకము వణకునటుల చేసినది. ఈ కంగారున వాని కాక లంతగా కనుపించలేదు. తరువాతకొంచె మునేపు తుకారాముతో కత్తిసాము సాధకముచేయుచు నతడు వానితో "నీ డాక్టరునా కీ సారి కనుపించియు కనుపించుటలో నీ కత్తి వాని గొంతులో దూర్చెదను. వాని సమాధానమున కైన నాలోచించను" అన్నాడు.

తుకారాము నవ్వుచు "చాలమంచిదే కాని పొరపాటు మాత్రము పడకుసుమా. నీవు చూచినను వానిని గురితించగ లిగి యుండవులే" అని పలికి యతడు ప్రక్కకు తిరిగి "ఆహా! ఇదిగో రామసింగుగారు వచ్చినారు. రా త్వరగా పోవుదము" అన్నాడు.

రామసింగు చేత నొక కొత్తసూటుకేసు పట్టుకొని లో పల ప్రవేశించి, అది బల్లమీాద నుంచి ఫిరోజుతో "నీ బట్టలు దీనిలో సరుసుకొనుము. పాత దిక్కడ వదలివేయుము. ఈ యేర్పాటు చేయుటకు వేరుకారణమున్నది. నీ కది త్వరలోనే తెలియగలదు. తుకారాము! సంగతేమి? నీ ముఖములోనేదో కంగారు కనుపించుచున్నది" అని తాజుగా నడిగినాడు.

తుకారాము జరిగిన దంతయు పూసగుచ్చినటుల చె

ప్పినాడు. ఈ లోపున ఫిరోజు క్రొత్తపెట్టి లోపలకు తీసికొని పోయి తుకారాము పాతపెట్టిలో తెచ్చిన బట్టలన్నియు క్రొత్త పెట్టిలో సరిది, తొడుగుకొనిన దుస్తులు మార్చుకొన ప్రారంభించినాడు

తుకారాము ఇనస్పెక్టరునకు నవుకరునకు జరిగిన సంవాదము నవ్వుచు చెప్పి తరువాత చాలతీవ్రముగా "అదికాక ఉదయమున మనము వచ్చివేసిన తరువాత ఫిరోజు గదిదగ్గర కెవరో వెళ్లినటుల కనుపించినది. సిగరెట్టుపొగనుంచి నా కనుమానము కలిగినది." అన్నాడు.

"మంచిసంగతే. అది ఏమియు కంగారు చేయలేదని నమ్మకమేనా నీకు? మనము చాల మెలకువగా ప్రవర్తించవలయునని నీకును తెలియును. డాక్టరు దేనికయినను వెనుతీయుడు. నీవు తీసికొనివచ్చిన వస్తువులు నే నొకసారి చూచిన మంచిదనుకొందును. అవును తప్పక చూచెదను. ఏదియును మనకు చెప్పి రాదుకదా?" అని రామసింగు సాభిప్రాయముగా పలికినాడు.

"వచ్చునదేమి?" అని తుకారా మడుగుసంతలో రామసింగు ఫిరోజున్న గదితలుపు గెంటి తెరచినాడు. అప్పటికి తెల్లనికమీజు వేసికొని ఒకచేత "కాలరు"ను రెండవచేత "టై"యును పట్టుకొని కంగారుపడుచున్న ఫిరోజును చూచినాడు.

రామసింగు సంగతి కనిపెట్టి తొందరగా "ఆ! ఆ! క్షణ

మాగు నీవస్తువులు వింతగగాని క్రొత్తగగాని కనుపించుచున్న వా” అని అడిగినాడు.

“ ఉహు ! ఊ ! అలాగున కనుపించుటలేదు. కాని నాకేమియు బోధపడదు. ఈ “షై” విరుద్ధముగానున్నది. నే నిది యిదివరకు కొంతకాల ముపయోగించి చమురుడాగులయి నదని వాడుట మానివేసినాను. కాని యిప్పుడు చూచిన, దాని నా డాగులెంతమాత్రమును కనుపించవు. అదికాక, ఆ కాలర్లు కూడ చాల తెల్లగానున్నవి. మా చాకలి యింతశుభ్రముగా నెన్నడును ఉతకలేదు” అని ఫిరోజువ్యక్తపరచినాడు.

“ఆహా!” అని రామసింగు నొణిగి వానిచేతిలోని కాలర్లు షైలు యందుకొన్నాడు.

రామసింగు జేబులోని భూతద్దము వెలుపలకు వచ్చినది. ఆతడు దాని సహాయమున కాలరు కాజాలు పరిశీలించి కాలరు శ్రద్ధగా వాసనచూచినాడు. సాభిప్రాయముగా తలయూడించి “ఈ కాల రిదివరలో యుపయోగములోనున్న కాలరు కాదు. ఒక్కసారి యుపయోగించినను దాని కాజాలు కొంచెము నలిగి యుండును. అది కేవలము క్రొత్తది. సరే. మిగతవి కూడ చూడనిమ్ము” అని ఆతడు మిగత్లవికూడ చాలశ్రద్ధగా పరిశీ లించి “నీవీ మధ్యక్రొత్తవేవయిన కొన్నావా? ఇవన్నియుక్రొత్త వేలెమ్ము” అన్నాడు.

“నేను చాలకాలమునుండి యొక్కకాలరయినను కొన లేదు. నావి చాలవరకు నలిగినవే నని నాగట్టినమ్మకము.” అని ఫిరోజు సమాధానము చెప్పినాడు.

"అయిన నెవరో ధర్మాత్ముడు నీకొట్టుదగ్గర సిగరెట్టు కాల్చిన బుద్ధిమంతుడు—నీ కివి బహూకరించినాడు. అయినప్పటికిని యీ "క్లై"లన్నియు క్రొత్తవి మాత్రము కావు."

"ఉ! హు! ఊ! అంతవరకు నాకును నమ్మకమే. నా క్లై మీద మరకలు యేలాగున మాయమైనవా యని నాకం గారు."

అంతట రామసింగు గంభీరముగా "సరిగా అదే! నేను దానికి త్వరలోనే సముజాయిషీ చెప్పగల ననుకొందును. ఈ డాక్టరు చాల చురుకుగా పనిచేయు రకములోనివాడు. మంచి పేరుపొందిన రసవాదశాస్త్రజ్ఞుడు. అదికాక, అతడు వాని విల్లున కొక్కనారితో తృప్తిపడువాడు కాడు. అధమ మరడజ నయి నను సమకూర్చుకొని యుంచును. తుకారాము! నీవంతవరకును నీ కాలరొకటి వానికి తగిలించుము. నే నీ లోపున దీనిసంగతి పరిశీలించి వచ్చెదను" అన్నాడు.

అని పలుకుచు నతడా "కాలర్లు" "క్లైలు" అన్నియు వేరువేరుగ మాత్రము పోగుచేసికొని ఒక గదిలోనికి తీసికొని పోయినాడు. ఆ గదియె రామసింగునకు విషద్రావకములు పరిశీలన చేయుటకును, తుకారాము ఫొటోగ్రాఫుపనిచేయు చీకటి గదిగను ఉపయోగపడును. అక్కడనే వరుసబల్లలపైన, వాని కందుకొరకు కావలసిన యితర ద్రావకములును, గాజుగొట్టములు నగయిరాలును సిద్ధముగానుండును.

రామసింగు తలుపువేసినాడు. తుకారామును. ఫిరోజును

వెర్రిముఖములు వేసికొని ఒకరినొకరు చూచుకొనుచు వెలు వల మిగిలినారు.

ఫిరోజు ఆశ్చర్యము వెలిబుచ్చుచు "ఆయన యేమిచేయును? వాని యభిప్రాయమేమి? కాలరుమీద విషద్రావకముగాని, విషకీటకములు గాని యుంచుట సంభవమా? రామసింగుగారి యనుమాన మదియే ననుకొందును?" అని కంగారుగా నడిగినాడు.

"నాకు తెలియదు. సంగ తేమియో యాయన యిప్పుడే వచ్చి చెప్పగలడు. నే నీ లోపున నీ కొక కాలరు తెచ్చియిచ్చెదను. మనమిరువుర మొక్కచోట నుండుట చాలమంచిదయినది. మా యజమాని సందేహించుట మరియు మంచిది." అని తుకారాము నవ్వుచు సమాధానము చెప్పినాడు.

ఫిరోజు సరదుకొనులోపున రామసింగు తన పని పూర్తిచేసికొని కాలరు "టై" చెరియొకచేత పట్టుకొని వెలుపలకు వచ్చినాడు.

"తుకారాము! మంచిబలమైన దారము నొకటి తీసికొనిరా! చిన్నతమాషాచేయుదము. ఫిరోజు! నీవు కూడ నావసారలోనికి డాక్టరుగారి చమత్కృతి కొంచె మానందింతువుగాని "అని రామసింగాహ్వానించినాడు.

తుకారాము త్వరలో కావలసిన దారము తీసికొని వచ్చినాడు. వారందరు దొడ్డివసారలోనికి పోయినారు. రామసింగా కాలర్లలోని దొకటి, ఒకస్తంభమొదకు తగిలించి రెండు కొసలును ఒక సూదితో అంటవేసి దారపుచుట్టును, బలమైన

దారము కట్టినాడు. తరువాత ఒక టై తీసి దాని రెండు కొసలను రెండుదారపు ముక్కలుకట్టి, ఆ టై, కంఠపీక కున్న కాలరులోదూర్చి, టై చివరకున్న దారము కొసలు చేత పట్టుకొని కొంచెము దూరముగా నిలుచున్నాడు.

ఆతడు బడిపిల్లలకు అనుభవదృష్టాంతమును చూపు ఉపాధ్యాయుని లాగున "అయ్యలారా! మానవహృదయ మాచరించసిద్ధపడని ఘోర మేదియు నుండదు. వాని మేధస్సు యెంత మొండి యాలోచనకైనను సాహసించును. ఆ రెండులక్షణములను మనస్నేహితుడు డాక్టరులో కలిసియున్నవని నే నిప్పుడే ఋజువు చేయబోవుచున్నాను.

"ఫిరోజు! ఈ కంఠపీక నీ మెడయనుకొనుము. కాలరు వేసికొనునపుడు నీ వేమిచేయుదువు? మొదట నీ మెడకు కాలరు తగిలించి బిగించుదువు. తరువాత మామూలుగా దానిపైన టై తగిలించుదువు. కాని సర్వసాధారణముగా టై కట్టుకొనునపుడు ప్రతివాడును యేమిచేయును? టై వెనుకకు, ముందుకు జరిపి సరిపుచ్చుకొనును. కాదామరి? కాని నీవట్టి ప్రయత్నము చేయుటలో యేమి సంభవించియుండునో కొంచెము కనిపట్టి చూచుచుండుము."

అనుచు నతడు చేతిలోని దారములు ముందొకటియు తరువాత మరియొకటియు కొంచెముగా కాలరుచుట్టును ముందునకు వెనుకకు లాగినాడు. హఠాత్తుగా చిటపటధ్వనితో మంట బయలుదేరినది. 'టై" "కాలరు" రెండును యంటుకొని భయంకరముగా మండి క్షణములో బూడిదయై క్రిందపడినవి.

ఫిరోజు ముఖము మాడిపోయినది. తుకారాము నిశ్చేష్టుడయినాడు. నిశ్చలముగా నిలచియున్నది రామసింగొక్కడే.

ఆతడు వ్యంగ్యముగా నవ్వుచు "సూక్ష్మబుద్ధి కాదా యిది? అవును. ఇది డాక్టరు బర్వేగారి సామాన్య రక్కసికృత్యములలో నొకటి. నీవు తెలియక ఆ కాలియునకు జై తగిలించుకొనుచున్నవు. ఆ రాపాడుటలో ముందు బాటలుదేని "జై" "కాలురు" రెండును అంటుకొనును. నీ మోకచ్చులను ప్రమాదకముగా వాతవశీ గాయము కలుగును. దానితో నీవు కొన్ని మాసములవరకును ప్రమాదకమునకు పీడుగమునకు స్థితిలో యుందువు" అని వ్యక్తపరచినాడు.

ఫిరోజు చాలతీవ్రముగా "ఆహా! ఇది చాల-చాల-షూకరము ఇటువంటి యొకని స్నేహంలో నాకు కొంచెము నానవతగలుమున్నది. వాని తల చెక్కలుగొట్టినగాని నాకు మంట తగ్గదు. కాని అయ్యో! తమకు దీనినిగూర్చి అసలు అనుమాన మేలాగున గలిగినది?" అని అడిగినాడు.

"నీ బసదగ్గర కెవరో వచ్చియుండిరని తుకారాము చెప్పిన సంగతితో ప్రారంభమయినది. అక్కడనుండి యేమియు పోలేదు. డాక్టరు బర్వే యెంత రాత్రి ముందు అనవసర ప్రయత్నములు చేయువాడు కాడు. అంతవరకును నాకు బాగుగా తెలియును. నీకు త్వరలో జబ్బుచేసి ప్రమాణము చెడగొట్టుటకేమయిన సంటుజాతి కీటకములను నీవు తీసికొనిపోవు వస్తువుల వేటిమీదనయినను వేసియుండు నని సందేహించితిని. అతడు డాక్టరు కనుక నట్టిది వానికి సులువే. అందుచేత నా యనుమా

నము బలపడినది. అదికాక స్వల్పప్రమాదము కలిగించు, వా
సనలేని ద్రావకములు చాలగనున్నవి. అందు స్వల్పరాపిడితో
మందునవెన్నియున్నవో మనకన్న వానికే యెక్కువ తెలియు
ను. నా యనుమానమున కాధారమైన ద్రావకమునకు, ప్ర
మాదముకలిగించు గుణముతోపాటు మరకలతొలగించి శుభ్ర
పరచు శక్తి కూడ నున్నది. అందుచేత నా యనుమానము
మరియు బలపడి నన్ను పనికి తొందరపెట్టినది. తరువాత సంగ
తి కావలసినంత లోకువయే, కొంచెము దూరముగా నుందు
ము" అన్నాడు.

రామసింగు తరువాత నా కాలర్లు పైలు, అన్నియు
క్రింద పడవేసి యా కరకు రాతిచప్టామీద నొక కర్రతో వెను
కకు ముందుకు యీడ్చినాడు. అవన్నియు చిటపటధ్వనితో
యొక్కసారిగా యంటుకొని భగ్గుమని మండి వెలిగినవి.

తుకారాము కులాసగా "సీతాకాలమునకు సరివచ్చు
మంచి మెడదుస్తులు, చలియుండదెప్పటికి కూడను. సరే మంచి
సంగతే. నే నిపుడు బజారునకుపోయి నీకు క్రొత్త సామాను
తీసికొనిరావలయు నన్నమాట. మంచి యుద్యోగమే. ఆబుద్ధి
మంతుడు డాక్టరుగాని, వాని తాలూకు మరియొకరు గాని యీ
చుట్టుపక్కల కాచియుండి నావెంటపడి, నేనీసామానులు తిరి
గి బజారులో కొనుట చూచితిరా, వారి యీ ప్రయత్నము
కూడ గంగకలిసి పోయినదని తెలిసికొందురు. సరే, అతడయి
నను సాధారణముగా విడచువాడు కా డనియును మనము

నిర్లక్ష్యముగా చూడవలసినవాడు కాడనియును నీ కిప్పుడు పూర్తిగాబోధపడినది. అవునా?" అన్నాడు.

ఫిరోజు నఖశిఖపర్యంతరము గడగడ వణకుచు "ఆహా! అతడొక కాళరక్కసుడు" అనుచు కత్తిసాము యలవాటునకై లోపలకు పోయినాడు.

---

౬

నాడు శుక్రవారము సాయంత్రము. మహాత్మాఫిరోజు మరియొకగంటలో ప్రయాణము కావలయును. డాక్టరుబర్వే దయదలచి విడిచిపెట్టిన తప్ప నాప్రయాణము చాల ప్రమాదకరమైనదే. అది యీలాగుననే కనుపించును. పరిశోధకుడు రామసింగును, వానియనుచరుడు తుకారామును, వానితో కలిసి ఫిరోజును వసారాలో కూరుచున్నారు.

రామసింగు "నీవు సరిగానేను చెప్పినటుల చేయవలయును. అదిమాత్రము మనసున నుంచుకొనుము. నీవు సరిగా, ఏడు నలువదియయిదు నిముషములకు మన గుమ్మముదగ్గర నిలచు మోటారులో యెక్కవలయును. ఆ బండివాడు వాని కోటుబొత్తాము కన్నములో ఒకటి రెండు తెల్లని గులాబిపువ్వులు తగిలించుకొనును. రయిలుస్టేషను సమీపించునంతలో నీకు మరియొక డెదురువచ్చును. అతడు మహామ్మదీయుడు--చామనఛాయ, పిల్లిగడ్డము, సన్ననిబుగ్గమీసములు, పొడుగుటోపీ. వాని భుజమున యెర్రరుమాలును, మెడమచేతి

లో చిన్న కొరడాయును ఉంచును. అతడు:—

"చాలఘోరము" అని పలికి నిన్ను రయిలుబండి దగ్గరకు తీసికొనిపోవును. అక్కడ నీ కేది కనుపించినను యాశ్చర్యమును వెల్లడిపరచకుము. ఎవరితోడను మాటలాడకుము. 'కళ్యాణిని' చేరిన వెంటనే నీ తోడిబాటసారులతో కలిసి ముందునకు సాగిపొమ్ము. 'ధారా' దగ్గర తిరిగి యామహమ్మదీయుడే వచ్చి నిన్ను బాడిదగ్గరకు తీసికొనిపోవును. అంతవరకు నీ వెంటవచ్చినవారలే యింకను నీతో కలిసి మాహీవరకు వచ్చెదరు. మీ రందరు కలిసియున్నంతవరకును మీ కేవిధమైన ప్రమాదమును సంభవించదు. గ్రహచారవశమున మెనయినను యెప్పుడయినను నీ మీద కలిగుపడవచ్చిన నీ వీ పుస్తకముపయోగించుము అని చెప్పినాడు.

రామసింగు చిన్నవానిచేతికి గట్టియట్టలతో 'బైండు' చేసిన పుస్తకము లాగునే కనుపించునట్టి దొకటి యిచ్చి "నీ మీద నెవరయినను కలియపడినప్పుడు కాని నీ విది యుపయోగించకూడదు. తెలిసినదా! అంతవరకు వచ్చినప్పుడు మాత్రము చాల లాఘవముగా నా ప్రక్కనున్న మర నొక్కి, యా పెట్టె నీ ప్రతికక్షిముఖముమీద విసరికొట్టుము. ఈ లోపున మాత్రి మది యెలాగున నున్నదో యని యైన ప్రయత్నించి చూడకుము. ఈ ప్రయాణములో నీకు పదునొకండుగురు స్నేహితులుందురు, అది బాగుగ జ్ఞాపక ముంచుకొనుము. నీవు మాటలాడవలసిన యవసరము వచ్చిన చాల మెల్లగా, గుసగుసగా మాటలాడవలయును. ఆభరణములపేటిక యడంగున నందజేసి

న తరువాత నయికను యిల్లుచేరువరకు నీవు తక్కువ ప్రమాదావస్థలో నుండవని మాత్రము మనసున నుంచుకొనుము. నేనంతకుపూర్వము చెప్పిన నీ తోడిబాటసారులు నీతోపాటు యింటికి తిరిగివచ్చెదరు. అంతవరకు మీరందరును కలసియే యుందురు. కాని ఒకరితో నొకరు మాత్రము మాటలాడ కూడదు. అది ముఖ్యమైనసంగతి ఇదిగో! ఇదియే యాభరణముల పేటిక,"

అతడు మహాతాఫిరోజు చేతికొక చిన్నతోలుపెట్టె యిచ్చినాడు. అతడును, ఆపెట్టె కోటులోపలిజేబులో దూర్చినాడు.

"అయితే మీరు నన్ను మహమ్మదీయునితోను, లెక్కకు మీరిన బాటసారులతోను కలిపి యీ వ్యాపార మంతయు చేర్చి యొక పెద్దయూరేగింపుచేయుచున్నా రన్నమాట? ఇంతవర కనవసరముకాదా?" అన్నా డతడు.

"అబ్బాయి! ఈ వ్యాపారములో జయము పొందిన వారికే యపరిమితమైన డబ్బు వచ్చుననియును, ఆ డబ్బు సంగ్రహించుటకై బుద్ధిమంతుడు, స్వజాతి ప్రస్తుతపు నేరప్రపంచక మంతలోను యెక్కువ ప్రఖ్యాతిగల డాక్టరుబర్వేని నియోగించినాడనియును, నీవు మరచియుందువు. ఇన్ని తుంటరిప్రయత్నముల తరువాత నన్యాయముగా సంగ్రహించిన యీ ధనము వాని చేతులలో యెక్కువ కాలముండదులే. ఆ విషయము డాక్టరే చక్కబెట్టుకొనగలడు. కాని నీ వపజయము పొందుట నా కిష్టములేదు. అదికాక యీ వ్యాపారము డాక్టరునకును,

నాకును పడినది. నే సపజయముపొందుట నా కెంతమాత్రము పనికిరాదు. అందుచేత నీవు సరిగా నే నేలాగున చెప్పిన నాలాగున చేయవలయును. తప్పదు. ఇదిగో నీ వాచీ, నా వాచీతో సరిగా దిద్దు. సెహబాస్! సరిగా యేడు నలువదినాలుగు నిమిషములకు నీ వీగది విడిచి వీధిలోనికిపోమ్ము. అక్కడ బండిలో నెక్కుము. నీ వంతవరకును గుమ్మము తెరువవలదు. కిటికీదగ్గరకైన పోవలదు. సరే నేను వెళ్ళెదను. తుకారామును నేనును అత్యవసరముగా చేయవలసిన పనియొకటున్నది. నీకు మేలు కలుగుగాక" అన్నాడు.

ఫీరోజు నమ్రతగా "నన్ను సాగనంపి మరిపోవుదురను కొన్నాను. అయినను మీ రింతవరకు చేసినదేచాలును, సహస్రవందనములు. నే నే తంటాలుపడియెదను లెండు. ప్రస్తుతము సెలవు. మనము తిరిగి కలిసికొనువర కివే నమస్కారములు" అన్నాడు.

తరువాత రామసింగును, తుకారామును వెళ్ళిపోయినారు. వెనుక తలుపు మూసికొని పోయినది. ఫిరో జొక్కడు మాత్రము మిగిలినాడు. నిజము చెప్పవలసివచ్చిన వాని మనసు చాల తహతహ లాడజొచ్చినది.

ఆతడు సుడిగుండములో పడి గిర్రున తిరుగుచున్న యొక గడ్డిపోచలాగున నున్నటుల వాని యంతట వానికే కనుపించినది. డాక్టరుబర్వేతో వాని బుర్ర నిండిపోయినది. కాలరుకై కథ! ఆతడంతకన్న ఘోరమయిన వేవియయినను చేయగలడని వానికి బెదురుపుట్టినది.

ఫిరోజు స్థిమితముగా "నేను రామసింగు లాగున కాని, తుకారాము లాగున కాని తెలివితేటలు కలవాడనై యుంటినా, యీ మొండిపీనుగునకు సులువుగా కంట కారముకొట్ట గలను. కాని, నాకు కత్తి మాత్రమొకటున్నది. ఆ తమాషా పుస్తక మేదియో అది యొకటియున్నది. అదికాక నావెంట వచ్చుటకు రామసింగు తయారుచేసిన పటాలమొకటి యున్నది. కాని వారందరు కట్ట కట్టుకొని యైనను నన్నొక బాంబునుండి గాని, తుపాకి గుండునుండిగాని సంరక్షించజాలరుకదా!" అని అనుకున్నాడు.

వెలుపల పదధ్వని వినుపించినది. అతడు చటేలున లేచినాడు. కాని, రామసింగు వాక్యములు స్ఫురణకు వచ్చుటచే తిరిగి కూరుచున్నాడు. వెలుపలనుండి మందమై యస్పష్టముగానున్న గుడగుడధ్వని వినుపించినది. అతడు గడియారమువైపుచూచినాడు. అప్పుడు యేడు యిరువదినాలుగు నిమిషములు మాత్రమయినది. ఇంకను యిరువది నిమిషములు కనిపెట్టుకొని యుండవలయును. చాలపదముల ధ్వని, మితిమీరిన గుడగుడ శబ్దమును. వెలుపల నేమి జరుగుచున్నదో? అతడు తుకారామును మాట గురుతించి నటుల తలంచినాడు. కాని వాని కంత వరకును నమ్మకముచాలదు.

తరువాత వెలుపలి గుడగుడధ్వని చాలసేపటివరకు సాగినది. ఫిరోజు యేమియు పాలుపోవక అల్లాడిపోయినాడు. వానికి మర్మమనిన పరమ అసహ్యము. అత డెప్పుడు నవలలు చదివినను అందలి నాయకునకు గాని, నాయకికి కాని, యేమిసం

భవించినదో తెలిసికొనుటకై మధ్య ప్రకరణములలోని కథ తెలిసికొనకుండగనే చివరపుటలు తిరుగవేసి చూచుట యుల వాటు. రామసింగు యెడల వాని కున్న గౌరవము విశ్వాసమే అత డచ్చటనుండి కదలకుండ కూరుచుండునటుల చేసినవి.

ఏడుగంటల ముప్పదియయిదు నిమిషములు చివరకు. వెలుపలి ధ్వని యంతరించినది. కాని యప్పు డొక మోటారు వచ్చి గుమ్మముదగ్గర నాగినది. వీధితలుపు తెరచుకొని మూసికొనినది. అతడు లేచి, గడియారము వైపు చూచి, ఒక యడుగు ముందునకు వేసినాడు. ఉహు! ఊ! వల్లకాదు ఎంతమూర్ఖము తొందర పడకూడదు సరిగా వేళకు. ఆహా అదియేమి? మరియొక బండి. వీధి తలుపు మరియొకసారి తెరచుకొని కొంచెము చప్పుడుతో మరియొకసారి మూసికొనినది. ఆలాగుననే మరియొకసారి, మరియొకసారి

కిటికీలోనుండి వెలుపల కొకసారి తొంగి చూడవలయునని వాని కపరిమితమైన యాతురత కలిగినది. కాని సందేహించి సంహరించుకొనగలిగినాడు. తరువాత యొకటి తరువాత యొకటిగా మరికొన్ని మోటార్లు వచ్చి నిలచినవి. తిరిగి వెడలి పోయినవి. లోపల వాని యూహ పోయినంతవర కది యొక ప్రశస్తమయిన యూరేగింపు. ఏడుగంటల నలువదిమూడు నిమిషము లయినది. అతడు చిన్నపెట్టె చేత పట్టుకొని సిద్ధపడినాడు. వీధి తలుపు మరియొకసారి చప్పుడయినది. వాని యూపహాకు వాని గడియారములోని నిమిషముల ముల్లు కునికిపాట్లు పడుచు పాకుచున్నటుల కనుపించినది. ఏడుగంటల నలువది

నాలుగు నిమిషములు. అతడు వెలుపలకు పోయి క్రిందకు చీడీలు దిగుచున్నాడు. అదివర కతడు గుసగుసలు వినినట్టున్నను కనుచూపుమేర వాని కెవరును కనపించలేదు. అతడు సరిగా వీధితలుపు తెరచునప్పటి కక్కడ కొక మోటారు వచ్చి యాగినది. బండివాని కోటునకు తెల్లని గులాబిపూవులున్నవి. ఫిరోజు వసారా దాటి, చీడీలు దిగి బండిలో దూరినాడు. బండి తత్‌క్షణమే బయలుదేరినది.

వాని ముందు చాల మోటార్లు పోవుచున్నవి. భావోద్రేక మాపుకొనజాలక చివర కతడు కిటికీలోనుండి వెనుకకు తిరిగి వెలుపలకు తొంగిచూచినాడు. రామసింగు గుమ్మము దగ్గర మరియొకబండి అప్పుడే వచ్చి నిలచినటుల కనుపించినది. వెంటనే తలుపుతెరచుకొని యెవరో బండిలో ప్రవేశించినటుల కూడ కనపించినది. అంతలో నతడు పోవుచున్నబండి మలుపుతిరిగినందున వానికి మరేమియు కనపించలేదు. కాని వెనుకనున్న బండి మాత్రము వానిని త్వరలోనే సమీపించుచున్నది.

గూఢచారి యినస్పెక్టరు హార్కారసింగు కళేబరము పెద్దదయినను నాటి సాయంకాలము చాల కదలికగా నున్నాడు. డాక్టరుబర్వే రక్కసికృత్యములు వాని కదివరకే చాల యనుభవము. అందుచేత వానిని బంధించుట గాని చివరకు వాని నొకసారి చూచుట గాని చాల కష్టతర కార్యమని యతడు పూర్తిగా యెరుగును. అయినను నాడు ఫిరోజు వెంబడి తా ప్రయాణము చేయనున్న రయిలులో మాత్రము డాక్టరు

బర్వే యేదో యొక రూపమున తప్పక ప్రయాణము చేయునని వాని గట్టినమ్మకము.

అది కాక ఫిరోజు రయిలులో యెంతమాత్రము బయలుదేర డనియును, ఈ నటన ఆడంబరము, ఊరేగింపు, అంతయు పూర్తిగావించి ప్రజలను మోసగించి పత్తేదారు రామసింగు వాని నే మారుతోత్రోవనో గమ్యస్థానము చేర్చు ననియును హార్కారసింగుని గట్టి నమ్మకము.

"అయితే అంతకన్నను గడుసుపిండగ డాక్టరుబర్వే యా సంగతి కనిపెట్టి రామసింగు ప్రయత్నముల కన్నిటి కాటంకములు కలుగచేయకలడు. అప్పుడు రామసిం గేమిచేయునో" అని యనుకొనుచు యినస్పెక్టరు, హార్కారసింగు రయిలుస్టేషను చేరువ నొక మూల కారుచీకటిలో కండ్లుతెరచుకొని నక్కి కూరుచున్నాడు.

లోపల చాలచోట్ల మంచినమ్మకమైన వానిమనుష్యుల నేర్పాటుచేసినాడు. స్టేషను యావరణలో చాలచోట్ల మంచి నమ్మకమైన వాని స్వంతమనుష్యులను కొందర నేర్పాటు చేసినాడు. వారిలో ప్రతివానికిని, మెహతాఫిరోజు స్వరూపమును వాలకమును డాక్టరుబర్వే యాఖరుసారి కనుపించిన వేషమును తెలియబరచినాడు. బర్వే వాని వేష మీసరికే మార్చియుండునని యందరకును తెలిసిన సంగతే. ఏది యేభాగున నున్నను ఫిరోజునకు వాని ప్రయాణములోని ప్రారంభదశయందే యాపదయును రాకూడదు. ఏలనన యిరువురు యనుచరులు కొంతవరకు వాని వెంట పోవచ్చునని వీలులో వ్రాసియున్నది.

కాల చక్రి మెప్పటిలాగున గడిచి పోవుచున్నది. హ ర్కారసింగు గడియారమువైపు చూచినాడు. రయిలు మరి పదిహేను నిమిషములలో బయలుదేరును. అంతవరకు రామ సింగు జాడగాని, తుకారాము జాడగాని యెచ్చటను కనుపించ దు. ఫిరోజు జాడసలే లేదు.

"వా రా ఛరత్రివానిని మోటారుమీద పంపు నేర్పా టు చేసిరేమో! లేక మరియొక......"

అక్కడనే వాని మాట శాటంకము కలిగించుచు మో టా రొక టక్కడ నాగినది. క్రొత్త చేతిపెట్టొకటి చేతపట్టుకొ ని చిన్నవాడొక డా బండిలోనుండి దిగినాడు. అతడు యూదా కోటు తొడుగుకొనినాడు. వాని తలమీద ముక్కుపొడుము రంగు బొచ్చుటోపీ యున్నది. హర్కారసింగుగురుతించినాడు. అతడు మెహతాఫిరోజు.సందేహములేదు.

నటకుని లాగున కనుపించు నొకడు చామనచాయ శరీరముమీద నల్లని కోటు నల్లనిటోపీ, పిల్లిగడ్డము సన్ననిబుగ్గ మీసములు—చేత కొరడా త్రిప్పుకొనుచు ముందునకు వచ్చి నాడు. మందస్వరమున పలికిన యొకటి రెండుమాటలు తప్ప వేరు యితర సంభాషణ యేదియు లేకుండగనే అతడు వచ్చిన యాఫిరోజును రయిలుదగ్గరకు తీసికొనిపోయినాడు. మరియొక ముప్పది సెకనులలో తిరిగి వెనుకకు వచ్చినాడు. అప్పుడే మరి యొక కా రక్కడకు వచ్చినిలచినది. అందునుండి మరియొక పడుచువాడు వెలుపలకు వచ్చినాడు.

హర్కారసింగు త్రుళ్ళిపడినాడు. కన్నులు గట్టిగాతుడు

చుకొన్నాడు. అతడు మెలకువగా నున్నాడా? లేక కలగనుచు న్నాడా? ఆ రెండవబండిలో దిగి చేత చిన్నచేతిపెట్టె పట్టుకొని పోవుచున్న యీ చిన్నవాడు నిజముగా మెహతాఫిరోజే!

చేత కొరడాయున్న యీ మానవుడు, సరిగా యదివర కలాగుననే ప్రవర్తించి, వానిని రయిలుదగ్గరకు తీసికొనిపోయి మూడవబండి యొక్కడకు వచ్చియాగి యక్కడ మూడవఫిరో జును దింపునప్పటి కక్కడ చేరినాడు. తరువాత నాలుగవ బం డి. ఆయిదవది. ఆరవది. ఆలాగున హార్కారసిం గొక డజను లెక్కపెట్టినాడు. డజనుబండ్లును! డజను మెహతాఫిరోజులును!

వాని కన్నులు చిరుతలు క్రిమ్మినవి. అతడు పొంగి పొ రలి వచ్చు నవ్వు బలవంతముగా నాపుకొని, దగ్గుచు ప్లేట్ఫా రము మీదకు పరుగెత్తినాడు.

"రామసింగట్టి దేదో క్రొత్త పన్నిక యొకటి ప్రయ త్నించునని నేను మొదటనే యనుకొన వలసినది. డాక్టరుబర్వే యీ చుట్టుపక్కల నెక్కడనో యుండునని నా నమ్మకము. ఇది వాని పన్నికలకు కొంత కంగారు కలిగించక తప్పదు. ఓయి భగవంతుడా! అక్కడ వారందరు బొమ్మలలాగున ను న్నారు. అందులో నెవ రెవరో, యెవరు మెహతాఫిరోజో నేను నా తల చెక్కలు చేసికొనినను చెప్పుకొనలేను" అని హా ర్కారసిం గనుకున్నాడు.

నిజముగా నా పండ్రెండుగురు ఫిరోజులును వరుస నలుగురుగా మూడు కాను లాక్రమించుకొని యొకబండిలో కూరుచున్నప్పుడు చూచుటకు చాలా యానందముగా నున్న

ది. టికెట్టు పెట్టి ప్రదర్శించవలసిన దృశ్యము వారి లోకరి నొకరు పోలియున్నట్టుల యేయున్నదమ్ములు నుండరు. వారందరక్కడ ఒకే రకపు మాసపత్రికల చదువుచు ఒకరితో నొక రెంతమాత్రమును సంభాషించక ముసిముసి నవ్వులు నవ్వుచు, ఒకరిపై నొకరు చూచుచు చూడవచ్చిన వారిని మోసగించుచు కూరుచున్నారు.

అంతలో హార్కారసింగు భుజము దగ్గరగా "నా పత్రికకు నీ వేమందువు?" అని ప్రశ్నించు రామసింగు కంఠస్వరము మందముగా వినుపించినది.

హార్కారసింగు వెనుకకు తిరిగి, చేత కొరడా త్రిప్పుచు తిరుగుచున్న మహమ్మదీయుని చూచినాడు. ఆ కంఠస్వర మొక్కటియే వానిని రామసింగుగా పట్టియిచ్చినది

"ఆహా! అది ప్రశస్తమైన అఖిల భారతీయ ప్రదర్శనము." అని కెవ్వున కేకవేసి "ఇంతవరకు సంభవమని నాకు నమ్మకము చాలదు. కాని యీ సరుకంతయు నీ వెక్కడ ప్రోగుచేసితివి? ఒక్కటే రకము" అని హార్కారసిం గడిగినాడు.

"ఆ—అ! అ దంత కష్టకార్యము కాదు. రెండురోజులు సావకాశ మున్నప్పుడు కొంతవయసు, ఎత్తు, తూకము కల పడుచువాండ్ర కోసము ప్రచురపరచినాను. కొంత ప్రమాదకరమైన వ్యాపారములో పని చేయవలసి యున్నదని నే నందు వ్రాసినాను ఈ రోజుల దర్రవాండ్రు ఉద్రేక స్వభావములు కలవారు. హెచ్చరికగా నుండుటకు వచ్చినారు. దరఖాస్తులు

నాలుగు వందలకు తక్కువలేవు. ఫిరోజు సాధారణపు రకము వాడే. అందుచేత వచ్చినవారిలో పదునొకండుగుర నెన్నుకొనుట నా కంత కష్టముగా కనుపించలేదు. వారు చాలవరకు ఫిరోజును పోలియున్నారు. మన తెలివితేటలతో కొంచెము పనితనము చూపి పోలికలు పూర్తి చేయవచ్చును''

"కాసియందరెందులకు'' అని హార్కారసింగడిగినాడు.

రామసింగు చాల నిర్లక్ష్యముగా "పండ్రెండు మంచిసంఖ్య కాదా మరి? నా కొక రిద్దర కన్న నెక్కువ కావలసివచ్చినది. ఏలనన డాక్టరుబర్వేకి మెహతాఫిరోజు వాలకము పూర్తిగా తర్ఫుమాచేయ నవకాశము లభించినది. అందుచేత నతడు ముగ్గురు నలుగురు తోడివారలతో దొరకిపోవుట సులువు. కాని యెంతటి యవసరము వచ్చినను గుసగుసలలో మాటలాడుట కన్న నెక్కువ నోరుచేయనని మాటయిచ్చిన పండ్రెండుగురలో గురుతించుట చాల కష్టము కదా! వారిలో యసలు ఫిరో జెవరో గంటలకొలది సావకాశమిచ్చినను, యిక్కడనుండి నేను కూడ చెప్పజాలను. వారు నాయింటిదగ్గరనుండి యొకరి తరువాత నొకరు వెలువడుట కనిపెట్టి చూచుచుండిన ప్రతివాసికిని చాల యానందముగా నుండును. అవునా? కాని ఈ చుట్టుప్రక్కల ననుమానమున కేదైన నవకాశము కలిగినదా నీకు?'' అని అడిగినాడు.

"లేదు. నీకో?'' అని హార్కారసింగడిగినాడు.

"లేదు. కలుగునని నే ననుకొనలేదు కూడను. డాక్టరు బర్వే తప్పక నీ రయిలుమీదనుండును. అతడు బహుశా యే "లాకాలేజీ" విద్యార్థిలాగుననో లేక దక్షిణమునకు పోవు యే రత్నవర్తకుని లాగుననో తయారయియుండును. ఆ! అదిగో! రయిలు కదులుచున్నది ముందునకు" అన్నాడు.

రయిలు కదలుటకు ప్రారంభించునంతలో నతడు వాని కొరడా మీదకెత్తినాడు. ఒక్కడయినను మిన్నకుండక లేకుండ నా పండ్రెండుగురును, ఒక్కసారిగా చేతులెత్తి వాని సలామునకు సమాధాన మిచ్చినారు. దాని భావము వానికే తెలియును. హర్కారసింగ పారమైన నవ్వున మునిగిపోయి నాడు,

అతడు "ఆ పండ్రెండ్రుగు రొక్క రకములో, ఇక్కడ నుండి అక్కడకు అంతదూరము ఒకరితో నొకరు చాల యరుదుగా, అవసరము కలిగినప్పుడు మాత్రము గుసగుసలాడు చు, ప్రయాణముచేయుట చాల యాశ్చర్యకరము. రామసింగూ! నీవు మహా చెడ్డవాడవు. కాని వారు జనసమూహమును చాలగ నాకర్షించెదరు!" అని అనుకున్నాడు.

"అయిన మరియు మంచిది. ప్రయాణము భంగపరచుటకు ఫిరోజును దొంగిలించుట గాని, వానిని అంగహీనుని చేయుట గాని యెంతమంది ప్రేక్షకులలో నెంతమాత్రము జరుగదు. సరే నే నిక పోవలయును. నే నీ యూరేగింపు "నానా" దగ్గర కలిసికొని ముందునకు సాగిపోవునట్లు [illegible] చేయవలయును. అతడు పాత రయిలు ప్రయాణమునకు వారికి

కావలసిన యేర్పాటు లన్నియు చేసితిని గాని, అయినను నేను కూడ వెంటనుండి సురక్షితముగా చివరకు చేర్చిన మంచి దను కొందును. డాక్టరును పట్టుకొనుట కదొక్కటియే యాధారము. తిరిగి కలిసికొను నంతవరకు నింతేమరి" అన్నాడు.

---

౭

అనుచు హార్కారసింగు భుజము మీద హెచ్చరికగా తట్టి రామసింగు తొందరగా పరుగెత్తినాడు. హార్కారసింగు వాని వెంటపడి రామసింగు అంతకు పూర్వమే బయలుదేరిన రయిలులోని యాఖరు బండిలో పడుటమాత్రము చూడగలిగినాడు.

"ఓయి భగవంతుడా! ఈ మెరట్టోపీతో నే నిచ్చట బంధింపబడితిని? అతని కపరిమితమైన స్వేచ్ఛ యవకాశము నున్నవి. నే నిక్కడ "రిపోర్టుల" కాగితముల కట్టలతో మునిగి తేలుచున్నాను. అతడు పనిచేయుటకై ముందునకు పోయినాడు ఛీ! ఛీ! ఇక్కడ నొక పెంపుడు కుక్కలాగున జీవించుచున్నాను" అని హార్కాసింగు విసుగుకున్నాడు.

ఇట్టి యూహాలతో నతడు పనిపాటలు లేక నంతవరకు కునికిపాట్లు పడిన తన మనుష్యులను ప్రోగుచేసి, అందరను ప్రఖ్యాతిచెందిన డాక్టరు బర్వే సంగతి సమాచారములు లభించు నవకాశ ముండ దవకరకపు ప్రదేశములకు నలుమూలల పంపినాడు.

మహావేగముగ పోవు రయిలులో ప్రతి మెహతాఫిరోజును తనను పోలి యెదుట బల్లమీద నున్న 'మిగత ముగ్గురు

మొహతాఫిరోజులను చూచుచు, యితర కానులలో నున్న మిగత మెనమంద్రు ఫిరోజులను గూర్చి యాలోచించుచు కూరుచున్నాడు. ఒకనికిని మరియొకనికిని చాల వ్యత్యాస మున్నను అందరి పై వాలకముల మాత్ర మొక్కమోస్తరుగా నున్నవి. అసలు సిరోజు కూడ తాను ఫిరోజు నగుదునా కానా యని చాలవరకు సందేహించవలసి వచ్చినది.

ఆహా! అప్పుడు, రామసింగు యూహ చాల తమాషా గా కనుపించినను, ఆచరణలో పెట్టినప్పుడు చాల ప్రశంసార్హ ముగా పనిచేసినది. సుఖములు జ్ఞాపకము చేసుకొనుటకుండు టాక్టగు బక్షేకే మొక్కన తెలివితేట లుండవచ్చును కాని యీ గుంపులో నతడేమి చేయగలడు? అతడసలు వానికి హాని కలిగించుటకై ప్రయత్నించువరకు హాని కలుగచేయవలయును. దానికి మిగత వారలందరకు కూడ యీపద సంభవించు నోను లరయిను తలక్రిందులు చేసి కార్యము సాధకూలపరదు కొను నంతటి మొండిప్రయత్నము చేయ సాహసించునను టకవకాశ ముండదు.

అతడీ విధముగా ననుకొనునంతలో 'టిక్కెట్టు కలెక్ట' రొకడు వచ్చి టిక్కెట్లు తణిఖీ ప్రారంభించినాడు.

అతడు "మీ రందరొక్క మోస్తరుగా నుండుటచే నాకు కొంచెము కంగారు పుట్టినది. నాకు సంబంధము లేదు గ్గాని, అయినను......ఒక్క కుటుంబములో నిందరీలాగున నొకరి నొకరు పోలియుండుట నే నెన్నడును కని విని యెరుంగ ను" అన్నాడు.

వానికి దగ్గరగానున్న యాతడు "అయ్యా! మాలో కొందర మన్నదమ్ములము. కొందర మన్నదమ్ముల పిల్లలము. మా యందరివిని కీచుగొంతుకలే. మే మందరమును నైజా ము దగ్గర పరిదర్శనమునకు పోవుచున్నాము" అని గుసగుసగా చెప్పినాడు.

టిక్కట్టు కలెక్టరు వానిని నిరసనగా చూచి, ప్రతివాని ముఖమును చురుకుగా పరిశీలించి,నిస్పృహచెంది, పెడముఖము పెట్టినాడు. అతడు ప్రక్కబండిలోనికి పోయి యాలాగున వరుసగా చివరవరకు పోవుట వారు చూచినారు.

అయిదు నిమిషములు గడిచినది. అంతలో మరియొక టిక్కట్టు కలెక్టరు వచ్చినాడు. అతడు కంగారు పడినట్లుల క నుపించినది.

అతడు "మీ టిక్కట్లు కూడ యెవరయిన తణిఖీచేసి పోయినారా? ప్రక్కకానలో నున్న మీ స్నేహితులే యెవ రో వచ్చి టిక్కట్లు తణిఖీచేసి పోయిరని చెప్పినారు" అన్నాడు

నలుగురుకూడ మందస్వరమున "ఆ" అని తలలాడించి స్థిరపరచినారు. అందులోని ఫిరోజు "కొన్ని నిమిషముల క్రింద టనే" అన్నాడు.

టిక్కట్టు కలెక్టరు తీవ్రముగా "అత డెవరో నాకు బో ధపడదు. ఏమయిన నేమి వాని కిక్కడ పని కనుపించదు. రాత్రి కూడ చాల యపసవ్యపు సంగతులు జరిగినవి. బండిలో నిరు వురు రయిల్వేనవుకర్లు తప్పతాగి శరీరములు తెలియక పడి యున్నారు. రయిలు మొదట బయలుదేరునప్పుడు వారు చాల

నిర్మలముగను తాజుగను ఉన్నారు. ఇరువురును చాల సత్ప్రవర్తనము కలవారు కూడను" అన్నాడు.

ఫిరోజు చాల మందస్వరమున "వారు బహుశా తాగియుండరు. మందు పెట్టబడిరేమో? మీ రీ రాత్రి చాల మెలకువగా నుండవలయును. లేని యెడల నంతకన్నను విపరీతములు సంభవించవచ్చును" అని సలహాయిచ్చినాడు.

"మేము జాగ్రత్తగ మెలగవలయుననియును, అందు మీ విషయములో మరియు జాగ్రత్తగ కనిపెట్టి యుండవలయుననియును మా యధికారుల దగ్గరనుండి మా కిదివరకే కబురు వచ్చినది. మీ కేదయిన కావలసిన పిలువుడుగంట వాయించుడు. నేను మీ కందుబాటులోనే యుందును" అని చెప్పి టికెట్టు కలెక్టరు వెడలిపోయినాడు.

ఆ నలుగురును ముందునకు వంగి, ఒకరికొకరు దగ్గరగా చేరినారు. ఫిరోజు చాల మెల్లగా మాటలాడినాడు.

"ఆ మొదట వచ్చినవాడు దొంగ. మనలో నసలువారెవరో తెలికొనుటకు వచ్చియుండును. వాడే డాక్టరు బర్వే యైయుండునని నా నమ్మకము. వాని సంగతి మీ కేమయిన తెలియునా?" అని యడిగినాడు.

ముగ్గురును తల లడ్డుగా నూపినారు. రామసింగదివరకే క్రొత్తవా రందరితోడను డాక్టరు బర్వే సంగతియు, మెహతా ఫిరోజు కథయు పూర్తిగా చెప్పియుండెను కాని యందులో నసలు ఫిరో జెవరో మాత్రము చెప్పియుండలేదు. అసలే

వాడు తప్ప మిగత వారిలో ప్రతివాడును తాను కాక మిగిలి నవా రసలు వారని నమ్మియున్నాడు.

"మనలో మన మేదయిన నొక మాట గురుతుగా పెట్టుకొనిన బాగుండు నని నా యభిప్రాయము. ఏలనన డాక్టరు వాని మనుష్యులలో నొకనికి మనవేషము వేసి మనలో ప్రవేశపెట్ట ప్రయత్నించగలడని నాకు తోచుచున్నది. నా కంతకయినను తగినవాడని నేను విన్నాను. మీ యభిప్రాయ మేమి?" అని ఫిరో జడిగినాడు.

మరియొకడు మనము గురుతుక్రింద నేర్పరచుకొను మాటచాల తేలికగా, సామాన్యమైన దైవము పేరయినను అనగా 'గోపాల క్రిష్ణ' అని రెంటిని మధ్య స్వల్పముగా నాగి యుచ్చరించుట ఇది మీ కేలాగున్న దయ్యెదరు?" అని యడిగినాడు.

"ప్రశస్తముగా! ఇది మన వారందర కందచేయవలయును" అని ఫిరో జన్నాడు.

వారటులనే చేసి తిరిగి యథాస్థలములలో వారు కూరుచున్నారు. కొంచెము సేపటిలో నసలు టిక్కెట్టు కలెక్టరు తిరిగి వచ్చినాడు.

అతడా కానులో తల దూర్చి "మంచి తమాషగనే ఉన్నది. నా కన్ను ముందువచ్చి టిక్కెట్టు కలెక్టరులాగున నటించిన యాతడు తణిఖీ నిమిత్తము మరి యెవరిదగ్గరకును వెళ్ళలేదట. నేను చూచినంతవరకే రయిలుమీద యెక్కడను కనుపించలేదు. వాడు దుస్తులు చాల చురుకుగా మార్చివేసి

కొని యుండును. అదికాక శరీరము తెలియక పడిపోయిన యీ నవుకర్లిద్దరును తాగి పడిపోలేదని తేలినది. మత్తుమందు ప్రభావమే నని యీ రయిలులో పోవుచున్న యొక డాక్టరు చూచి చెప్పినాడు. మరికొన్ని గంటలవరకును స్మృతివచ్చునటుల కనుపించదు ఇట్టి విపరీత మింతకు పూర్వము నే నెన్నడును చూడలేదు" అన్నాడు.

కథ విని మిగత యెనుబదిమంది లాగుననే కంగారు పడుచున్న యీ నలుగురను విడచి యతడు వెడలిపోయినాడు. ఏది యెటులున్నను వారు మాత్రము తగినంత జాగ్రత్తలో నున్నారు. బండి చీకటిలో గర్జించుచు పోవుచున్నది కాలము గడచిపోవుచున్నది. ఫిరోజు గడియారము తీసి చూచినాడు. మరియొక ముప్పాతిక గంటలో వారు కళ్యాణి చేరగలరు

హఠాత్తుగా ఇంజనుయీల తొందరగా, చురుకుగా, బిగ్గరగా, వినుపించినది. 'బ్రేకులు' పడినవి. బండిలోని వా రందరు ఒకరి మీద నొకరు తూలి పడునటుల యింజ నొక్క కుదుపుతో నాగినది ముందునుంచి బిగ్గరగా నార్చి తప్పట్లు కొట్టినటుల వినుపించినది ఎక్కడనో దగ్గరనుంచి యెర్రని వెలుతురొకటి కూడ కనుపించినది బండి పొడుగునను కిటికీతలుపులు తడతడ క్రింద పడినవి. సంగతంతయు మరచి ఫిరోజు కిటికీ కమ్మి మీద చేయివేసి, మిగతవారిలాగున నతడు కూడ చేయు సిద్ధపడినాడు. కాని యంతలో మరియొకడు వాని నాటంక పరచి "అబ్బాయి! జ్ఞప్తియుం దుంచుకొనుము వారిమాటలు. అనవసరము దానిలో దూరకూడదు. నీ వేవైపువాడవో కాని

సరిగా కదలకుండ కూర్చుందుము. ఆ అదియేమి?" అన్నాడు.

చీకటిని చీల్చుకొనుచు పిస్తోలు చప్పు డొకటి వినవచ్చి నది. దాని వెంట యొకటి తరువాత నొకటిగా మరి రెండు మూడు వి ను పిం చి న వి. వెలుపల నంత యల్లరి జరుగుచు న్నప్పుడు యేమి జరుగుచున్నదని తెలిసికొనుటకు ప్రతి మాన వతత్వమునకును చాల యాత్రముగా నుండును. కాని మన పండ్రెండుగురు ఫిరోజులు మాత్రము కదలక మెదలక చివర కు తలలైన నటు త్రిప్పక నిశ్చలముగా కూరుచున్నారు. కొం తలో యింజను యీలవేసి యథాప్రకారముగా రయిలు నీ డ్చుకొనుచు బయలుదేరినది. "టిక్కెట్టు కలెక్టరు" కంగారుగా మరియొకసారి వచ్చినాడు. వాని ముఖము యెప్పటికన్న నె క్కువ తీవ్రముగా కనుపించుచున్నది. అత డా నలుగుర వైపు ననుమానాస్పదముగా చూచినాడు.

అతడు మండిపడుచు "నే నీ రయిలుమీద నీ ప్రాంత ములలో సుమారు పదునొకండు సంవత్సరములనుండి పని చే యుచున్నాను, కాని యిట్టి దిదివరకు సంభవించుట నే నెన్న డెరుగను. మొదట నవుకరులకు మందు పెట్టుట, తరువాత నా వేషముతో నెవడో ప్రవేశించుట, తరువాత యెరప్రిలాంతరు, లైను మీద పెద్దమంటచేసి యెవడో రయి లాపుచేయుట త రువాత పిస్తోలు దెబ్బలు. ఇదిగో అయ్యలారా! మీలో నెవ రయిన నీ సంగతి గూర్చి చెప్పగలిగిన......"అని ననుకుచు సమాధానము వచ్చునని భ్రమపడుచు నాగినాడు.

ఒక క్షణము వర కెవరును మాటలాడలేదు. తరువాత నది వారి కెంతమాత్రము తెలియదని ఫిరోజు మెల్లగా చెప్పినాడు. ఈ వింతచర్యకు వా రెంతమాత్రమును జవాబుదార్లు కాదు. అతడు చాల యసంతృప్తికరముగా వెడలిపోయినాడు.

తరువాత ప్రయాణమున నెట్టి యాటంకములు కలుగలేదు. రయిలు గమ్యస్థానము చేరినది వారు మరియొక రయిలులోనికి మారుటకు బయలుదేరిరి. ఒక్క మోస్తరుగా నున్న పండ్రెండుగురును మిగతవారి కానందము కలిగించిరి. వారికి తెలియకుండ వారిని వెన్నంటియున్న చురుకైన ముఖము, శుభ్రమైన బట్టలు, చిన్న గడ్డముతో నున్న నొక మహామ్మదీయ యువకుని వారు చూడలేదు.

బాటసారు లందరును మార్పునకై రెండవ బండి మీదకు పోవుటలో చాల తొందర కలిగినది. రయి లదివరకే చాల యాలస్యమయినది కదా! బాటసారుల పెట్టెలు బేడలు అక్కడ తణిఖీచేయుట యాచారము. ఒక తణిఖీగుమాస్తా వచ్చి బాటసారులను తొందరపెట్టి వారి పెట్టె బేడ తణిఖీచేయసాగినాడు. రామసిం గదివరకే చెప్పియుండుటచే, పండ్రెండుగురును పరిశీలనకై వారి వారి చేతిపెట్టెలు తెరచి చూపించినారు.

ఆ యుద్యోగస్థుడు వారి పెట్టెలు మిగతవారి పెట్టెలకన్న చాల జాగ్రత్తగా క్రింద మీద కదిపి తణిఖీచేసినాడు. బహుశా వా రందరొక్క వాలకమున నొక్క రకపు దుస్తులలో నుండుట యాతడంతవరకు తణిఖీ చేయునటుల చేసియుండును. అతడు వారి ప్రతిపెట్టెలోను బట్టలయడుగువరకును

సందేహ నివృత్తి కొరకు కాంబోలును చేయి చొరపి మరి చూచినాడు. చిట్టచివరకు తృప్తిపడి నటుల కనుపించి, యన్నిపెట్టెలు తాళములు వేయించి మీద కాగితము లంటించి, గురుతుగా యూదా పెనసలుతో సంతకములు చేసి, మిగతవారి దగ్గరకు తణిఖీ నిమిత్తము పోయినాడు.

౨

మరి యొకటి రెండు నిమిషములలో సీత డదృశ్యు డయినాడు. మరి కొంచెములో చిన్న గడ్డమును, శుభ్రమైన దుస్తులు కలిగి వారికి తెలియకుండ వారిని వెన్నంటియున్న మహమ్మదీయు డక్కడకు తొందరగా వచ్చినాడు. అప్పుడు రయిలొక వంతెన మీద పోవుచున్నది.

అతడు రహస్యముగా మహమ్మదీయుని స్వరమున "అయ్యలారా! మీరు మీ పెట్టెలు క్షణములో తెరువుడు! ఊఁ! త్వరగా" అని తొందరపెట్టుచు దగ్గరగా నున్న పెట్టె యందుకొని దాని మీద నంటించియున్న కాగితము లక్ష్యముచేయకనే చింపి పారవేసి తెరచి చూచినాడు.

"ఉష్! మాటలాడకుడు. అవసరము వచ్చిన గుసగుసయే. ఆహా! ఇది చూచితిరా?" అన్నాడు.

వాని చేతివ్రేళ్ళు పెట్టెలోని సరుకులో చాల చురుకుగా పనిచేసినవి. ఇప్పు డవి యొక గుండ్రని చిన్న లోహపు వస్తువును పట్టుకొని పయికి వచ్చినవి.

అతడు ఉద్రేకముగా "ఇది ఒక రకపు 'బాంబు'" అని వెఱ్ఱికేక వేసి, అది క్రిందనున్న నదిలోనికి దూరముగా విసరి

"అందరును యెవరి పెట్టె వారు చురుకుగా చూడుడు. ఆ బొ
ప తొక్కటి మీ పెట్టెలో కనుపించిన మిమ్ములను ప్రభుత్వ
మువారు పిలక పట్టుకొందురు. అది యొకవేళ ప్రమాదవశ
మున పేలిన మీ రందరు తుక్కు తుక్కు క్రింద చెదరిపోవు
దురు. అవి కేవలము తుంటరి పదార్థములు. ఊ! చూడుడు!
త్వరగా" అని వారిని తొందరచేసినాడు.

మిగతవా రంద రంతకన్న నెక్కువ హెచ్చరిక యక్కు
రలేకనే వారి వారి పెట్టెల లోపల తడిమి చూచి, ప్రతివాడు
ను వాని పెట్టె యడుగునుండి యట్టె దొక్కొక్కటి వెలుపలకు
తీసినాడు. వారి నాయకుని యాజ్ఞ ప్రకారము వా రంద రవి
వేరు పరిశీలన యవసరము లేకుండగనే దిగువను ఉన్న నదిలో
నికి విసరివేసినారు. వారి కంత యుపకారము చేసిన మహాత్మ
దీయు డదృశ్యుడయి మరి పదినిమిషములలో తిరిగి వచ్చి మం
దస్వరమున "వానిని గురుతించ లేకపోయితిమి. కాని యతడు
డాక్టరు బర్వేయని నా గట్టి విశ్వాసము. అప్పుడే వేషము
మార్చినాడు. అతడు రయిలులో నున్నటుల మీకు తెలియు
దా? అతడే మొదట మీ టిక్కెట్లు తణిఖీచేసినవాడు కూడ
ను" అన్నాడు.

ఫిరోజు ముందునకు వచ్చి యా మాటలాడు వాని చే
యి గట్టిగా పట్టుకుని గుంజి "నీవు మాతో మందులోని వాడ
వు కావని మా కేమి నమ్మకము?" అని గద్దించుచు కత్తి వె
లుపలకు తీసి "ఏయి! తప్పించుకొని పోవుటకు నాాతోము ప్ర
యత్నించితివా, యిది నీ డొక్కలో దూరగలదు. మీ రంద

రు కళిసి వీనిని పట్టుకొనుడు. మనకు నమ్మకము పుట్టించుట కత డిటుల ప్రవర్తించి యుండును” అన్నాడు.

“ఓయి బుద్ధిమాలిన మండుడా!” అన్నా డా వచ్చిన మహామ్మదీయ వేషధారి నవ్వుచు. ఫిరోజు తృళ్ళిపడి, కంగారుగా చేయి విడచినాడు, ఆ కంఠస్వరము మారినది. అతడు తుకారాము.

“ఆహా! నీవు న న్నెరుగుదువా యేమి? అయిన మరియు మంచిది. మనము పాత స్నేహితుల లాగున మాట లాడుకొనవచ్చును” అని తుకారాము నిర్మలముగా పలికి “అబ్బాయి! మీకు మంచి బేరము తగులవలసినదే. అదృష్టము బాగుండి నేను రయిలులో నుండుట తటస్థించినది. ఇదివరకు శరీరములు తెలియకుండ పడిపోయిన యిరువురు నవుకర్ల సంగతి మీరు విన్నారా?” అని యడిగినాడు.

“మందు పెట్టబడిన నవుకర్ల సంగతా? ఆ!” అని ఫిరోజున్న కానులోని యొకడు సమాధానము చెప్పినాడు

తుకారాము వికటముగా నవ్వుచు “పాపము వారు బర్వే తాలూకు మనుష్యులే. రయిలు నవుకర్ల దుస్తులలో నున్నారు. నే నందరకన్న ముందుగ రయిలులో ప్రవేశించి వారిని చూచినాను. ఎందుచేతనో కాని వారి వాలకము నాకు నచ్చినదికాదు. వారి పైన నొక కన్ను వేసి యుంచినాను. వారి రహస్యసంభాషణ లోని యొకటి రెండు మాటలు నా చెవిని పడి వారి సంగతి నాకు బోధపరచినవి. వా రక్కడ కొక్కని కొరకు వచ్చిరి. కాని పండ్రెండుగురు కనుపించి వారిని కం

గారుపరచినారు. మీ రంద రొక్కసారిగా వారికి కనుపించి నప్పుడు వా రనిన తెలివితక్కువ కంగారు మాటలే వారి కొంప తీసినవి. అయినను వారి పని వారు పూర్తి చేయ స్థిరపరచు కొన్నారు. మీ రున్న గదిలోని కొక రబ్బరుతిత్తి ద్వారా మిమ్మందరను త్వరలో నిదురపుచ్చు నొక రకపు విషపుగాలి పంపి, అందరు మైమరచి పడిపోయిన తరువాత వా రందు ప్రవేశించి మీయందర కొక విధమైన విషద్రావకము "ఇంజెక్టు" చేయుటయే వారి యేర్పాటు దానితో మీకు కావలసినంత జ్వరము.

"నేను పిస్తోలు సహాయమున వారిలో నొకని చేత నంగతంతయు వెడలగ్రక్కించి, వారి ముందే వారి "కింజక్షను" చేసి, వారి నొకరి తరువాత నొకనినిగా నిరర్థక పరచితిని: వారు కొన్ని నాళ్ళవరకు పనికిరారు. నేను డాక్టరుబర్వేని పట్టుకొన దలచితిని కాని వా డప్పటి కప్పుడే వేషము మార్చుకొని నన్ను మోసగించినాడు. అర్థరాత్రి త్రోవలో యెర్రదీపము చూపి రయి లాపుట, అతడును వాని యనుచరు లిద్దరును రయిలు దిగి ప్రక్కను, బాటవారను వారి కొరకు నిరీక్షించి యున్న మోటారులో పోవగలుగుటకే. అది ముందుగ చేసికొనిన యేర్పాటు. అప్పుడు నేను కూడ క్రిందకు దిగి, మోటారు దగ్గరకు పోవువానిని పిస్తోలుతో కాల్చితిని కాని గురి తప్పిపోయినది. వారు మాత్రము నా సంగతి కొంతవరకు కనుగొన్నారు. ఇదిగో చూడుడు?" అని అతడు చేతిమీది కోటు, కుషితినీ చేతులు. వెనుకకు గెంటి చూపినాడు. చేతిమీద పొడు

గునను గీసికొనిపోయిన గీత యొకటి కనుపించినది. తరువాత కోటు చివర నొక కన్నము చూపించినాడు. అది వాని శరీరములో దూరవలసినదే గాని స్వల్పముగా దాటిపోయి కోటులో నుండి దూరినది.

"అతడు రయిలు మీద నున్నయెడల వాని నేల బంధించ కూడదు?" అని వారిలో నొక డడిగినాడు.

"మొదట మీ సామాను తణిఖీచేయుటకు వచ్చిన వాడతడే నని నా నమ్మకము. కాని, అసలు తణిఖీ యుద్యోగి యేమయినాడో? అది భగవంతునకే తెలియవలయును. అతడెక్కడనో బంధింపబడి యుండును. ఇప్పుడా దొంగతణిఖీయుద్యోగస్థుడు వేషము మార్చియుండుట చేత వానిని గురుతించుటకును, యేమిచేయుటకును వీలులేదు. మన మేమి చేయగలము. రయిలు పొడుగునను పోయి, అసలువో, అంటించుకొనినవో యని యందరి గడ్డములను ఊడలాగి చూడలేము కదా! అనుమానించి ప్రతివానిని పరిశీలించముకదా! ఆహా! ఏదియో సంభవించినటులున్నది" అన్నాడు.

అంతలో నొక రయిలు యుద్యోగి యక్కడకు పరుగున వచ్చి, అక్కడ నున్న యొక యున్నతాధికారి కొక యాజ్ఞాపత్రి మిచ్చినాడు. అత డందున్నది చదివి ముఖము ముడుచుకొని బలమైన యిరువురు పోలీసు జవానులను వెంటపెట్టుకొని తిన్నగా మన వండ్రెండుగురు బాటసారులున్న చోటకు వచ్చి "మీ రొక తణిఖీగుమాస్తాను చూచి యుంటిరి. అడు మీ పెట్టెలు వగయిరాలు తణిఖీచేసి యేవైపునకు వెళ్ళె

నో చెప్పగలరా?" అని యడిగినాడు.

"ఆహా! వెనకవైపునకు పోయినాడు. వాని విషయ మేమయిన విపరీత మున్నదా యేమి? చాలవికటముగా ప్రవర్తించినాడు. నేను వానిని గురించియే వీరితో మాటలాడుచున్నా నింతకుముందు" అని తుకారాము సమాధానము చెప్పినాడు.

"వికటమా? ఇదిగో ఇప్పుడే 'టెలిగ్రాము' వచ్చినది. అసలు తణిఖీగుమాస్తా అధికారసూచనమును వెలిపుచ్చు దుస్తులు (official uniform) లేక కాళ్ళు చేతులు కట్లతో, నోట దూర్చిన గుడ్డతో చావుదెబ్బలు తగిలి వాని యాఫీసు వెనుక గదిలో నొక మూల పడియున్నాడట. ఈ తుంటరి వాని దుస్తులలోదూరి, వానివేషము వేసికొని యేదియొ స్వంత పని నెరవేర్చుకొనుటకు వచ్చియుండును. వాని నేలాగయినను పట్టుకొనెదము లెండు. మీలో నెవని దేదియు పోలేదని నా నమ్మకము." అని యధికా రడిగినాడు.

"లేదు. వారి పెట్టెలు వారుచూచుకున్నారు. మీరు వానిని పట్టుకొనగలరు" అని తుకారా మన్నాడు.

ఆ యధికారి విశ్వాస ముట్టిపడ "ఆ! అదెంతపని" అని సమాధానము చెప్పి సగర్వముగా వాని త్రోవను పోయినాడు.

కాని రయిలు గమ్యస్థానము చేరునప్పటికి 'అదెంతపని' యనిన యుద్యోగి వాని యభిప్రాయమును మార్చుకొనవలసి వచ్చినది. ఏలనన తణిఖీ గుమాస్తా దుస్తులలో కనుపించిన మహానుభావు డెక్కడను కనపించడు. తుకారా మభిప్రాయ పడినటుల వారు అమాయకులైన యాసంద్రెండుగురి "పెట్టె

లను యెక్కువ శ్రద్ధగా వెదుకకలిగిరిగాని డాక్టరుబర్వేని మాత్రము గురుతించజాలక పోయిరి.

తుకారామును వారి స్నేహితులు పండరీంద్రగురును రయిలు దిగి, యవతల రయిలు పట్టుకొనుటకై యెవరి చేపెట్టె వారు పట్టుకొని, చూపరకు మంచి యానందము కలుగచేయుచు, తొందరగా పరుగిడుచున్నారు. మార్గమధ్యమున వారికి నల్లని దుస్తులు ధరించిన మహమ్మదీయు డొక డెదురువచ్చి, నమ్రత వెలిపుచ్చుచు అందర కుమ్మడిగా సలాములొనర్చి, అందరను రయిలుదగ్గరకు తీసికొనిపోయి "అయ్యలారా! ఇక్కడ నుండి బెల్గాము చేరులోపల మీకే ప్రమాదములును సంభవించ వనుకొనియెదను. తరువాత సంగతియా—సరే. చూచుకొందము. నేను మిమ్ము తిరిగి అక్కడ కలిసికొందును. అన్నిటి కన్న ముఖ్యమైనది మీ రొకరినుండి యొకరు మాత్రము విడిపోకూడదు. అది మాత్రము మరచిపోవలదు" అని సలహాయిచ్చినాడు.

అతడు వెనుకకు తిరిగినాడు. తుకారాము వాని నంటి పెట్టుకొని కొంతదూరము పోయిన తరువాత యిరువురు నాగినారు. తుకారాము ప్రయాణము ప్రారంభించినది మొదలంత వరకు జరిగినది రెండవవానికి సవిస్తరముగా చెప్పినాడు.

చెప్పినదంతయు పూర్తిగా విని, రామసింగు "అది డాక్టరు బర్వేకి మామూలు సంగతియే. ఆతడు పన్నిక లన్నియు ముందుగనే యేర్పాటుచేసి యుంచుకొనును. కార్యసానుకూలమున కొకటి తప్పిపోయిన మరి యురడజనుండును. సరే ఈ పరిస్థితు

లలో మన మేమి చేయవలసి యుండునో ఆలోచించుకొనవలయును. నీ సలహా యేమి?” అని యడిగినాడు.

“నేను వారినందరను కలిపి తీసికొని పోలేక పోయినను, ఒకరి తరువాత నొకరినిగా పంద్రెండుగురను తీసికొని పోగలను. అచ్చముగా వారి లాగున నుండు వాని నొకని నిక్కడ సంపాదించి పంద్రెండుగురలో నొకని క్రింద ప్రవేశపెట్ట ప్రయత్నించెదను.”

“అవును అది చాలవరకు బాగుగనే ఉన్నది. అట్టి దొకటి ప్రయత్నించుటయే మంచిది లాగున కనుపించుచున్నది. డాక్టరిట్టి దేదియో యొకటి యాలోచించును. కాని మొదటి ప్రయత్నము పాడయిపోవువరకును మాత్రము కనిపెట్టుకొని యుందును. సరే. ఏమయిన నేమి? నాకు కడుపు తగులబడుచున్నది. కొంచెమేదైన పడవేసెదము. రా!” అన్నాడు రామసింగు.

---

౯

పరిశోధకుడు రామసింగక్కడ ప్రసిద్ధికెక్కిన యొక హోటలులో పై యంతస్తు పైన నిలచియున్నాడు. ఇప్పుడు మహమ్మదీయ యువకుడుగా గాక యెప్పటిలాగున శుభ్రమైన దుస్తులలో నున్నాడు. కొన్ని గంటల కాలము మాత్రమే నిద్ర యనుభవించి నప్పటికిని చాల చురుకుగా కత్తిలాగున కనుపించుచున్నాడు.

అత డా బస యేర్పాటుచేయుటకు రెండు కారణము లున్నవి. మొదటిది- అది చాల చిన్న హోటలు కనుక నక్కడ కనవసరముగా, దురుద్దేశముతో వచ్చు ప్రతివాడును సులువుగా దొరకిపోవును. రెండవది- ఆ హోటలు యజమాని యదివరలో మన రామసింగు వలన కొంత యుపకారము పొంది, యిప్పటికిని విశ్వాసముగా నున్నవాడు.

రామసింగు వాని పటాలమున కంతకును అదివరకే, బొంబాయిలో బయలుదేరక పూర్వమే బసలు యేర్పాటు చేసియుంచినాడు. ఇప్పుడు ఆ హోటలు యజమానుని పిలచి నవుకర్లందర కవసర మయినంతవరకు హెచ్చరిక చెప్పి, తన మనుష్యుల నందరను కండ్లు తెరచుకొని యుండుమని చెప్పినాడు. అందరు నచ్చట డాక్టరు బర్క్లేగారి కుతంత్రము నుండి చాల క్షేమకరముగా నున్నటుల పూర్తిగా తృప్తిపడినాడు. అధమ మక్కడ నున్న స్వల్పకాలమయినను ఫరవాలేదు.

వారక్కడనుండి ముందునకు పోవలసిన బండి మధ్యాహ్నము మూడుగంటలకు గాని బయిలుదేరదు. ఆ స్వల్పకాలములో నిజముగా డాక్టరు వారి నేమి చేయగలడు? అతడు వాని ప్రయత్నములలో ప్రశస్తమయినవి రయిలు చాలదూరము పోవువరకు నాకట్టు కట్టి యుంచును. లేదా గమ్యస్థానమయిన మాహిం చేరువర కయిన కనిపెట్టుకొని యుండగలడు.

ఏది యెటులయినను, అత డీ స్వల్పకాలములో కూడ నేదయిన పన్నిక పన్నుట సంభవము కావున రామసిం గెప్పటి దీక్షనుండి విరమించలేదు. అత డదివరలో చెప్పినటుల యీ

వ్యాపారము వానికిని, డాక్టరు బర్వేకిని శక్తిసామర్థ్యములు స్థిరపరచు పోటీపరీక్ష లాగున నున్నది.

అతడు, వాని గదికి చేరియున్న ప్రక్కగది తలుపు మీద చిన్న దెబ్బ కొట్టినాడు. ఒక తీవ్రమైన మూలుగు, ఒక గర్జన వినుపించినవి. తరువాత తుకారాము తలుపు తెరచినాడు.

"ఓహో మీరా! నమస్కారములు, ఎవరో హోటలు తాలూకు బుద్ధిమాలిన నవుకరు లనుకున్నాను. క్షమించుడు. నేను కొన్ని నిమిషముల కాలము మాత్రమే నిదురపోయినటుల కనుపించుచున్నది" అన్నాడు తుకారాము.

రామసింగు వికటముగా "ఆ! అవును, అయిదు గంటల న్నర పైన, నీ కింతవరకు చాలునులే. త్వరగా డబ్బా, డవాలీ సరుదు. నే నీ లోపుగ మిగతవారిని లేపుచుందును. ఏమయిన ఉదికిపాట్లు మిగిలిన రయిలులో తీర్చుకొనవచ్చును. ఈ లోపున నేను వారిని చూచుటకు వీలుగ నున్నచోట చేర్చవలయును. పొరపాటు పడుట మంచిది కాదు. డాక్టరున కిదివరలో నీపాండిత్యమున కూడ మంచి దం డుండెనని మన మెరుగుదుము. అది యిదివరలో చెదరిపోయినను యిప్పుడు మరల నిమిషములో పోగుచేయుగలడు. ఊఁ! త్వరగా తేల్చుము. అరగంటలో కాఫీ, ఫలహారములు, నే నిప్పుడే పోయి సర్వము సిద్ధము చేయించెదను" అన్నాడు.

అతడు వసారా పొడుగునను నడిచి పోవుచు త్రోవలోని గదుల తలపుల మీద లోపల వారిని బిగ్గరగా కేకలు వేసి

లేపుచు, తిన్నగా వసారా దాటి హోటలు యజమాని యున్న చోటుకు పోయినాడు.

యజమాని చాల చురుకుగా యుత్తరములు వ్రాసికొనుచున్నాడు. అతడు రామసింగును నమ్రతగా నాహ్వానించి, యుత్తరములు ముగించి, రామసింగు నొక కుర్చీలో కూరుచుండుమని కోరినాడు.

అతడు "మిత్రుడా! నీవు రాత్రి హాయిగా నిదురపోయితి వనుకొందును. నీకు నిదుర పట్టకపోవుట యెప్పుడును లేదు కదా?" అని రామసింగును కులాసగా అడిగినాడు.

రామసింగు మందహాసము చేయుచు "అది మంచి యలవాటు కాదా! అందులోను ముందు కొంతకాలము వరకు పూర్తిగా నిదురపోవుట కవకాశ ముండదని తెలిసినప్పుడు మరియు మంచిది. డాక్టరు బర్వే చాల చురుకైనవాడు, అందుచేత నతడు తరువాతి ప్రయత్నము అకస్మికముగా యెప్పుడు తెచ్చి మీదపెట్టునో యెవరు చెప్పగలరు?" అన్నాడు.

అపుడు తలుపుమీద నొక దెబ్బ వినుపించినది. వెంటనే నవుకరొకడు పొడుగుగానున్న పోలీసువాని నొకనిని వెంటబెట్టుకొని లోపల ప్రవేశించినాడు, పోలీసుజవాను వాని పద్ధతి ప్రకారము కచ్చితముగా నిలచి వారి యిరువురకు సలాములు చేసి, కదలక మెదలక కొయ్యబొమ్మవలెనే నిలుచున్నాడు.

అతడు నెమ్మదిగా "అయ్యా! నేను పోలీసు సూపరింటెండెంటుగారి దగ్గరనుంచి వచ్చినాను. ఇక్కడ మీ బసలోని యిరువురు పెద్దమనుష్యులను—రామసింగు, తుకారాము గా

ర్లను—తత్క్షణము తీసికొని రమ్మను మని వారి సెలవైనది. అందుచేత మీరు మర్యాదగా......"

రామసిం గప్పటికి హోటలు యజమాని బల్లదగ్గర కూరుచున్నాడు. అత డా గదిలో ప్రవేశించి నప్పు డక్కడ నుంచిన వాని టోపీక్రింద నున్న యొక కాగితపుముక్క మీద వాని చేతులలో నొకటి కులాసగా సంచార మారంభించినది. అత డాజవాను మాటల నాటంకపరచుటకు రెండవచేయి యెత్తి "ఓహో! అంతకన్ననా! నాకు చాల సంతోషమే, మీ వెంటనే వచ్చెదను. నేను విలాసార్థమూ వై పునకు బయలుదేరి పావల యు నను కొనుచున్నాను. మా వాడు తుకారాము బట్టలు వేసికొనుచున్నాడు. ఇంతలోనే రాగలడు. ఈ లోపున మీరు కొంచెము ఫలహారము, పానీయము—ఒక సోడాయయిన పు చ్చుకొనుడు. మేము కూడ పుచ్చుకొనెదము. తరువాత, ఇది మమ్ము బంధించుటకు కా దనుకొనియెదను? ఈ జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారు నాకు పూర్వ పరిచితులే" అని రామసిం గు సాభిప్రాయముగా నన్నాడు.

"బంధించుటయా? భగవంతుడా! అంతవర కేల? అ య్యా! ఎంత మాత్రముకాదు. మీ వెంటనున్న వింతపరివా రము సూపరింటెండెంటుగారి కాసక్తి గలిగించియుండును. ఆసం గతి ముచ్చటించుటకే వారు మి మ్మాహ్వానించి యుందురు. మనలో మనమాట, మీ రొక యువరాజకపు దళమును తిసికొని పోవుచున్నారని యెవరో సూపరింటెండెంటు గారికి తెలియపర చిరి. అందుచే తాయన యెందును పాలుపోక యున్నారు. అది

చాల యపసవ్యముగా కనుపించును. అయినను ఆఫీసుకు వర్త మానము వచ్చియుండుటచేత యేదో కొంత చర్య జరుపవల యునుకదా! అదంతయు లాంచనము. నా మాట నమ్ముడు. తమరి సత్కారము నేను హృదయపూర్వకముగా నంగీకరించు చున్నాను."

"సెహబాస్" అనిలేచి రామసింగు కొన్ని ఫలహారము లు, కాఫీ పాత్రలు తెప్పించి తాను స్వయముగా కలుపుదునని ప్రారంభించినాడు.

"ఈలోపున తుకారామునకు వర్తమానము చేయుదు ను" అని నవుకరును పిలచి తుకారామునకు సాధ్యమయినంత త్వరలో రమ్మని వర్తమానము చేసినాడు. అతడా బల్ల విడచి పోవునప్పు డంతవరకు వాని చేతిక్రిందనున్న కాగితము మీద టోపీ పడవేసినాడు. "నేను మీకు కాఫీ కలిపి యిచ్చెదను" అని ప్రారంభించినాడు.

అతడు మూడు గిన్నెలలో కలిపినాడు. వాని కనుసన్న చూచి బోధపడక హోటలు యజమాని కంగారుపడినాడు. పోలీసు సూపరింటెండెంటు దగ్గరనుండి వచ్చిన యతడు చాల కులాసగా ఫలహారము కాఫీ కొరకు గుర్తిమ్ము మిటకరించినాడు. రామసింగు పానీయము కలిపిన మూడుగిన్నెలలో నొకటి హో టలు యజమాని కిచ్చి, రెండవది పోలీసువాని కిచ్చి, మూడ వది తాను పుచ్చుకున్నాడు.

పోలీసు జవాను మిగతవారితోపాటు పానీయ మానం దించుచు "ఇది నావంటివానికి చాల గౌరవము. ఆహా!

అయ్యా! మీరిది క్రొత్తపద్ధతి మీద తయారుచేసినట్లు కను పించుచున్నది. ఏమి పరిమళము!” అని గొణుగుచు నభినందించినాడు.

ఆ సమయమున తలుపు తెరచుకొని తుకారాము ప్రవేశించి క్రొత్తవాని వైపొక చూపు విసరి, రామసింగు వైపు ప్రశ్నార్థకముగా చూచినాడు.

“సెహబాస్! మేము సిద్ధముగా నున్నాము. అయ్యా! మన మిక బయలుదేరుదుమా? మీ వ్యాపార మెంత త్వరలో తెమిలిన నంత మంచిది. చిత్తము. దయయుంచి మీరు త్రోవ తీయుడు.” అనుచు రామసింగు చురుకుగా లేచినాడు.

పోలీసు జవాను వినయముగా లేచి, ముందునకు సాగినాడు. రామసింగు బల్లమీదనుండి టోపీ తీయుచు, దానితో పాటు, అంతవరకు దాని క్రిందనున్న కాగితము జరిగి యింకను కూరుచున్న హోటలు యజమాని వడిలో పడులాగున చురుకుగా, చమత్కారముగా నెంటినాడు. తరువాత తుకారాము వెంట గుమ్మముదాటి వీధిలోనికి పోయినాడు. మరుక్షణమున వారు మూసియున్న యొక మోటారులో కూరుచున్నారు. హోటలు యజమాని కాగితము మీది యక్షరములు చదువుకొని బండి వెనుక వెర్రిముఖము వేసికొని చూడసాగినాడు.

# ౧౦

"ఈ మానవుడు మోసగాడు. మా వారేకారణముచే నయినను సరే. ఎంత కొంపమునుగు వ్యాపారము వచ్చినను సరే, గడపదాటి వెళ్ళకుండ చూచుచుండవలయును" అని ఉన్నదా కాగితపుముక్కమీద. హోటలు యజమాని వీధిలోనికి పరుగెత్తినాడు. కాని బండియప్పటి కప్పుడే కదలిదూరముగా పోయినది.

"తెలిసి కూడ యతడా తుంటరి వెంట నేల పోవలయును?" అని లోలోన నొచ్చుకొనుచు, సమాధానము తోచక యజమాని తల యడ్డుగా యూపి. "సరే. అతడు చేయునది వానికి బోధపడుచుండును లే. ఎందుచేతనో కాని నాకా కృత్రిమపు పోలీసువానిని తలచుకొనిన జాలి పుట్టుచున్నది." అని యనుకొని నవుకర్ను పిలచి "ఈ రామసింగుగారి వెంటవచ్చిన వారిలో నెవ్వరును వెలుపలకు పోకూడదు. వారెవరైన వెలుపలకు వెళ్ళ ప్రయత్నించినచో వారి నాపి నన్ను పిలువుము. తెలిసినదా! జాగ్రత్త" అని కచ్చితముగా చెప్పినాడు.

నవుక రంగీకార సూచకముగా తల యాడించినాడు. అతడు మీసము వడివెట్టుచు "చిత్తము. తమరు చెప్పినది బోధపడినది వారి నెవ్వరిని అడుగు కదపనీయను" అని సమాధానము చెప్పినాడు.

ఈ లోపున రామసింగును, తుకారామును పోలీసు

యేజంటును జాగ్రత్తగా మధ్య కూరుచుండబెట్టుకొని, వారు చెరియొకప్రక్కను మెలకువగా కూరుచున్నారు.

"తుకారాము! మనము పోలీసు సూపరింటెండెంటుగారి యింటికి పోవుచున్నాము సుమా!'' అనుచు రామసింగు కిటికీలోనుండి వెలుపలకు తొంగిచూచి, "అయ్యో! ఏజంటు గారూ! ఇది సూపరింటెండెంటుగారి యాఫీసుకు త్రోవకాదే!" అన్నాడు.

"సూపరిండెంటు గారి యాఫీసా! కాదండి, అక్కడకు కాదు. మన మిప్పుడు పోవునది వారి యింటి దగ్గరకు రామ సింగుగారూ! ఆ విషయమై తమ రాలోచించ నక్కరలేదు రామ షి-షింగు-గా గారు! షూపరింటె గారీ-రీ-ష్నేహి-తు-"

అంతటితో నా పోలీసువేషధారి తల ముందునకు వాలి పోయినది. అతనికి పూర్తిగా స్మృతి పోయినది.

అతడు కూరుచున్న స్థలమునుండి ముందునకు జారిపోవు చుండుటచే వానిని లేవదీసి, వెనుకకు జరిపి పట్టియుంచుచు తుకారా మాశ్చర్యముగా "ఏమి? సంగ తేమండి అసలు?" అని యడిగినాడు.

"మన డాక్టరు బర్వేగారి చిల్లర కట్రిలలో నిది యొకటి. కాని దురదృష్టవశము న నితడు వానిపాత్ర నటించవలసినంత బాగుగా నటించజాలక పోయినాడు. వాని పొరపాటు స్వల్పమే కాని చాల ప్రమాదకర మైనది. అతడు మన పేర్లు జ్ఞాపకార్థ మొక కాగితపు ముక్క మీాద వ్రాసి తెచ్చుకొన్నాడు. అది వానిని పట్టి యిచ్చినది. ఏమన, ఏపోలీసు నవుకరు

ను కూడ, చిన్నవాడుకానిమ్ము పెద్దవాడుకానిమ్ము, వాని కొరకేర్పడిన కరపుస్తకములో తప్ప మరియొకచో నేదియు వ్రాయకూడదు. పోలీసు దళమున నది యొక కరకు నిబంధన. అది చిరకాలమునుండి యమలులో నున్నది, వారు విడికాగితముల మీద వ్రాసిన నా కాగితము జారి కాలఖర్మ వశమున శత్రుకత్రుల చేతులో నయినను పడవచ్చునుకదా!"

"అహా! అయిన మన మప్పుడేమి చేయవలెను? వాని సంగతేమి?" అని తుకారాము మరియొకసా రడిగినాడు.

"నాతో ఫలహారమునకై యంగీకరించి యీగాడిద మరియొక నిబంధన నతిక్రమించినాడు. వా డా నిబంధన జాగ్రత్తగా గనుపించి యుండకపోవుట చేతనే నా కవకాశము దొరకినది. నే నా కాఫీలో మత్తుమందు కలిపి వీని నీ స్థితికి తెచ్చితిని. వా డిక కొన్ని గంటలవరకును నిద్రనుండి లేవజాలడు. ఈ లోపున నితడు మనలను తీసికొనిపోవుచున్న యూ బో నేదియో తెలిసికొనవచ్చును." అన్నాడు.

"దాని మూలమున మనము స్వయముగా బర్వేచేతుల లోనికి పోయినవార మగుదుము కాదా?" అని తుకారా మడిగినాడు.

"అలాగే! అంతవరకు వాస్తవమే. మన మీ పట్టణము లో ప్రవేశించిన వెంటనే నేను మనవారి సంగతియు, మన ప్రయాణము సంగతియు పోలీసు సూపరింటెండెంటునకు తెలియ పరచి యుండకపోయిన నాలాగే మరి. అదికాక నేను వెలుపలకు పోయినప్పుడు నన్ను కనిపెట్టి యుండుట, కొక రిద్దర తెలి

వైన మనుష్యులను మన హోటలుప్రాంతముల నియమించి యుంచుమని వారిని కోరితిని. నీవు గమనించ లేదు గాని మన మీా మోటారులో ప్రవేశించునంతలో ఒక ఇద్దరు సమర్థులైన మానవులు చురుకుగా పని ప్రారంభించిరి. "ఆ! అదిగో వెను కకు చూడుము అవును. వారు కూడ మరియొక మోటారులో మన వెంట వచ్చుచున్నారు. వారు సమయమునకు సర్వసిద్ధము గా మనకు సహాయపడగలరు. మన మిక మన యీా స్నేహితుని వెదుకవచ్చును. నీ విక్కడ వానికి ముందుగా నుండి నతడు డ్రైవరునకు కనుపించకుండ నడ్డుగా కూర్చుండుము".

వే రితర గొడ వేదియు లేకుండ రామసిం గా దొంగపో లీసువాని జేబుల లోనికి చేతులు పోనిచ్చినాడు. వాని జేబుల లోనుండి యొకఖరీదయిన పిస్తోలును, యొక మంచి కత్తియును కొంత డబ్బును, తాళము చెవులును, సిగరెట్లును, మరికొంత యితర చిల్లరసరుకును తీసినాడు. కాని రామసింగు తుకారా ముల రెండుపేర్లను వ్రాసియుండిన కాగితపు ముక్క తప్ప యితర కాగిత మేదియు వానికి లభించలేదు.

రామసింగు "అదియే డాక్టరు బర్వేలోని విశేషము. వాని యనుచరు లెవ్వరును వాని దగ్గరనుండి వ్రాతమూలమైన యాజ్ఞల నందుకొనుట యెరుగరని జ్ఞాపక ముంచుకొనుము. వీని దగ్గరనుండి యుపయోగకరమైన దేదియు మనకు లభించు ననుకొనను. వీడు బహుశా వాని యజమాని యునికిని గూర్చి యసలే యెరుగ డనుకొందును." అన్నాడు.

వా రాలాగున మాటలాడుచునే యున్నారు. మోటా

రు మహాతీవ్రముగా పోవుచున్నది. అది త్వరలో పట్టణము దాటి, చివరలనున్న చిన్నపల్లెలలో పోవుచున్నది. రామసింగా బాట శ్రద్ధగా గమనించి, యది సూపరింటెండెంటు యింటికి కూడ మార్గము కాదని గ్రహించి మందహాసము చేసినాడు. వెనుకకు తిరిగి చూచి వెనుకవచ్చు మోటారు కొంచెము వెనుక పడినను యింకను వచ్చుచున్నదని గ్రహించినాడు.

కాని యిప్పుడు వారి మోటారు క్రమముగా మందగించి ఒక యెత్తయిన రాతిగోడలోని పెద్ద తలుపులదగ్గర హఠాత్తుగా నాగినది. డ్రైవరు బూరు బిగ్గరగా నూదుటచే గంభీరమైన యొక భవనమును, దాని యావరణమును వెల్లడిపరచుచు, నా తలుపు లొక్కసారిగా విడిపోయినవి.

రామసింగు రహస్యముగా “నీ పిస్తోలు సిద్ధముగా నుంచుకొనుము. వారు త్వరలోనే, తొలిక్షణముననే వారి వ్యాపారమునకు సిద్ధపడుదురు. ఈ యిల్లు కాళీగా నున్నది. కొంత కాలమునుండి యిటులనే యున్నటుల కనుపించుచున్నది కూడను. లేని యెడల నీ గడ్డి యీభాగున పెరుగదు. కొంచెము పరిక్కకు తొలగి యుండుము” అన్నాడు.

మోటారు గుమ్మములో నుండి లోపలకు పోయి యక్కడ నాగినది. తలుపులు వెంటనే పెద్దచప్పుడుతో మూసికొని పోయినవి. డ్రైవరు తత్క్షణము వాని చోటునుండి చంగున క్రిందకు దుమికి కారు తలుపు తెరచినాడు. కాని రామసింగు పిస్తోలు గొట్టము సర్వసిద్ధముగా వాని నెదుర్కొనినది.

డ్రైవ రట్టి మార్పునకు సిద్ధపడి యుండలేదు. తెల్లపోయినాడు. గుడ్లు తెరచినాడు.

"స్నేహితుడా! నీ చిత్తము వచ్చినటుల నార్పుము. కాని కదలితివా మెదడు, ఊడి క్రిందపడునటుల కొట్టుదును. మీ వాడీ బండిలో హాయిగా నిదురపోవుచున్నాడు. అంతవరకు నీవు ప్రత్యక్షముగా చూచుచునే యున్నావు. అతడు చాల సేపటివరకును లేవడుకూడను. వాని పిస్తోలిదివరకే నన్నాశ్రయించినది" అని రామసింగు కులాసాగా సంభాషించినాడు.

అంతలో, యింటిలోపలినుంచి మోటారు రెండవప్రక్కకు వచ్చిన యిరువురు మనుష్యులను సన్మానించుచు తుకారాము "ఆ! మీచేతులు మీద కెత్తుడు. ఆ! అదీ! ఎంత మీద కెత్తిన నంతమంచిది. లేని యెడల నాపిస్తోలు తూటాలు చురుకుగా కర్చుపడవలసివచ్చును. అయ్యా! మీరు కూడ చెప్పుడు వారికి నాసంగతి" అన్నాడు రామసింగు నుద్దేశించి.

అంతట రామసింగు మొగమోటములేక "తుకారాము! నీ చిత్తము వచ్చినటుల చేయుము. ఇందులో మాత్రము మొగమోటపడక" అనుచు నా దొంగపోలీసువాని దగ్గర సంపాదించిన పిస్తోలు తుకారాము చేతి కందించినాడు. కాని చూపు మాత్రము యెదుటనున్న మోటారు డ్రైవరునుంచి చెదరిపోనీయ లేదు. అతడు "అయ్యా! అబ్బాయి! ఇక వెనుకకు నడువుము నెమ్మదిగా. కాని పరుగెత్త ప్రయత్నించితివా...ఊ! కానిమ్ము" అన్నాడు.

ఆ మానవుడు వెనుకకు నడచిన కొలదిని రామసింగు

బండి దిగి ముందునకు వచ్చి వానిని మిగత యిరువురున్న కారు రెండవవైపునకు తోలుకొని పోయినాడు. వారును తుకారాముని చేతులలోని రెండు పిస్తోళ్ళును చూచి కంగారుపడి యాత్మసంరక్షణ కంతకన్న మార్గాంతరము లేకపోవుటచే వచ్చినటుల చేతులు కలిపి మీదకెత్తి నిలుచున్నారు. తరువాత తుకారాము వెలుపలకు వచ్చి రామసింగుతో కలిసినాడు. ఆ యిరువు రా ముగ్గురను వెనుకనున్న గోడదగ్గరకు తోలినారు.

రామసింగు గంభీరముగా "వెనుకకు తిరుగుడు, ఊ!," అని యాజ్ఞాపించినాడు.

వారు చెప్పినటుల చేసినారు.

రుయ్యి.........టప్.

---

దీని తరువాత కథ రెండవభాగములో చూడనగును.

---

చిత్రపు నాగరాజు బి. ఏ. గారిచే రాజన్ఎలెక్ట్రిక్ ప్రెస్ నందు ముద్రింపబడియె : రాజమహేంద్రవరము.